30-09Pg1exHMNWJQEKVR 1 gnt_30-09Pg1exHMNWJQEKVR.qxd 9/30/2025 12:10 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital


Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-9-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 240 పేజీలు: 12 వెల: 6.50

ఢాకాలో 80 వేల ముస్లిం ఓట్లు తొలగింపు

9లో

మెలోనీ ఆత్మకథకు ప్రధాని మోడీ ముందుమాట



## ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి

### లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి చేరుతున్న నీరు

### బాధితులు పునరావాస కేంద్రాలకు తరలింపు

### ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి అనగాని

**విజయవాడ,సెప్టెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉదృతంగా ఉంది.ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరికను జలవనరుల శాఖ అధికారులు జారీచేసారు.నదీ పరివాహక ఆవాశిత ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వరద నీరు చేరటంతో నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించారు,వరద నీటి ఉధృతితో భయాందోళనలో నది పరివాహ ప్రాంతవాసులు ఉన్నారు. ప్రకాశం బ్యారేజ్ ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 6.81 లక్షల క్యూసెక్కులుగా ఉంది,69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి వరద నీరు అధికారులు విడుదల చేస్తున్నారు. టూరిజం సిబ్బంది విజయవాడ బెర్మ్‌పార్క్ వద్ద అప్రమత్తమైయ్యారు.పర్యాటకశాఖ బోట్లు తాళ్లతో కట్టేశారు. నదీపరివాహక ప్రాంతాల్లో ప్రజ >>2

# ఇంటింటికి జిఎస్టీ ఫలాలు



సోమవారం జిఎస్టీపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో సిఎం చంద్రబాబు

### రాష్ట్రమంతా జిఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం

### అక్టోబరు 19 వరకు వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి

### జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు

### జిఎస్టీ ఉత్సవ్‌పై కేబినెట్ సబ్‌కమిటీలో భేటీలో సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ జిఎస్టీసూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జిఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సిఎం చంద్రబాబు దిశా నిర్ధేశంచేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే ఇంటింటికీ జిఎస్టీ ఫలాల్లు థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు. అన్ని వర్గాలకు జిఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఇలు, చేనేతఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సిఎం సూచించారు.

రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లాఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఇ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని సిఎం ఆదేశించారు. జిఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్దం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జిఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు.ఇకామర్స్ రంగానికి సంబం >>2



## భారతీయ సినిమాలపై 100% సుంకాలు

### ట్రంప్ పేల్చిన మరో బాంబు

**వాషింగ్టన్, సెప్టెంబరు 29:** భారత్‌పైనే కాకుండా తనకు వ్యతిరేక వైఖరితో ఉన్న దేశాలపై సుంకాలను బాదిపారేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌మరో సంచలన నిర్ణయం ప్రకటించారు. తన సొంత సోషల్‌మీడియా సంస్థ ట్రూత్‌లో సోమవారం ఆయన మరో సంచలన పోస్టుచేసారు. ఇకనుంచి విదేశాల్లో తీసే సినిమాలు అమెరికాలో ప్రదర్శిస్తే 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. ఇప్పటికే భారత ఎగుమతులపై 50శాతం సుంకాలు విధించిన ట్రంప్ ప్రకటించిన ఈ తాజా నిర్ణయంతో భారతీయ చిత్రాలపై భారీ ప్రభావం పడనున్నది. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై సుంకాలు అమలు చేయనున్నట్లు హెచ్చరించారు. వందశాతం సుంకాలను విధించనున్నట్లు ప్రకటించారు. విదేశీ సినిమాలపై వందశాతం సుంకాలు అమలుకానున్నాయి. 'మా సినిమా నిర్మాణ వ్యాపారాన్ని అమెరికా నుంచి ఇతర దేశాలను ఓ శిశువునుంచి మిఠాయిని తొలగించినట్లుగా దొంగిలించా >>2

## టివికె జిల్లాప్రధానకార్యదర్శి మథియజగన్ అరెస్టు

**చెన్నై, సెప్టెంబరు 29:** టివికెచీఫ్ విజయన్ కరూర్ రాలీ దుర్ఘటనకు సంబంధించి విజయ్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మథియజగన్‌ను కరూర్ పోలీసులు అరెస్టుచేసారు. పోలీసులు ఆయనపై హత్యాయత్నం, ఉద్దేశపూర్వక నేరపూరిత చర్యలకు యత్నం, ప్రజాభద్రతకు భంగం కలిగించడం వంటి అభియోగాలకింద కేసు నమోదు చేసారు. అలాగే టివికె ప్రధాన కార్యదర్శు బుస్సీ ఆనంద్, జాయింట్ జనరల్ సెక్రటరీ నిర్మల్ సేకర్‌లపైనా కేసులునమోదయ్యాయి. ఒక పోలీస్ అదికారి ఫిర్యాదుమేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. విజయ్ వైఖరివల్లనే 41 మంది చనిపోయేందుకు కారణం అయిందని, విజయ్ ఉద్దేశ్యపూర్వకంగానే ఆయన రాకను ఆలశ్యంచేసారని, కనీసం నాలుగుగంటలపాటు జాప్యంచేసారని, ఈలోపు అక్కడ రద్దీపెరిగిపోయిందని, దీనితో అసహనం పెరిగి కట్టడిచేయడమే కష్టం అయిందని పోలీస్ అధికారి ఫిర్యాదుమేరకు ఎఫ్ఐఆర్ రిజిస్టరుచేసారు.

## మంత్రి లోకేష్‌కు తిలక్ వర్మ ప్రత్యేక బహుమతి



**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆసియా కప్ ఫైనల్ హీరో, భారత క్రికెటర్ తిలక్ వర్మ మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక బహుమతి ఇవ్వనున్నారు. పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తాను ఉపయోగించిన క్యాప్‌ను మంత్రి లోకేశ్‌కు ప్రేమతో ఇస్తున్నట్లు తిలక్‌వర్మ పేర్కొన్నారు. ఈ మేరకు తిలక్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. తిలక్ వర్మ బహుమతికి మంత్రి లోకేశ్ ముగ్ధుడయ్యారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం 'ఎక్స్'లో లోకేశ్ పోస్టు చేశారు. తమ్ముడు తిలక్ వర్మ బహుమతి నాకెంతో ప్రత్యేకమైందని స్వదేశానికి వచ్చాక అతడి చేతుల మీదుగానే క్యాప్ తీసుకుంటానని పేర్కొన్నారు. క్యాప్‌పై తిలక్ వర్మ సంతకం చేస్తున్న వీడియోను మంత్రి లోకేశ్ షేర్ చేశారు. ఆసియా కప్ ఫైనల్‌లో తిలక్ వర్మ 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు.ఇక భారత్ ఛాంపియన్స్‌గా నిలవడంలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ కీలక పాత్ర పోషించాడు. లక్ష్య ఛేదనలో మూడ వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన జట్టును తిలక్ తన వీరోచిత ఇన్నింగ్స్ తో విరుచుకుపడ్డాడు. తిలక్ ఆట తీరుతో మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఆసియా కప ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసి టైటిల్‌ను సొంతం చేసుకుంది భారత్. తిలక్ వర్మ (69 రన్స్ చేస్తే >>2



సోమవారం దుర్గమ్మతల్లికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు తీసుకుని వెళ్తున్న సిఎం చంద్రబాబు

## దుర్గమ్మకు పట్టు వస్త్రాలు

### సతీ సమేతంగా అమ్మవారిని దర్శించి సమర్పించిన సిఎం చంద్రబాబు

### ముఖ్యమంత్రికి వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ దర్శనార్థం సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని సిఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలల్లో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామివారి దేవాల >>2

## ఎంపి మిథున్ రెడ్డికి బెయిలు

### లిక్కర్ కుంభకోణం కేసు



**విజయవాడ, సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు కుంభకోణం కేసులో ఎంపి మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరయ్యింది. ఈ మేరకు మద్యం అక్రమ కేసుకు సంబంధించి మిథున్‌రెడ్డికి సోమవారం ఎసిబి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మిధున్‌రెడ్డి మద్యం కుంభకోసం కేసులో కీలక నిందితునిగా ఉన్నారు.ఈ కేసులో ఆయనను సిట్ అరెస్ట్ చేయడంతో రాజమండ్రి సెంట్రల్ జైలులో దాదాపు 70 రోజులుగా ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా విజయవాడ ఎసిబి కోర్టు ఓటు వేసేందుకు మిధున్‌రెడ్డికి తాత్కాలిక బెయిల్ ఇచ్చినప్పటికి తరువాత తిరిగి రిమాండ్‌కు పంపింది.ఇటీవల మిధున్‌రెడ్డి సిట్ రెండు రోజులు కస్టడీకి తీసుకుని విచారించింది.నేడు ఆయనకు ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చింది.



సోమవారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న హైదరాబాద్ సిపి ఆనంద్, చిత్రంలో నాగార్జున, చిరంజీవి, వెంకటేష్

## భారీ సినీ పైరసీ గుట్టురట్టు

### 500 సినిమాలు అక్రమంగా రికార్డు చేసిన ముఠా

### డిజిటల్ శాటిలైట్లు హ్యాక్‌చేసి పైరసీ తయారీ

### హైదరాబాద్ సిటీ కొత్వాల్ ఆనంద్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్ద సినిమా పైరసీ ముఠాను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ స ందర్భంగా ముఠాకు చెందిన ఐదుగురిని అరెస్టు చేయగా వీరి వద్ద నుంచి సినిమా పైరసీకి వాడిన పలురకాల ఉపకరణాలను, సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్ సోమవారం మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ ఐదవ తేదీన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, యాంటీ వీడియో పైరసీ సెల్ తరపున అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేయగా ఈ మఠా గుట్టు రట్టయ్యిందని ఆయన తెలిపారు. ఈ ఏడాది మే తొమ్మిదవ తేదీన విడుదలైన సింగిల్, హిట్ థర్డ్ కేస్ సినిమాలు పైరసీకి గురైనట్లు ఆ ఫిర్యాదులో వుందని, ఈ రెండు సినిమాలు మొదటి రోజునే పైరసీకి గురైనట్లు తమ విచారణలో తేలిందని ఆయన తెలిపారు. దీనిపై మరింత లోతుగా విచారణ చేస్తే థియేటర్లలోనే పైరసీ జరిగిందని నిర్ధారణ అయిందని ఆనంద్ తెలిపారు.్ర ఈ ఘటనపై నాలుగు నెలల పాటు విచారణ సాగించగా బిహార్‌లోని గుల్జార్‌బాగ్‌కు చెందిన అశ్విని కుమార్ (21), తమిళనాడులోని కరూర్ జిల్లా వెలుస్వామిపురం నివాసి సిరిల్ ఇన్ఫండ్ రాజ్ అమలదాస్ (32), ఇదే రాష్ట్రంలోని ఈరోడ్‌కు చెందిన సుధాకరన్ (31), వన స్థలిసురంలోని జాన కిరణ్ కుమార్ (29), గోవాకు చెందిన అర్సలాన్ అహ్మద్ (23)లు సూత్రధారులుగా తేలింది. ఈ ఐదుగురు మరికొందరితో క లిసి కొత్తగా విడుదలైన సినిమాలను మొదటి రోజునే థియేటర్లకు వెళ్లి >>2

## నేడు ఢిల్లీకి సిఎం, మంత్రి లోకేష్

### సిఐఐ సదస్సుకు హాజరు

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌లు దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటన ఖరారైంది. మంగళవారం ఉదయం వీరిద్దరూ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. సిఐఐ సదస్సులో సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తోనూ ఆయన భేటీ కానున్నారు. అక్టోబరు 16వ తేదీన కర్నూలులో జిఎస్టీ 2.0 కార్యక్రమాన్ని ఎపి ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు అధికారికంగా ఆహ్వానించనున్నారు. మరోవైపు లోకేష్ సైతం న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతారని తెలుస్తోంది. అక్టోబరు 16వ తేదీన కర్నూలు, >>2

## తపాలా శాఖలో రిజిస్టర్ పోస్టుకు స్వస్తి

### స్పీడ్ పోస్టు సేవల్లో మార్పులు

**విజయవాడ,సెప్టెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి :** బ్రిటిష్ కాలం నుంచి అమల్లో ఉన్న రిజిస్టర్ పోస్టు విధానాన్ని తపాలా శాఖ స్పీడ్ పోస్టులో విలీనం చేసింది. వాల్యూయాడెడ్ సర్వీసుగా స్పీడ్ పోస్టు కిందే ఇది అందుబాటులో ఉంటుంది. అలాగే దేశవ్యాప్తంగా ఏకీకృత టారిఫ్‌ను రూపొందించింది. ఒటిపి ఆధారిత డెలివరీ అనే కొత్త సర్వీసును తీసుకొచ్చింది. అక్టోబరు ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఇవి అమల్లోకి రానున్నాయి. రిజిస్టర్ పోస్టులో ఎవరి పేరుతో అయితే మనం పంపామో వారికే పోస్టుమన్ ఉత్తరాన్ని ఇచ్చి సంతకం తీసుకుంటారు. ఈ సేవ కోసం నిర్దేశిత టారిఫ్‌కు అదనంగా ఒక్కో ఆర్టికల్‌కు జీఎస్టీ కాకుండా రూ.5 చెల్లించాలి. స్పీడ్ పోస్టుకు సంబంధించి ఒటిపి ఆధారిత డెలివరీ అనే కొత్త సర్వీసు అందుబాటులోకి రానుంది. ఇందులో ఉత్తరం డెలివరీ సమయంలో చిరునామాదారు ఫోన్‌కు ఒటిపి వస్తుంది. ఆ ఒటిపిని ధ్రువీకరించుకున్నాకే పోస్టుమన్ ఉత్తరాన్ని అందజేస్తారు. ఇందుకోసం నిర్దేశిత టారిఫ్ మీద జిఎస్టీ కాకుండా అదనంగా రూ.5 వసూలు చేస్తారు.

**విద్యార్థులకు స్పీడ్ పోస్టు ధరను పది శాతం తగ్గించింది**

కొత్తగా బల్క్ సేవల్ని వినియోగించుకొనే సంస్థలకు 5శాతం ప్రత్యేకతగ్గింపును ప్రవేశపెట్టింది. తపాలా శాఖ కొద్దిరోజుల కిందటే కొత్త ఫీచర్లను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గ్రామీణ ప్రాంతాల నుంచి మొదలు నగరాల వరకూ అన్ని పోస్టాఫీసుల్లోను కూడా ఎపిటి పేరుతో కొత్త టెక్నాలజీ అమలులోకి వచ్చింది. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్‌పోస్టల్ టెక్నాలజీ సహకారంతో ఏపీటీని అభివృద్ధి రూపొందించారు. దీనినే 'పోస్టల్ 2.0' గా పిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ విధానం జులై >>2

# రాష్ట్రానికి పెట్టుబడుల వరద



దక్షిణ కోరియాకు చెందిన కంపెనీల ప్రతినిధులు ఎపి మంత్రులు

### 156 ప్రాజెక్టుల ద్వారా 10 లక్షల కోట్లు

### 8 లక్షల కొత్త ఉద్యోగాల సృష్టి

### నాలుగు కొత్త గ్రీన్‌ఫీల్డ్ పోర్టులతో యేడాదికి అదనంగా 353 మి.మె.ట కార్గో రవాణా

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో నిర్వహించిన ఈ సదస్సులో పాల్గొన్న మంత్రి పి. నారాయణ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇడిబి అధికారులు, దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడిదారులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ గత ఏడాది కాలంలో, ఆంధ్ర ప్రదేశ్ 156 ప్రాజెక్టుల ద్వారా 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించడంతో పాటు దాదాపు 8 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించిందిఇది కేవలం ఒక నెంబర్‌మాత్రమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు ఒక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌పై ఉంచిన విశ్వాసానికి ఇది ప్రతీక. 1,053 కి.మీ తీరప్రాంతంతో, నేడు ఆంధ్రప్రదేశ్ భారతదేశానికి తూర్పు తీర ముఖద్వారంగా పనిచేస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న 4కొత్త గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ ఏడాదికి అదనంగా 353 మిలియన్ మెట్రిక్ టన్నుల కార్గో సామర్థ్యాన్ని జోడించగలవు. రాబోయే కాలంలో రాష్ట్రంలో కార్గో సామర్థ్యాన్ని సంవత్సరానికి 700 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా విస్తరించనున్నాము.ఏవియేషన్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో 3 అంతర్జాతీయ విమానాశ్రయాలుసహా ప్రస్తుతం 9 విమానాశ్రయాలు అభివృద్ధి దశలోఉన్నాయి. భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 నాటికి గ్లోబల్ కనెక్టివిటీకి ప్రధాన కేంద్రంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ 20 గిగా వాట్ల స్థాపిత సామర్థంతో అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు హామీ ఇస్తుంది. అందులో 39 పునరుత్పాదక శక్తి..సంవత్సరానికి 300 రోజులు వేడి వాతావరణం కారణంగా రాష్ట్రంలో 2047 నాటికి 160 గిగా వాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. గ్రీన్ హైడ్రోజన్ >>2



# శ్వేత సౌధం స్వర్ణమయం

## డొనాల్డ్ ట్రంప్ వీడియో వైరల్

**వాషింగ్టన్, సెప్టెంబరు 29:** అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌ను 24 క్యారెట్ల బంగారు తాపడాలతో అలంకరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా శ్వేతసౌధంలోని ఓవల్ ఆఫీస్, కేబినెట్ రూమ్‌లో భారీగా స్వర్ణ అలంకరణలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు అందమైన భవనంగా పేరుపొందిన శ్వేతసౌధం ఇకపై అత్యుత్తమమైన భవనంగా ఇక్కడికి వచ్చిన విదేశీనేతలను విస్మయపోయేలా చేస్తుందని తెలిపారు. కార్యాలయంలో అలంకరిస్తున్న మేలిమి అలంకరణల నాణ్యత, సౌందర్యంచూసి ఏ విదేశీ నాయకుడైనా ఆశ్చర్యపోతారన్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేయనున్న స్వర్ణ అలంకరణలకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. వీడియోలో బంగారు పూతతో ఉన్న డజన్ల కొద్దీ డిజైన్లు కనిపిస్తున్నాయి. వైట్‌హౌస్‌లో స్వర్ణతాపడాలు చేయించడానికి ఉపయోగించిన బంగారం ఖర్చును ట్రంపే స్వయంగా భరించినట్లు వైట్‌హౌస్ ప్రతినిధి ఐబీవల పేర్కొన్నారు. అయితే ఎంత మొత్తంలో బంగారాన్ని వినియోగిస్తున్నారనే విషయాన్ని వెల్లడించలేదు. ఇప్పటికే ఓవల్ ఆఫీస్‌లో పలుచోట్ల స్వర్ణ తాపడాలు ఉన్నాయి. మిగిలిన చోట్ల కూడా బంగారంతో అలంకరించాలని తన కోరికను ట్రంప్ పలుమార్లు బయటపెట్టారు.

# రిజిస్టర్ పోస్టుకు స్వస్తి

>> 22వ తేదీ నుంచి అమల్లోకి వచ్చింది. దీనివల్ల ప్రజలకు మెరుగైన సేవలు సులభంగా, వేగంగా అందనున్నాయి. గతంలో హెడ్ పోస్టాఫీసుల్లో మాత్రమే అమల్లో ఉన్న యూపీఐ చెల్లింపులు ఇప్పుడు ప్రతిచోటా అమల్లోకి వచ్చాయి. పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ సేవలు మినహా, మిగతా అన్ని ఇతర చెల్లింపులను యూపీఐ ద్వారా చేయవచ్చు. పార్సిళ్లు, రిజిస్టర్ పోస్టులు, డెలివరీ వంటివి సిబ్బంది 'ఏపీటీ'తో సులభతరం కానుంది. గతంలో లాగా మధ్యలో ఎటువంటి మరో మజిలీ లేకుండా ఈ విధానంలో బీటీల వారీగా వాటి వివరాలు నేరుగా పోస్ట్‌మెన్ మొబైల్ నంబర్లకే వెళతాయి. కస్టమర్ల నుంచి డిజిటల్ సంతకం తీసుకుని డెలివరీ చేస్తారు. డెలివరీ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతుంది. డాక్ సేవా యాప్ ద్వారా స్పీడ్ పోస్టు, పార్సిల్, రిజిస్టర్ పోస్టు, బల్క్ బుకింగ్‌లను మనం ఉన్నచోటు నుంచే యాప్ ద్వారా బుక్ చేసుకుని డబ్బు చెల్లించవచ్చు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య టైం స్లాట్ ఆధారంగా పోస్ట్‌మెన్ మన ఇంటి వద్దకే వచ్చి వాటిని తీసుకెళతారు.నామమాత్రపు రుసుము మాత్రమే మన వద్ద నుంచి వసూలు చేస్తారు. లేదంటే బుకింగ్, చెల్లింపులు యాప్‌లో పూర్తిచేసి సమీపంలోని పోస్టుకేంద్రంలో ఉత్తరాలు ఇవ్వొచ్చు. దీనివల్ల సమయం కూడా ఆదా అవుతుంది. ఈ యాప్‌లో పోస్టల్ శాఖ సేవలన్నీ పొందవచ్చు. సేవల్లో ఏమైనా లోపాలు ఉంటే, దీని ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. వీటితో పాటు, చిరునామాలను కచ్చితంగా గుర్తించేందుకు త్వరలోనే డిజి పిన్ అందుబాటులోకి వస్తుందని ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ సంతోష్ నేత తెలియజేశారు.

# భారీ సినీ పైరసీ గుట్టురట్టు

>>హై ఎండ్ కెమెరా సెల్‌ఫోన్ల ద్వారా రికార్డింగ్ చేస్తారని, ఆ తరువాత వీటిని ఇతర ప్రాంతాలలో వుండే తమ అనుచరులకు పంపి టెలిగ్రామ్ ఛానల్స్, టొరెంట్స్ ద్వారా నిమిషాల వ్యవధిలో పైరసీ సిడిల తయారు చేస్తున్నారని ఆయన వెల్లడించారు. హైఎండ్ కెమెరా సెల్‌ఫోన్లను తమ ప్యాంట్ జేబులో లేదా పాప్ కార్న్ ప్యాకెట్లలో వుంచి థియేటర్లలోకి తీసుకువెళతారని ఆనంద్ తెలిపారు. ఇందుకోసం అధునాతన యాప్‌ను నిందితులు వాడుతున్నారని ఆయన చెప్పారు. కాపీ రైట్ రక్షణ పొందిన సినిమాలను టొరెంట్లు, వెబ్ సైట్ల ద్వారా వీరు కాపీ చేయడంతో పాటు పంపిణీ చేస్తున్నారని ఆనంద్ తెలిపారు. ఇందుకోసం టొరెంట్ వెబ్‌సైట్లు, టెలిగ్రాం ఛా నెల్స్, అక్రమ స్ట్రీమింగ్ వేదికలను వాడుతున్నారని ఆయన తెలిపారు. దీని తరువాత ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్ నిర్వాహకులు తమ వేదికలను వీటి ప్రచారానికి వాడుకునేం దుకు అవకాశం ఇస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కేసులో నిందితులు వ్యక్తిగత గుర్తింపును దాచడానికి వర్చువల్ మెషిన్లను ఉపయోగించి వైబ్‌సైట్‌లను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కేసులో ఒక నిందితుడైన సిరిల్ రాజ్ ఒక సర్వర్ హోస్టింగ్ కంపెనీ నుంచి పారిస్ లోకేషన్ గల రెండు ప్రత్యేక వర్చువల్ యంత్రాలను కొనుగోలు చేసి పైరసీ వాడాడని ఆనంద్ తెలి పారు. దీనిని అన్ని పైరసీ సిని మాలను నిలువ చేయడానికి వాడుతున్నాడని, ఇందుకోసం తమిల్ బ్లాస్టర్ వెబ్‌సైట్‌తో పాటు టెలిగ్రామ్ అప్లికేషన్, జి మెయిల్ ఖాతాలు, ప్రోటాన్ మెయిల్ ఖాతాలు, విఎం వేర్ అను యాప్‌ను వాడారని ఆయన తెలిపారు. దీంతో పాటు డిజిటల్ మీడియా కంపెనీల ప్రధాన సర్వర్లను హ్యాక్ చే యడం ద్వారా స్టూడియో కాపీల నుంచి హెచ్‌డి సినిమాలను అక్రమంగా చలామణి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. వీటిని కూడా బెట్టింగ్ యా ప్, ఆన్‌లైన్ గేమింగ్ నిర్వాహకులతో కలిసి అమ్ముకున్నారని ఆయన చెప్పారు. తమ నేరకలాపాలు బయటకు తెలియకుం డా వుండేందుకు నేరగాళ్లు వేరు వేరు యూజర్ ఐడిలతో వేరు వేరు టెలిగ్రామ్ ఛానెళ్లకు ఉపయోగించారని, ఇక పైరసీ సిడిలకు సంబంధించిన చెల్లింపులన్నీ క్రిప్టో కరెన్సీ ద్వారా జరిగాయని ఆనంద్ తెలిపారు. ఇందుకోసం క్రిప్టో ప్లాట్ పాంలను వాడారని ఆయన వెల్లడించారు. ఈ కేసులో అశ్విని కుమార్ కీలక నిందితు డు కాగా ఇతను సినిమాలు థియేటర్లలో విడుదల కాకముందే హెచ్‌డి క్వాలిటీలో లీక్ చేయడంలో సిద్ధహస్తుడని తేలిందని ఆయన తెలిపారు. ఇత ను అనేక సంస్థల డిజిటల్ మిడియా కంపెనీల ప్రధాన సర్వర్లను హ్యాక్ చేసి హెచ్‌డి సినిమాలను కాపీచేసి ఇతర టెలిగ్రామ్ వినియోగదారులకు పం పేవాడని ఆనంద్ చెప్పారు. ఈ క్రమంలో పైరసీ సినిమా గ్రూపులకు సంబంధించిన హెచ్‌డి మూవీస్ ఫిల్మీజ్‌యాప్, వరల్డ్ 4 ఫ్రీ అనే చట్ట వ్యతిరే కమైన సంస్థల్లో చేరాడని ఆయన తెలిపారు. మిగతా నలుగురు నిందితులు ఇతని సహచరులేనని ఆయన తెలిపారు. తమతో పాటు పైరసీలకు పాల్పడే ఇతర ఆపరేటర్లతో కలిపి వ్యాపారం పెంచుకుంటున్నారని ఆయన తెలిపారు. సినిమాలను థియేటర్లో రికార్డు చేయడానికి ఒక్కో దానికి 150 రూపాయలను ఏజెంట్లకు ఇస్తుంటారని ఆనంద్ తెలిపారు. ఈ ముఠా 2020 నుంచి సుమారు 500 సినిమాలను పైరసీ చేసినట్లు తేలిందని ఆయన తెలిపారు. దీనివల్ల ప్రధాన నిందితుడు రెండు కోట్ల రూపాయలను సంపాదించాడని కమిషనర్ తెలిపారు. దక్షిణాది భాషలతో పాటు తెలుగులో ఈ ముఠా 300కు పైగా సినిమాలను పైరసీ చేసినట్లు నిర్ధారణ అయ్యిందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోనే వంద సినిమాలను ఈ ముఠా పై రసీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఈ ముఠా నుంచి సినిమాలను పైరసీ చేసేందుకు వాడిప హై ఎండ్ సెల్‌ఫోన్లతో పాటు డిస్కులు, లాప్‌టాప్‌లు, పెన్ డ్రైవ్‌లు, మెమరీ కార్డులు ఇంకొన్ని ఉపకరణాలను జప్తు చేసినట్లు ఆయన తెలిపారు. కాగా సినిమాల పైరసీ వల్ల నిర్మాతల కష్టం వృధా అవుతుందని, దీనివల్ల మొత్తం చిత్రసీమ నష్ట పోతోందని ఆనంద్ తెలిపారు. 2023లో దేశ వ్యాప్తంగా చిత్ర పరిశ్రమ 22,400 కోట్ల రూపాయలను పైరసీ వల్ల నష్ట పోయిందని, ఇది చాలా తీవ్రమైన విషయమని ఆయన అన్నారు. 2024 లో తెలుగు సినీ పరిశ్రమ 3700 కోట్ల రూపాయలను నష్ట పోయిందని, వీటన్నింటిని దృష్టిలో వుంచుకుని పైరసీపై ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగి భిన్న కోణాల్లో విచారించి పెద్ద ముఠాను పట్టుకున్నామని ఆయన తెలిపారు.

# ఇంటింటికి జీఎస్టీ ఫలాలు

>> ధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిధ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారుజీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది.

అక్టోబర్ 18వ తేదీతో శ్వేత స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సిఎం సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి

>>లను అప్రమత్తం చేస్తున్నారు. ఈ పరిణామాల నడుమ ప్రకాశం బ్యారేజి నుంచి దిగువకు వరద నీటి ఉధృతి క్రమేపీ పెరుగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. వరద ఉధృతికి ప్రకాశం బ్యారేజీ నిండుకుండను తలపిస్తోంది. జలాశయానికి 6 లక్షలకు పైగా క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుండగా అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజ్ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుండగా లంక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. దీంతో బాపట్ల జిల్లా రేపల్లె మండలం వరద ప్రభావిత ప్రాంతం పెనుముడి పల్లెపాలెంలోకి వరద నీరు చేరుతోంది. ఇప్పటికే పలు ఇళ్లల్లోకి వరద నీరు చేరగా నిర్వాసితులను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. వరద నీటి ఉధృతితో నది పరివాహ ప్రాంతవాసులు భయాందోళన చెందుతున్నారు. బాపట్ల జిల్లా కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో కృష్ణానది మధ్యలో లంక గ్రామాలున్నాయి. ప్రకాశం బ్యారేజి నుంచి 3.5లక్షల క్యూసెక్కుల వరద దాటితే కృష్ణానదికి చినరేవుకి మధ్యనున్న లంక గ్రామాల ప్రజలు రాకపోకలు నిలిచిపోతాయి. కృష్ణా నదిలో సహజ సిద్ధంగా ఏర్పడిన నదీపాయ గాజుల్లంక వద్ద చీలి భట్టిప్రోలు మండలం ఓలేరు వద్ద తిరిగి కృష్ణానదిలో కలుస్తుంది. ఈ నదీపాయ దాటేందుకు గ్రామాల మధ్య దశాబ్దాల క్రితం తక్కువ ఎత్తులో నిర్మించిన చప్టాలు ఉన్నాయి. వరద పెరిగితే నీరు చప్టాల పైనుంచి ప్రవహిస్తుంది. కొల్లూరు మండలం దోనేపూడి, భట్టిప్రోలు మండలం పెసర్లంక, ఓలేరు, కోళ్లపాలెం సమీపంలో ఈ చప్టాలు ఉన్నాయి.ప్రకాశం బ్యారేజ్‌కి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో కృష్ణానది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గ కరకట్టకు అనుకుని ఉన్న లంక గ్రామాల ప్రజలను అధికారులు నిరంతరం అప్రమత్తం చేయాలన్నారు. కృష్ణానది కరకట్టవెంబడి పరిస్థితిని అధికారులు ఎప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవిన్యూ అధికారులకు, పోలీసులకు ఆదేశించారు. కరకట్ట ప్రాంతంలో గండి పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశారు. కృష్ణానది పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నదిని గాని, కాలువలు గాని దాటే ప్రయత్నం చేయవద్దని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు రాష్ట ప్రభుత్వం సిద్ధంగా ఉందని తేల్చిచెప్పారు. కృష్ణా నది వరద ఉధృతికి బాపట్ల జిల్లా పరిధిలోని లంక గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భట్టిప్రోలు మండలాల పరిధిలో వరదనీరు చప్టాలపై నుంచి పారుతున్నాయి. ఫలితంగా స్కూలుకి వెళ్లే పిల్లలు, పనులకు వెళ్లే కూలీలు ఇళ్లలోనే ఉండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కృష్ణా నదికి వరద పోటెత్తడంతో పల్నాడు జిల్లాలోని కృష్ణా పరివాహక ప్రాంతాలు క్రమంగా ముంపు బారిన పడుతున్నాయి. రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో పడుతున్న వర్షాలకు తోడు సాగర్, పులిచింతల ప్రాజెక్టు నుంచి భారీగా వరద నీరు చేరికతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అమరావతి మండలం పెద్ద మద్దూరులోని కొండవీటి వాగు తీవ్ర రూపందాల్చి రాకపోకలు నిలిచిపోయాయి. అమరావతి నుంచి విజయవాడ వెళ్లే ప్రధాన మార్గం ఇదే కావడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వరద దెబ్బకు పెద్దమద్దూరు వాగు నీరు స్థానికంగా చేరి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పరిసర ప్రాంతవాసులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.విజయవాడ నుంచి అమరావతి వచ్చే బస్సులుపెద్దమద్దూరు వరకు వచ్చి వరద వల్ల వెనక్కి తిరిగి వెళ్లిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు అక్కడి నుంచి అమరావతి వెళ్లేందుకు ప్రయాణ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. కృష్ణా వరద ఉధృతికి దివిసీమ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కూరగాయ పంటలు, వాణిజ్య పంటలు, రొయ్యలు, చేపల చెరువులు సాగుచేస్తున్న తమను వరదనీరు ముంచేస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా కృష్ణానదిలో వరద ప్రవహిస్తున్నా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్కువ స్థాయిలో వరద విడుదల చేశారు. గత వరదలతో తీవ్రంగా నష్టపోయిన తమకు ఈసారైనా పంట చేతికి వస్తుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఊహించని విధంగా వరద ప్రవాహం రావటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరద ప్రభావానికి ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, నాగాయలంక,కోడూరు మండలాల్లో కృష్ణానది ఎడమ కరకట్ట కృష్ణానది మధ్య ఉన్న వేలాది ఎకరాల్లో సాగు చేసిన పంటలు వరద ముంపునకు గురవుతాయని రైతులు అందోళన చెందుతున్నారు. ఆక్వా రైతులైతే తీవ్రంగా నష్టపోతామని చెబుతున్నారు. మరోవైపు లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశానికి చేరుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# శ్రీశైలం డ్యాంకు 6లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

## 10గేట్లు 23అడుగులు ఎత్తి సాగర్‌కు నీటివిడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానదీ పోటెత్తుతున్నది. దీంతో కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారింది. సోమవారం సాయంత్రం 6గంటల సమాచారంమేరకు డ్యాం నీటిమట్టం 885 అడుగులకు గాను 883.20 అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 205.6627టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల స్పిల్‌వే ద్వారా 560183క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 35,380క్యూసెక్కులు, హంద్రీ నుంచి 4,800క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 64,441 క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 10గేట్లు 23 అడుగులు ఎత్తి 5,22,040 క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 6,00363క్యూసెక్కుల వరద నాగార్జున సాగర్‌కు విడుదల అవుతున్నది.

## వారం - వర్జ్యం

30-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
అష్టమి సా.6.02
మూల ఉ.6.17
వర్జ్యం : సా.4.36-6.19
దు.ఉ.8.22-9.10, 2)రా.10.47-11.35
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ వివాదాలు తీరుతాయి

**వృషభం:** రాజకీయ, కళా రంగాల వారికి యోగదాయకం. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** గతం కన్నా వృద్ధి బాగుంటుంది. అనేకాంశాలు అనుకూలంగా ఉంటాయి.

**కర్కాటకం :** ఆరోగ్యం వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం:** ఇంటాబయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. వ్యాపారాలలో లాభాలు.

**కన్య :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు. భూ వివాదాలకు దూరంగా ఉండండి

**తుల :** అమ్మకాలు కొనుగోలు సంబంధించిన వ్యవహారాలు స్తబ్దతగా ఉంటాయి.

**వృశ్చికం:** జీవిత భాగస్వామితో సంయమనం పాటించి సానుకూల ఫలితాలు సాధిస్తారు.

**ధనుస్సు:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** ఆర్థికంగా కొంత వెనుకబాటు కనబడిన కనీస అవసరాలకు లోటు ఉండదు.

**కుంభం:** మిత్రలతోటి చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఉద్యోగులకు అనుకూలం.

**మీనం :** వివాదాస్పదమైన అంశాలను వదిలివేయడం మంచిదని గ్రహించండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సిఎం దంపతులకు అమ్మవారి ప్రసాదం అందజేస్తున్న ఆలయ అర్చకస్వాములు, కార్యదర్శి

# దుర్గమ్మకు పట్టు వస్త్రాలు

>> యంలో కొలువు తీరిన దుర్గమ్మకి సిఎం చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. నవరాత్రుల్లో భాగంగా విజయవాడ కనకదుర్గమ్మ సోమవారం సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలాగే ఈ రోజు మూల నక్షత్రం. అందే అమ్మవారి జన్మ నక్షత్రం. ఈ నేపథ్యంలో దుర్గమ్మకు సిఎం చంద్రబాబు నాయుడు దంపతులు ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ పట్టువస్త్రాలు సమర్పించేందుకు మధ్యాహ్నం 3.30 గంటలకు సిఎం చంద్రబాబు నాయుడు దంపతులు ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మేళ తాళాలు.. మంగళ వాయిద్యాలతో వారికి పూర్ణకుంభంతో వేద పండితులు, ఆలయ అధికారులు, మంత్రులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎం దంపతులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఈ దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనం ఇచ్చారు.

ఆ క్రమంలో అమ్మవారి లడ్డూ ప్రసాదంతోపాటు దుర్గమ్మ చిత్రపటాన్ని చంద్రబాబు దంపతులకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అందజేశారు. సిఎం దంపతులకు స్వాగతం పలికిన వారిలో.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఎంపీ కేశినేని చిన్నితోపాటు పలువురు మంత్రులు ఉన్నారు. అనంతరం దేవాలయం బయట సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1,500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టనున్నామని సీఎం నారా చంద్రబాబు నాయుడు వివరించారు. ప్రభుత్వం తరఫున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ వరదలు తొక్కుతోంది.. దీంతో రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ జలకళతోఉన్నాయని సంతోషం వ్యక్తంచేశారు. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని.. రాష్ట్ర సంపద పెరగాలని ఆయన ఆకాంక్షించారు. నవరాత్రుల సందర్భంగా ఇప్పటి వరకూ 8 లక్షల మంది భక్తులు.. దుర్గమ్మ వారిని దర్శించుకున్నారని వివరించారు.

# నేడు ఢిల్లీకి సిఎం, మంత్రి లోకేష్

>> నంద్యాల జిల్లాల్లో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కర్నూలు నగరంలో ప్రధాని రోడ్‌షో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తోపాటు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలూ పాల్గొంటారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఇప్పటికే పూర్తి చేసిన పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ శ్రీశైలంలోని మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఓర్వకల్లు సమీపంలోని ప్రధాని సభ ఏర్పాటుకు అనువైన స్థలం కోసం జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే పరిశీలిస్తున్నారు. కాగా, ఓర్వకల్లు సమీపంలో 415 ఎకరాల విస్తీర్ణంలో జైరాజ్ ఇస్పాత్ ఉక్కు పరిశ్రమను ప్రధాని ప్రారంభించనున్నారని తెలుస్తోంది.

# న్యాయవిచారణ జరిపేంతవరకూ చర్చల్లేవ్

## లడఖ్ సంయుక్త అలయన్స్ స్పష్టీకరణ

**లేహ్, సెప్టెంబరు 29:** లడఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలని డిమాండ్‌చేస్తున్న లడఖ్ వాసుల డిమాండ్‌పై కేంద్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన చర్చలను లడఖ్ అపెక్స్ సొసైటీ వ్యతిరేకించింది. తమ నాయకుడు సోనమ్ వాంగ్‌ఛుక్‌పై ప్రజాభద్రతా చట్టం కింద కేసులు నమోదుచేయడం, అంతేకాకుండా దేశ విద్రోహి అని, జాతి వ్యతిరేకుడని ముద్రవేయడాన్ని లడఖ్ వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. అలాగే ఈనెల 24వ తేదీ జరిగిన పోలీస్ ఫైరింగ్‌లో అనేక మంది యువకులు తీవ్ర గాయాల పాలుకావడం, మరికొందరుచనిపోవడం వంటి సంఘటనలపై వారు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు. వచ్చేనెల ఆరవ తేదీ ఢిల్లీలో లేహ్‌నుంచి వచ్చే ప్రతినిదిబృందంతో కేంద్ర హోంశాఖ చర్చలు జరపాలనినిర్ణయించింది. అయితే ఈ అపెక్స్‌సొసైటీ మాత్రం యువ నిరసనకారులపై నిర్వహించిన దమనకాండపై సమగ్రదర్యాప్తుకోసం న్యాయవిచారణ జరిపించాలని డిమాండ్‌చేస్తోంది. సిఆర్‌పిఎఫ్ దళాల దాడులు, 50 మందికిపైగా అరెస్టులు వారిపై అనరకమైన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని అప్పటివరకూ ఎలాంటి చర్చలుండవని ఈ సంఘం ప్రకటించింది. కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్‌తో చర్చలు ఎప్పుడైనే సరే నిర్వహించేందుకు సిద్దమేనని కేంద్రం ప్రకటించింది. లడక్ ఎపెక్స్‌బాడీ, కెడిఎ, హైపవర్డ్ కమిటీ వంటి వాటితో జరిపిన చర్చలు సత్ఫలితాలిచ్చాయని కేంద్రం ప్రకటించింది. లడక్‌లో ఎస్టీలకు రిజర్వేషన్ల పెంపు, మహిళలకు లడఖ్ అసెంబ్లీ, హిల్‌డెవలప్‌మెంట్ మండళ్లలో స్థానాలివ్వడం, స్థానిక భాషల సంరక్షణ వంటి వాటికి హామీ ఇవ్వాలని ఈ అలయన్స్ పట్టుబడుతోంది. లడఖ్ కేంద్ర పాలితప్రాంతంలో ఇప్పటికే 1800 ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ ప్రారంభించామని కేంద్రం ప్రకటించింది. అయితే ఉద్యమకారుడుసోనమ్ వాంగ్‌ఛుక్‌కు పాక్‌తో సంబంధాలున్నాయని, బంగ్లాదేశ్‌తో కూడా సంబంధాలున్నాయని లడఖ్ పోలీస్ చీఫ్ ఎస్‌డిసింగ్‌జమ్‌వాల్ వెల్లడించారు. వాంగ్‌ఛుక్ అరెస్టుపై ఆయన భార్య గీతాంజలి జె ఆంగ్మో మాట్లాడుతూ నాలుగేళ్లనుంచే ఈకుట్రలు ప్రారంభం అయ్యాయని కేంద్రపాలితప్రాంతం అయిన లడఖ్‌కు అసెంబ్లీ హోదా ఇవ్వాలని, రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్‌తోనే ఆయనపై వేధింపులు పెరిగాయని ఆరోపించారు.

# రాష్ట్రానికి పెట్టుబడుల వరద

>> వ్యాలీని స్థాపించడానికి, క్లీన్ ఎనర్జీ ఎగుమతుల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి కృషి చేస్తున్నాము. ఎపి టెక్నాలజీలో ముందంజలో ఉంది. భారతదేశంలో అత్యంత శక్తివంతమైన కంప్యూటర్ అయిన ఐబిఎం యొక్క 133 కుబిట్ క్వాంటం సిస్టం2ను ఇక్కడ ఏర్పాటు చేయనున్నాం..సింగిల్ విండో క్లియరెన్స్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇస్తూ.. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పెట్టుబడిదారులు పారదర్శకంగా, సమర్థవంతంగా ఫ్యూచర్ రెడీ బిజినెస్ ఎన్విరాన్మెంట్ అందించే ప్రయత్నం చేస్తున్నాం.. ఆర్స్ లోర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ వంటి గ్లోబల్ స్థాయి లీడర్లు ఆంధ్రప్రదేశ్ ను ఇప్పటికే తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎంపిక చేసుకున్నారు.

# లోకేష్‌కు తిలక్ వర్మ ప్రత్యేక బహుమతి

>> అందులో 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) కీలక సమయంలో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. శివమ్ దూబె (33:22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించడంతో పాకిస్థాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. అష్రాఫ్ వేసిన 1.1వ బంతికి ఓపెనర్ అభిషేక్ శర్మ (5) భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయ్యాడు. ఆ తర్వాత వరుస ఓవర్లలోనే కెప్టెన్ సూర్యకుమార్ (1), శుభ్‌మన్ గిల్ (12) పెవిలియన్ చేరడంతో టీమ్ ఇండియా కష్టాల్లో చిక్కుకుంది. అనంతరం వచ్చిన సంజూ శాంసన్‌తో (24) కలిసి తిలక్ వర్మ ఇన్నింగ్స్ చక్కబెట్టాడు. ఆ తర్వాత శాంసన్ ఔట్ అయినా శివమ్ దూబేతో కలిసి విజయానికి చేరువ చేశారు. దాయాదిపై గెలిచి ఆసియా కప్ అందుకోవడంతో దేశవ్యాప్తంగా అభిమానులు సంబరాలు చేసు కున్నారు.

# జోగి రమేష్ అనుచరుడు కోటేశ్వరరావు అరెస్టు

## మైలవరం పోలీస్ స్టేషన్ ముందు బైటాయించిన మాజీ మంత్రి జోగి రమేష్

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ జోగి రమేష్ అనుచరుడు కోటేశ్వరరావును పలు అభియోగాలపై మైలవరం పోలీసులు అరెస్టు చేసారు.అతన్ని విడుదల చేయాలని మాజీ మంత్రి జోగి రమేష్ పోలీసులను డిమాండ్ చేసారు.అయితే పోలీసులు కోటేశ్వరరావు ఆయా కేసులో చట్టపరిధిలో కేసులు నమోదు చేసినందున విడుదల చేయడం సాధ్యంకాదని చెప్పడంతో ఆగ్రహించిన జోగి రమేష్,ఆయన వెంట వచ్చిన వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. పోలీసులకు,స్థానిక శాసనసభ్యునికి, ప్రభుత్వానికి వ్యతిరేకం వారు నినాదాలు చేసారు.వారిని పోలీసులు అక్కడి నుంచి ప్రయత్నించడంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.ఉద్రిక్తత నెలకొంది,చివరికి పోలీసులు రమేష్‌కు నచ్చచెప్పి పంపించినట్లు సమాచారం!

# భారతీయ సినిమాలపై 100% సుంకాలు

>> యని ఆయనఆరోపించారు. బలహీనమైన, అసమర్థ గవర్నర్‌తో ఉన్న కాలిఫోర్నియా ముఖ్యంగా తీవ్రంగా దెబ్బతింది అంటూ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు. ఈ దీర్ఘకాల, ఎప్పటికీ అంతం కాని సమస్యను పరిష్కరించడానికి తాను అమెరికా వెలుపల నిర్మించే అన్ని సినిమాలపై 100శాతం సుంకం విధించనున్నట్లు పేర్కొన్నారు. విదేశీ సినిమాలతో అమెరికన్ సినిమా పరిశ్రమకు 'జాతీయ ముప్పు'గా ట్రంప్ భావిస్తూ ట్రంప్ ఇలాంటి ప్రకటన చేశారు. ఇదిలా ఉండగా.. గతంలోట్రంప్ అమెరికాలో షూటింగ్ జరుపుకోని సినిమాలపై ఏకంగా వందశాతం సుంకాలు విధించనున్నట్లు గతంలో ప్రకటించారు. పలువురు నిర్మాతలతో హాలీవుడ్ నష్టపోతుందన్న ట్రంప్ విదేశాల్లో చిత్రీకరణ జరిపి అమెరికాలో రిలీజ్ అయ్యే చిత్రాలపై వెంటనే 100 శాతం సుంకాలను విధించాలని యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ అంటే వాణిజ్యమంత్రికి ఆదేశాలు జారీ చేశారు. అమెరికా చలన చిత్ర పరిశ్రమను పునరుద్ధించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ సమయంలో ట్రంప్‌ప్రకటించారు. చాలాదేశాలు అమెరికన్ స్టూడియోలు, చిత్రనిర్మాతలను ఆకర్షించేందుకు ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. ఇది అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతకు ముప్పు కలిగించడమేనని ట్రంప్ అన్నారు. అమెరికన్ సినిమా ఇండస్ట్రీ చాలా వేగంగా తగ్గుతోందని మళ్లీ అమెరికా గడ్డపై సినిమాల షూటింగ్ జరగాల్సిన రోజులు రావాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఇటీవల కాలంలో సినిమా, టెలివిజన్ నిర్మాణం హాలీవుడ్ నుంచి యూకే, ఆస్ట్రేలియా, న్యూజి లాండ్ వంటి దేశాలకు తరలిపోతున్నాయి. ఆదేశాలు పన్ను ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. దాంతో ఆ దేశాలకు సినిమా రంగం తరలిపోతున్నది. షూటింగ్ ఖర్చు కూడా తగ్గుతున్నది. కొన్ని సినిమాలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో జరుగుతుంటాయి. సినిమా ప్రపంచాన్ని మరోసారి తెరపైకి తెచ్చినట్రంప్ సుంకాలతో ఖజానా నింపుకునే యత్నంలో భాగంగానే కొత్త ప్రకటన చేసినట్లు వాణిజ్యరంగ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద చిత్ర మార్కెట్ చైనాకు ఉంది. ఇదిలా ఉండగా అమెరికాలో భారతీయ సినిమాలు పెద్ద సంఖ్యలో విడుదలవుతుంటాయి. తెలుగు సినిమాలు సైతం విడుదలయ్యే విషయం తెలిసిందే.

ట్రంప్ నిర్ణయంతో తెలుగు సినిమా ఇండస్ట్రీపై సైతం ప్రభావం పడే అవకాశం ఉంది. అక్కడ సినిమా విడుదల చేయాలంటే ఇకపై వందశాతం పన్ను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవలే ట్రంప్ భారత ఫార్మా ఉత్పత్తులపై అక్టోబర్ ఒకటి నుంచి వందశాతం శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలో తయారయ్యే ఫార్మా ఉత్పత్తులకు మాత్రం సుంకాలు ఉండబోవని స్పష్టం చేశారు. అయితే, ప్రతి సంవత్సరం భారత్ నుంచి అమెరికాకు 10 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి జరుగుతాయి. ఫార్మాతో భారీ ట్రక్కులు, కిచెన్ క్యాబినెట్, బాత్రూమ్ వానిటీలతో పాటు పలు వస్తువులపై 50శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.

30-09Pg3BGOL go_30-09Pg3BGOL.qxd 9/29/2025 11:35 PM Page 1



# తిరుమల సమాచారం



## విజయవంతంగా ముగింపునకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### రేపు 'చక్రస్నాన మహోత్సవం'

**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** సప్తగిరుల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తుల మధ్య అంగరంగవైభవంగా జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్ల బ్రహ్మోత్సవ వైభవం గురువారం ఉదయంతో ముగింపుకు చేరుకో నుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వ వాహనంకాగా, చివరిఘట్టంగా చక్రస్నాన మహోత్సవం నిర్వహించడం పరిపాటి. చక్రత్తాళ్వార్కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న స్వామిపుష్కరిణిలో జరుగుతుంది. గురువారం ఉదయం 6గంటల నుండి 9గంటలు మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. యజ్ఞాంతంలో అవభృథస్నానంగా అభృథ స్నానమే చక్రస్నానమహోత్సవం. తొమ్మిది రోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మోత్సవాలు జరుగు తాయి. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదే వేరులకు తిరుమంజనం నిర్వహిస్తారు. పాలు, పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రమైనగంధ ద్రవ్యాలతో ఈ అభిషేకం చేస్తారు. ధూపదీపాల తో స్వామివారు ప్రసన్నులవుతారు. చక్రస్నా నసమయంలో భక్తులు,అర్చకులు, అధికా రులు అందరూ పవిత్ర పుణ్యస్నానం చేస్తారు. ఇప్పటికే టిటిడి అధికారులు,పోలీసు యంత్రాంగం పుష్కరిణి వద్ద గట్టి ఏర్పాట్లు చేసింది.

## 'బంగారురథం'పై మలయప్ప ఉత్సవర్లు



**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాల లో ఆరవరోజు సోమవారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్ప బంగారు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సంధ్యా సమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణర థోత్సవం ఒక విశిష్టమైన వాహనం. స్వర్ణమ యమైన రథం ఆలయం వద్ద నుండిబయలు దేరుతుంది. సాయంత్రం 4గంటలకు శ్రీదేవిభూదేవిమలయప్ప స్వామివారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరించారు. విశేషించి దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిం దుచేశాయి. ఈ స్వర్ణ రథోత్సవంలో కల్యాణకట్ట మిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణచత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. భగవంతుడు శైబ్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, వలాహకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహ రించారు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయనిస్తున్న శ్రీవారిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. మోక్షం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్స్వామి, చిన్నజీ యర్స్వామి, టిటిడి ఈఓ అనిల్కుమార్ సిం ఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్రహ్మం దంప తులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం,సిపి ఆర్ఓ డాక్టర్ తలారి రవి, మహిళ ఉద్యోగులు, శ్రీవారిసేవకులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## కోదండరామునిగా కోనేటిరాయుడు

### హనుమంత వాహనంపై మలయప్ప



**తిరుమల,సెప్టెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడిగా,త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు, కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా భక్తులను రక్షిస్తున్న స్వామివారు సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం హనుమంతవాహనంపై అభయమిచ్చారు. శేషాచలేశుడు రాముడు అలంకారంలో కను విందుచేయడం విశేషం. శ్రీరాముడికి హనుమం తుడు అత్యంత విశ్వాసపాత్రుడు. ప్రియమైన భక్తుడైన ఆంజనేయుడిపై వేంకటాద్రిరాముడు మలయప్ప ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయంనుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రోచ్ఛారణల నడుమ స్వామివారిని హనుమంతవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాడవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనసేవలను భక్తులు ఆద్యంతమొక్కుల వాడా గోవిందా శ్రీనివాసా గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్స్వామి, చిన్న జీయర్స్వామి, సుప్రీంకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్రెడ్డి, నరేశ్, శాంతారాం, పనబాకలక్ష్మి,టిటిడి ఈఓ అనిల్కు మార్సింఘాల్ దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

## గజవాహనంపై గరుడాచలపతి



**తిరుమల,సెప్టెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగదైవంగా శ్రీనివాసప్రభువుకు జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఆరవ రోజు సోమవారం రాత్రి గజవాహనంపై గరు డాచలపతి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయంనుండి మలయప్పస్వా మిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. అక్కడ వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామి వారిని గజవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి రాత్రి వాహనం ఆలయ మాడవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. గజ వాహనంపై శ్రీనివాసప్రభువు కనువిందు చేశారు. రాజుల పట్టాభిషేకసమయంలో గజారో హితులను చేసి ఊరేగిస్తారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టిటిడి ఈఓ అనిల్కుమార్ సింఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.



## కొల్హాపూర్ మహాలక్ష్మికి టిటిడి పట్టువస్త్రాలు

**తిరుమల,సెప్టెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొల్హాపూర్ శ్రీమహాలక్ష్మిఅమ్మకి సోమవారం మధ్యాహ్నం టిటిడి తరపున ఛైర్మన్ బిఆర్నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. బోర్డుసభ్యులు భానుప్రకాశ్రెడ్డి, దివాకర్రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,సౌరబ్ హెచ్ బోర ,శాంతారామ్తో కలసి ఆయన అమ్మవారి ఆలయం చేరుకున్నారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి పట్టువస్త్రాలు స్వీకరించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# చక్కటి సౌకర్యాల పర్యవేక్షణతో గరుడసేవ ప్రశాంతం


## అశేషసంఖ్యలో భక్తులకు సంతోష దర్శనం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దసరా సెలవులు, పెరటాసిమాసం రెండవశనివారం తరువాత ఆదివారం రాత్రి ఏడుకొండల్లో జరిగిన గరుడవాహనసేవ విజయవంతంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించింది. నెలరోజుల పక్కా ప్రణాళికలు, కార్యాచరణతో టిటిడి ఉద్యోగులు, తిరుపతి జిల్లా పోలీసుయం త్రాంగం, టిటిడి నిఘాభద్రత విభాగం సమన్వయంతో పనిచేయడంతో 3లక్షలమంది భక్తులకు గరుడవాహన వీక్షణం ప్రశాంతంగా చేయించారు. సాధారణంగా ఏడుకొండలపై 70వేలమంది భక్తులు పెరిగితేనే అటు స్వామివారి దర్శనం ఇటు వసతి సదుపాయం గగనంగా మారుతుంది. టిటిడి అధికారులు తలలుపట్టుకునే పరిస్థితి ఎదురవుతుంది. అలాంటిది ఒక్కసారిగా 3.50లక్షలమంది భక్తులు కిటకిటలాడినా చిన్నపాటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడం టిటిడి పనితీరు అభినందనీయం. ఆలయ మాఢవీధు ల్లోని గ్యాలరీల్లో ఎనిమిదినుండి పన్నెండుగంటల పాటు నిరీక్షించినా,ప్రతి భక్తునికి శ్రీవారిసేవ కులు, పోలీసులు, టిటిడి నిఘాభద్రత సిబ్బంది, ఉద్యోగులు చక్కటి సేవలందించి 14రకాల అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ,కాఫీ అందించి భక్తుల మన్ననలు అందుకున్నారు. సాధారణరోజుల్లో రోజుకు 90వేల మంది నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలకొండపై 4లక్షలమందికి సేవలుచేయడం టిటిడికి పెద్ద సమస్యకాదు, అయితే ఆదివారం, దసరా సెలవులు ,ఆపై గరుడసేవకు విచ్చేసిన అశేషభక్తులకు నిరంతరాయంగా సకల సదుపాయాలు కల్పించడం వెనుక టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, బోర్డు సభ్యులు, టిటిడి ఈఓ అనిల్కుమార్సింఘాల్, తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతిజిల్లా ఎస్పీ సుబ్బరా యుడు, సివిఎస్ఓ మురళీకృష్ణ, తమతమ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ స్వయంగా గ్యాలరీలు, మాఢవీధులు పర్యవేక్షించారు. గరుడవాహనసేవను విజయవంతం చేసి భక్తులకు సకల సేవలందించిన టిటిడి అధికా రులు,సిబ్బంది, పోలీసు,స్కౌట్స్ గైడ్స్, శ్రీవారిసేవకుల సమిష్టి పనితీరును టిటిడి ఈఓ సింఘాల్, తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బరాయుడు పత్యేకంగా అభినందించారు. ఆదివారం మధ్యా హ్నానికే 3లక్షలమంది భారీసంఖ్యలో భక్తులు తిరుమలకొండపైకి తరలిరావడం, మాఢవీధు ల్లోని గ్యాలరీల్లో దాదాపు 2.50లక్షలమంది భక్తులు వుండటం, వెలుపల మరో 50వేలు, కొండపై మరో20వేల వరకు పలుచోట్ల వేచివున్న భక్తులకు సకల సౌకర్యాలు, సేవలందిం చారు. కాగా సిఎం చంద్రబాబు టిటిడి అధికారుల పనితీరు, సేవలపై అభినందనలు తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకొన్న కర్ణాటక డి.సిఎం శివకుమార్

### స్వాగతం పలికిన హోమ్ మంత్రి అనిత, ఎంపి కేశినేని శివనాథ్



బెజవాడ కనకదుర్గమ్మ దర్శించుకునేందుకు వచ్చిన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్కు స్వాగతం పలికిన హోమ్ మంత్రి అనిత,ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ మ్మను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకు మార్ సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన ద్వారం వద్దకు విచ్చేసిన డీకే శివకుమార్ కుటుంబానికి ఆలయ అధికారులు, వేదపండితులు, రాజకీయ ప్రము ఖులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హోమ్ మంత్రి వంగల పూడి అనితతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆయనను ఆహ్వానించి, ఆలయ ప్రవేశ ద్వారం వరకు తీసుకు వెళ్లారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన శివకుమార్ దంపతులు, కుటుంబ సభ్యులు అమ్మవారిని శ్రద్ధాభక్తులతో దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి శేషవస్త్రాలు, చిత్రపటం, ప్రసాదాలను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, హోమ్ మంత్రి అనితలు డీకే శివకుమార్కు దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మాట్లాడుతూ "విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం ఎంతో పవిత్రమైనది. అమ్మవారిని దర్శించుకోవడం మా కుటుంబానికి ఒక విశేషమైన అనుభూతి. అమ్మవారి ఆశీస్సులతో రెండు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, సమాజం శాంతి, అభివృద్ధితో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే ఈ పుణ్యక్షేత్రంలో దసరా ఉత్సవాలు ఎంతో అద్భుతంగా జరుగుతున్నాయని, దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు, విఐపిలకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా ఏపీ ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసిందని డీకే శివకుమార్ కొనియాడారు.

## టీమ్ ఇండియాకు సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** టీమ్ ఇండియా ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ లో పాకిస్తాన్ పై సాధించిన విజయం అద్భుతమైద ఎపీ ముఖ్యమంత్రి చంద్రబాబు'ఎక్స్ వేదిక' ట్వీట్ చేసారు. టీమ్ ఇండియాకు చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. టీం వర్క్తో, అంకితభా వంతో స్ఫూర్తినిచ్చేలా ఆడిన టీమిండియా ఆసియా కప్ చేజిక్కించు కుందన్నారు. దేశం గర్వించదగ్గ క్షణాలని అన్నారు. ఇండియన్ క్రికెట్ చరిత్రలో ఈ గెలుపు ఓ అద్భుతమైన ఘట్టంగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

## షాట్ పుట్లో స్వర్ణం సాధించిన రూబేష్ బాబు




**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అరుంధతి కాలనీకి చెందిన పత్తిపాటి రూబేష్ బాబు ఈ నెల 27 నుండి 28 వరకు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విభాగంలో ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అట్లాంటిక్ ఛాంపియన్ షిప్ 2025 420 అండర్ జరిగిన షాట్ పుట్ 20 గేమ్స్ రాష్ట్ర స్థాయి విభాగంలో మొదటి స్థానం సంపాదించడమే కాక గోల్డ్ మెడల్ కూడా వశం చేసుకున్నారు. గతంలో కూడా 419 అండర్ 19 మరియు గోల్డ్ మెడల్ మరియు అండర్ 20 గోల్డ్ మెడల్ విజయం 2021 సంవత్సరం నుండి 2025 వరకు రాష్ట్రస్థాయిలో అన్ని గోల్డ్ మెడల్స్ ను సాధించడం జరిగినది. పత్తిపాటి రూబేష్ బాబు తల్లి వ్యవసాయ కూలి కాగా తండ్రి పత్తిపాటి దాసు ఆర్డబ్ల్యూఎస్ పంపింగ్ స్కీం నందు దినసరి కూలిగా పనిచేయుచున్నారు. షాట్ పుట్ నందు గోల్డ్ మెడల్ సాధించిన ప్రత్తిపాటి రూబేష్ బాబును అరుంధతి కాలనీవాసులు పలువురు అభినందించారు. ఇలాంటిక్రీడాకారులకు ప్రభుత్వం చేయూతను ఇస్తే ఇంకా క్రీడలలో రాణిస్తారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పోలీసుల సిబ్బందికి గ్రూప్ ఇన్సూరెన్స్



పోలీసుల బీమా నిమిత్తం రూ. 7,68,50,000 ప్రీమియం చెక్కును న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ అధికారులకు అందిస్తున్న డీజీపీ హరీష్కుమార్ గుప్తా

**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు సిబ్బందికి గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీ పునరుద్ధరణలో భాగంగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, బెంగళూరుతో సోమవారం డిజీపీ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం పోలీస్ కానిస్టేబుల్ నుండి డీజీపీ స్థాయి వరకు ప్రమాదవశాత్తూ మరణించిన వారికి వారి ర్యాంక్ ఆధారంగా రూ. 20 లక్షల నుండి రూ.45 లక్షల వరకు, హోంగార్డులకు రూ. 10 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా కల్పించడం జరుగుతుంది. అందుకు గాను రూ. 7,68,50,000 ప్రీమియం చెక్కును డీజీపీ హరీష్ కుమార్ గుప్తా న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, బెంగుళూరు వారికి అందజేశారు. ఈ నగదురహిత పాలసీ నేటి నుండి అందుబాటులోకి రానుంది. సంవత్సర కాలం పాటు ఉంటుంది. పోలీసు శాఖ కొరకు నిర్విరామంగా సేవలు అందిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్ రవిప్రకాష్ సెక్రెటరీ భద్రత హరికుమార్, రాజన్, న్యూ ఇండియా అస్యూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల నుండి రైతులకు విముక్తి

### మనీ లెండింగ్ యాక్ట్ తెచ్చిన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వడ్డీ వ్యాపారుల వేధింపుల నుంచి రైతులను రక్షించేందుకు రాష్ట్ర సర్కార్ మనీ లెండింగ్యాక్ట్ తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఈ యాక్టు 1349ను కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. పంట పెట్టుబడుల కోసం తప్పని సరి పరిస్థితుల్లో అన్నదాతతలు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుంటారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. వడ్డీ వ్యాపారులు వేస్తున్న అధిక వడ్డీభారంతో రైతుల అప్పులు పెరిగిపోతున్నాయని, దీంతో అసలు, వడ్డీ కలిపి చెల్లించలేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని గతంలో రాష్ట్ర రైతు కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దీంతో వాటిని తీర్చలేని అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు తెలిపింది. రైతు కమిషన్ నివేదికలోని పలు అంశాలను పరిగణనలోనికి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం మనీలెండింగ్ యాక్ట్ అమలు కఠినంగా చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది.

## హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడుతున్న షర్మిల

### ఎపి బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



**విజయవాడ,సెప్టెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారంమీడియాతో మాట్లాడారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధు లు ఎలాంటి దుర్విని యోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మికస ంస్థల నిర్మాణం, ధూప దీప నైవేద్యం కోసం ఉపయో గించుకుం టున్నారని మాధవ్ వెల్లడించారు.

## రెండునెలల్లో అందుబాటులోకి టెర్మినల్ భవనం

### దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో ఉడాన్ యాత్రికేఫేలు : కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు



యాత్రికేఫ్ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, యంపి కేశినేని చిన్ని

**గన్నవరం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం లో నిర్మిస్తున్న టెర్మినల్ భవన నిర్మాణం మరో రెండు నెలల్లో పూర్తిచేసుకుని ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుందని కేంద్రపౌరవిమానయాన మంత్రి కె.రామ్మో హన్నాయుడు తెలిపారు. విమానప్రయాణి కులకు తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందించే ఉడాన్ యాత్రికేఫేను సోమవారం ఉదయం విజయవాడ(గన్నవరం) విమానాశ్ర యంలో మంత్రి ప్రారంభించి మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా నిర్మాణం జరుగుతున్న టెర్మినల్ భవనం నిర్మాణ పనులను వేగవతం చేసామని మరో రెండునెలల్లో పనులన్ని పూర్తవుతాయన్న నమ్మకాన్ని వ్యక్తంచేసారు. పది సంవత్సరాల క్రితం దేశంలో 74 విమానాశ్రయాలు ఉండగా దేశంలోని నగరాలకు ఎయిర్ కనెక్టివిటి పెంచాలని కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల ప్రస్తుతం విమానాశ్రయాలు సంఖ్య 160కి చేరిందన్నారు. విమాన యానాన్ని సామాన్య ప్రజల ప్రయాణ సాధనంగా మార్చేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఉడాన్ యాత్రికేఫేలను దేశంలోని ప్రధాన విమానాశ్రయాలన్నిటిలోనూ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు చెప్పారు. యంపి కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడ విమానాశ్రయం నుండి త్వరలో వారణాసి, అహ్మదాబాద్, కొచ్చిన్, పూణే తదితర నగరాలకు విమానసర్వీసులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఏఐ సభ్యులు డాక్టర్ హెచ్.శ్రీనివాస్, డాక్టర్ శరద్కుమార్ పాల్గొన్నారు.

**WARORA-KURNOOL TRANSMISSION LIMITED**
Warangal New S/s, Zaffergadh Mandal, Jangaon, Telangana- 506 252.
(Tel: +911204247182), CIN: U40300GJ2015PLC156122
**NOTICE FOR EXTENSION**
Warora-Kurnool Transmission Limited invites bids against enquiry no. **MDF/OPGW/25-26/0925** for the following package: **"Appointment of an agent to monetize dark fiber in the Optical Ground Wire infrastructure under a unified initiative"**
The due date for submission has been extended from 30.09.2025, 11.00 Hrs. to 15.10.2025, 11.00 Hrs. Bidders are advised to visit the Tenders section of www.zrc-in.com regularly for updates, addenda, or corrigenda. No separate notification shall be issued in this regard. The bid documents will be made available to interested bidders via e-mail- tenders@zrc-in.com.

బి1/103/2025 డి.29-09-2025

**ఫారం నెం: VI (ఎ)**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

(2013, భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (19) సబ్ రూల్ (1) ననుసరించి)

**ప్రాధమిక ప్రకటన**

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, రామన్నపాలెం గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా **పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద కూనవరం మండలం, వాల్ ఫోర్డ్ పేట గ్రామం లోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి భూమిని కేటాయించు నిమిత్తము** భూమి అవసరమైనట్లు శ్రీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు ఆర్ అండ్ ఆర్ ఆఫీసర్ , చింతూరు ,అల్లూరి సీతారామరాజు జిల్లా వారు భావించినందున 2013, భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11 వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యా వరణ ప్రభావం మదింపు (ఇఐఏ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది.25.10.2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43 (1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపన కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10.05.2020వ తేదీన జారీ చేసిన జి. ఓ.యం.యస్. నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వ బడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్-I, చింతూరు , వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్-I, చింతూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ -15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలెక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూల్**

జిల్లా:ఏలూరు మండలం : జీలుగుమిల్లి గ్రామం : రామన్నపాలెం

| వరుస సంఖ్య | సర్వే నంబరు | భూమి తరగతి | మొత్తం విస్తీర్ణం | భూసేకరణ విస్తీర్ణం | రైతు పేరు(తండ్రి/భర్త పేరు) | హద్దులు: తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | చెట్లు, నిర్మాణాలు మొదలైనవి ఏమైనా ఉంటే వాటి వివరాలు. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 26-1C | జి.డి | 4.38 | 4.38 | చల్లాతి సావిత్రి భర్త వెంకటేశ్వరరావు | 26-1B | 27 | 23 | 26-1D | పామాయిల్ ,బోర్-1 |
| Total | | | 4.38 | 4.38 | | | | | | |

ఓ.చంద్రశేఖర్
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు
చింతూరు యూనిట్-1
చింతూరు

సం/- యస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

వార్త

అభ్యుదయాన్ని సాధించాలి అంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. కొత్త చరిత్రను సృష్టించాలి.

- మహాత్మా గాంధీ

# చేతికందినా నోటికందలేదు!

జి.ఎస్.టి 2.0తో అద్భుతాలు సృష్టించాల నుకున్న కేంద్ర ప్రభుత్వ వ్యూహానికి ఆదిలోనే హంసపాదు పడింది. కేవలం 5 శాతం, 18 శాతంగా రెండేరెండు శ్లాబ్‌లలో జనరల్ సేల్స్ టాక్స్ పద్ధతి నిజంగానే అటు వ్యాపారస్తులకు కానీ వినియో గదారులకు వీలైన సహేతుక విధానం. గతంలో ఎన్నోరకాల పన్నులతో సుంకాలతో విసిగి వేసారిన వినిమయదారులు ఈసారి జిఎస్‌టి నూతన విధానంతో కాస్త తేలికపడ్డారనే చెప్పాలి. దీపావళి నుంచి జిఎస్‌టి శ్లాబులతో వస్తున్నట్లు ప్రకటించి ఆఘమేఘాల మీద అమల్లోకి తెచ్చేసరికి, దానిని పర్యవేక్షించే యంత్రాంగం సిద్ధంగా లేకపోవడంతో జిఎస్‌టి సౌకర్యాలు ప్రజలకు పూర్తిస్థాయి లో అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వ ప్రయత్నాల లోపం వలన కేంద్రం ఆశించిన మేరకు జిఎస్‌టి 2.0 అక్కరకు రాలేదనే చెప్పాలి. చాలా నిత్యావసర వస్తువుల దుకాణాల్లో పాత సరుకుల చెలామణీ కాకుండా కొత్త సరుకులు తెప్పించుకోలేం కదా. పాత సరుకులకు పాత పన్నులు చెల్లించే తెచ్చాం కనుక పాత రేట్లకే ఇవ్వగల మని తగ్గింపులేమీ ఉండవని 'నో' చెప్పేస్తున్నారు. హతాశులై తిరిగిరావడం వినియోగదారుల వంతయ్యింది. తదుపరితరం వస్తుసేవల పన్నుల సంస్కరణలతో ఇప్ప టికిప్పుడు వినియోగదారులకు చౌకధరలకు సరకులు అందుతాయని, దాంతో వారు సంతుష్టులౌతారని ప్రధాని మోడీ అంచనా. కానీ క్షేత్రీయంగా చూస్తే అలాంటి ఆచూకీ ఏదీ కనబడడం లేదు. వాహనాలు, బైకులకు అయితే అవి లెక్కించుకునేందుకు అతి తేలికే కనుక వాటి మీద గతంలో వాహనం ఒక్కింటి అదనంగా చెల్లించిన జిఎస్‌టి భాగాన్ని తిరిగి డీలర్లకు జమ చేసే ఆలోచనా విధానంపై ఒప్పందం ఉన్నందున వాహనాలు, బైకుల మీద పెద్ద మొత్తంలోనే రాయితీ లభించింది. తక్కువ ధరకే వాహనాలు లభిస్తున్నాయి. తాజాగా ఈ కామర్స్ షాపుల్లో జిఎస్టీ తగ్గించి విక్రయాలు చేస్తున్నందున 25శాతం అమ్మకాలు పెరిగాయి. తక్కువ ధరకే వాహనాలు లభిస్తున్నాయి. కిరాణా సరుకుల విషయంలో ఎలాంటి 'చౌక' పాలు కనపడలేదు. దాంతో ప్రజలు జిఎస్టీ తగ్గింపు సౌకర్యం అందిపుచ్చుకోలేకపోయారు. జిఎస్‌టి పొదుపు ఉత్సవాలు సంతోష సంబరాలు పేరిట తగ్గింపుల నజ రానా కేవలం కార్లకే పరిమితమయ్యాయి. కిరాణా తది తర షాపులపై రూ.12లక్షల దాకా వచ్చే ఆదాయంపై పన్నులు మినహాయించినందున జిఎస్‌టికి సంస్కరణలు ప్రతి దుకాణాదారునికి లాభించాయని ప్రధాని మోడీ స్పష్టించారు. 2017లో ప్రారంభించిన జిఎస్‌టి సంస్కరణలతో ఒకే దేశం, ఒకే పన్ను పేరిట పన్నులను పునర్వి భజన చేశామని చెప్పారు. గతంలో రకరకాల పన్నులు సుంకాల వల్ల వ్యాపారులకు వినియోగదారులకు పన్నుల భారం పడేది. ఈ రీత్యా ప్రస్తుతం 2శ్లాబులే ఉంచారు. పన్నుల విధానం మీద ఏర్పడుతున్న అవరోధాలను తొలగించుకున్నారు. పన్ను సంస్కరణలతో సూక్ష్మ, చిన్నమధ్య తరహా పరిశ్రమలు సైతం ప్రయోజనం పొందుతాయి. వస్తూత్పత్తి మనమే చేసుకుంటాం కనుక జిఎస్‌టి సంస్కరణలు బాగా వినియోగపడడంతో లబ్ధి చేకూరుతుంది. గతంలో 12 శాతం పన్నుశ్లాబ్‌లగా ఉన్న 99శాతం వస్తువులను 5 శాతం పన్ను శ్లాబులోకి మార్చినట్లు తెలిపారు. ఫలితంగా ఆయా వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయనిప్రధాని దేశ ప్రజలందరికీ నచ్చచెప్పారు. క్షేత్రస్థాయిలో జిఎస్టీ అమలు చూసినప్పుడు కొత్తస్టాకు, పాత స్టాకు, పాత ధర, కొత్త ధర, పాత పన్ను, కొత్త పన్నులు. అనే అంశాలు వినియోగదారుని గందరగోళపరిచాయి. జిఎస్టీ రెండో అంకంతో రెండే శ్లాబుల పన్నుల విధానం స్వాగతించదగినవే. అధిక పన్ను రేటు శ్లాబ్‌లోకి చాలా వస్తువులే వెళ్లాయి. ఇలా తగ్గిన పన్నుభారం వినిమయదారునికి ఉద్దీపనగానేభావించాలి. ఎన్నో ప్రధానమైన వినియోగ వస్తువులు తక్కువ పన్ను విధానంలోకి మారడం వలన ఆయా ప్రభుత్వాలకి రాబడి తగ్గిపోయింది. ఆ రాబడిలోటును కేంద్ర ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమై నందున రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంస్కరణలకు అంగీకరించాయి. పెట్రోలు, విద్యుత్ వంటివి జిఎస్టీ పరిధిలోకి రాలేదు. దీని వలన ఏ వర్గాల నుంచీ ఎలాంటి ఆందోళనలు లేకున్నాహడావుడిగా ప్రవేశ పెట్టిన జిఎస్టీ విధానం ఇప్పుడిప్పుడే ప్రజలకుఅందుబాటులోకి వస్తోంది. చేనేతను జిఎస్‌టి తగ్గింపులోకి తీసుకురాకపోవడం వల్ల ఆయావర్గాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇవన్నీ ఇలా ఉండగా అమలు చేస్తున్నట్లు ప్రకటించి, తక్షణ సౌకర్యం పొందగలరని ఆశపెట్టిన అంశాలకు సంబంధించి వినియోగదారులు అసంతృప్తిగా ఉన్నారు. వ్యాపారుల అధిక లాభాలను నియంత్రణ చేసే అధికార యంత్రాంగం కదలిరాకపోవడంతో పాత స్టాకు న్నంత వరకు పాత ధరకేనన్న భావనతో వ్యాపారం సాగిస్తున్నారు. అమలులో కాస్త అటు ఇటూగా ఉన్నాసంక్షేమ బాటలకు అడుగులు పడడం మంచిదే. ఒకపక్క జిఎస్‌టి పొదుపు ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. ఈ సెప్టెంబరు 22 నుంచి కొన్ని వస్తువులకు మాత్రం 'ఆదా' ధరలకే లభిస్తున్నాయి. నిత్యావసర వస్తువులు సరుకుల ధరల విషయంలో వ్యాపారులెవరైనా అధికంగావసూలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని అధికారులు హడావుడి చేయడమే తప్ప ప్రత్యేకించి చెక్ చేస్తున్న సందర్భాలేవీ కనపడటం లేదు. దీనికితోడు అక్టోబరు 16న ప్రధాని మోడీ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు తెలుగు రాష్ట్రాలలో జిఎస్టీ సంస్కరణోద్యమాన్ని ముందుకు తీసు కెళ్లేందుకు ఆయా ప్రాంతాల్లో పర్యటించడడం ఉత్సాహం కలిగించే విషయం.

సువాసన వెదజల్లే అత్తరులు, తళతళ మెరిసే అలంకారాలు, సంపదలు వీటన్నిటి కన్నా ఉత్తమ సంస్కారమే మంచి సంపద, మంచి అలంకారం.



అరిస్టాటిల్

పనిచేసే తత్వమూ, పని పట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.



హెన్రీఫోర్ట్

# ప్రజావాక్కు



### సినిమా టిక్కెట్ ధరలు తగ్గించాలి

ఇటీవలి కాలంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కొత్త సినిమాలు విడుదలైన తొలి మూడు రోజుల పాటు టికెట్ ధరలనుపెంచడం ఒకప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఈవిధానం నిర్మాతలకు లాభదాయకమై ఉంటే, సామాన్య ప్రేక్షకులపై తీవ్రమైన భారాన్ని మోపుతోంది. నేటి తరం పెద్ద బడ్జెట్ సినిమాల నిర్మాణ వ్యయం భారీగా పెరగడంతో, తొలి వారాంతంలో అధిక ధరలు వసూలు చేసి పెట్టుబడి త్వరగా తిరిగిపొందాలని నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. అధిక టికెట్ ధరల వలన తొలి రోజు కలెక్షన్లు భారీగా నమోదై, సినిమా బ్లాక్‌బస్టర్‌గా ప్రచారం పొందుతుంది. సాధారణ మధ్యతరగతి కుటుంబం నాలుగు టికెట్లు కొనుగోలుచేయాలంటే, అధిక ధరలు భారంగా మారతాయి. ఫలితంగా వారు సినిమా చూడకపోవచ్చు లేదా ఓటీటీ విడుదల కోసం వేచి చూడవచ్చు. ఈ పరిస్థితి థియేటర్ యజమానులకు కూడా కష్టాలు తెస్తోంది

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### మండుతున్న లద్దాక్

లద్దాక్ తన అస్తిత్వంనిలుపుకోవడం కోసం మండుతోంది. తన వనరులపైన తన ఆధిపత్యం నిలుపుకోవడం కోసం మండుతోంది. తెలంగాణ ఏమో ఇతరుల ఆధిపత్యంకు వ్యతిరేకంగా కొట్లాడితే లద్దాక్ ఏమో తన స్వేచ్ఛ కోసం పోరాడుతుంది. కేంద్రం చేతిలో బంధి కావడం ఇష్టం లేక కొట్లాడుతోంది స్వేచ్ఛ వాయువులు పిల్చిన ఆ నెలలోకి అభివృద్ధి పేరుతో ఆధిపత్య ధోరణులు రాకూడదని పోరాడుతోంది. అభివృద్ధి సమ్మిళితంగా ఉండాలి అని ప్రాథమిక రంగం కేంద్రంగా అభివృద్ధి ఉండాలి.

- భారత అవినాష్, జనగామ

### గ్రామీణ వైద్యులకు శిక్షణ అవసరం

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు ప్రథమ చికిత్స చేస్తున్న ఆర్ఎంపి పిఎంపీల గ్రామీణ వైద్యులకు తెలంగాణ ప్రభుత్వం శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తించాలి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్ఎంపి పిఎంపీలకు శిక్షణ తరగతులను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీచేసి తరగతులు సైతం ప్రారంభించారు. కోర్టువివాదాల కారణంగా ఆగిపోయింది.

- ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా

### క్రమశిక్షణ పాటించాలి

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ప్రకృతి ప్రకోపాన్ని నిరోధించడం అసాధ్యం. కాని మానవ తప్పిదాలను తప్పించుకోవచ్చు. అయితే ప్రజలలో క్రమశిక్షణలోపిస్తే అదిప్రమాదాలకు, విషాదాలకు దారి తీస్తుంది. ఈలోపాలవల్ల ఎన్నో ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయి. కన్నవారికి కన్నీళ్లు మిగులుస్తున్నాయి. ఈ నెల 27న తమిళ సూపర్ స్టార్, తమిళ వెట్రి కజగమ్ అనే నూతన పార్టీని ప్రారంభించిన విజయ్ జోసెఫ్ తమిళనాడు లోని కరూర్‌లో తనమెగా మీటింగ్ పెట్టిన సందర్భంలో వేలకు పైగా అభిమానులు గుమ్మిగూడారు. ఒకపద్ధతి ప్రకారం పాటించవలసిన క్రమశిక్షణ లోపం ద్వారా తొక్కిసలాట జరిగి ఇప్పటికీ 39 మంది మరణించగా మరో50మందికి పైగా గాయపడి ఆసుపత్రి పాలయ్యారు. పరిహారాలు ఇస్తారు. పోయిన ప్రాణాలను తిరిగి తీసుకురాలేరెవరు. ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాగాన్ని బాధ్యతను పాటించని ప్రజలు మాత్రమే తిట్టి పోస్తారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### బతుకమ్మ పాటలనే పాడుకుందాం

ప్రకృతిలోని పూలను బతుకమ్మగా పేర్చి భక్తితో గౌరమ్మను కొలుసుకుంటూ చారిత్రాత్మక కథలను తీరొక్క పాటలుగా అల్లి గుండ్రంగా బతుకమ్మ సుట్టూ అమ్మలక్కలు సేరి సప్పట్లు కొడుతూ ఆడే ఆట బతుకమ్మ ఆట.. గిప్పుడేమో బతుకమ్మ కాడా పొంతనలేని గేయాలేట్టి..మన ఆచార సాంప్రదాయాలను మంటగలుపుతున్నారు. ఈ బతుకమ్మ పాటల్లో ఎంతో అంత రార్థం దాగి ఉందనే విషయాన్ని తెల్వకపాయే. ఎన్నో ఒడిదుడుకులతో సాగిన కుటుంబం మానవీయ విలువలతో దాగి ఉండేటి పాటలు ఒగ్గేసి ఇష్టం అచ్చినట్లు సౌండ్ బాక్స్‌ల్లో పాటలు పెట్టి ఎగురుతున్నారు. ఇకనైనా బతుకమ్మ పాటలను పాడుకొని ఆడుకుందాం మానవ బంధాలను పెంచుకుందాం.

-కాల్వ నిఖిత, సిద్ధిపేట

### జనావాసాలకు దూరంగా మద్యం షాపులు

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చేజనం ఆమార్గం గుండా వస్తారు. మద్యం సేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరుల తో ఘర్షణలు శృతిమించి కొట్టుకుంటూ ఆ దృశ్యం భయం కలుగుతున్నది. ఇకపై కొత్త షాప్ లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

-బొల్లోజు మేఘనాధ్, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 'ప్రాథమిక విద్య'కు గాంధీజీ పరిష్కారాలే శరణ్యం

*గాంధీజీ ప్రతిపాదించిన విద్యా విధానాన్ని స్వాతంత్ర్యం సమపార్జనంతరం అమలుపరిస్తే ఏనాడో మన దేశం సంపూర్ణ అక్షరాస్యత సాధించి అభివృద్ధి చెందిన దేశాల సరసననిలిచేది. విద్యార్థుల్లో విలువలు అభివృద్ధి చెంది నేటి విషసంస్కృతి విస్తరించేది కాదు. పని విద్య అమలుపరచడం ద్వారా పిల్లలకు పనిపట్ల గౌరవం సమకూరేది. నిరుద్యోగ నిర్మూలనకు తోడ్పడేది చదువుతో పూర్తిప్రయోజనం పొందేవారు 'మాతృ భాషలోనే ప్రాథమిక విద్యా బోధన' అని నిర్దుష్టంగా సిఫారసు చేసినందున కొనసాగుతున్న వివాదానికి ఏనాడో పరి ష్కారం చేకూరేది. స్వాతంత్ర్యానంతరం ప్రాథమిక విద్యారంగ ప్రాముఖ్యత గుర్తించి ఎన్నో కమిషన్లు కమిటీలు వేసినా మరెన్నో సిఫార్సులు చేసిన మౌలిక సమస్యలు నేటికీ అపరిష్కృతంగానే ఉన్నవి.*



కొల్లు మధుసూదన రావు

స్వాతంత్ర్యం సముపార్జించుకొని 78 సంవత్సరాలు గడిచినా బ్రిటిష్ వారు రూపొందించిన విద్యా విధానమే నేటికి కొనసాగుతున్నది. విద్యారంగానికి మూలమైనది ప్రాథమిక వ్యవస్థ. అది పటిష్టవంతంగా ఉన్నప్పుడే యావత్ విద్యారంగం ఆదర్శవంతంగా, అభ్యుదయకరంగా ఉంటుంది. కానీ ప్రధానమైన సమస్యలు నేటికీ కొనసాగడం విచారకరం. బ్రిటిష్ విద్యా విధానానికి ప్రత్యామ్నాయంగా మహాత్మా గాంధీజీ 1937లో బేసిక్ ఎడ్యుకేషన్ 'నయీ తాలీమ్' అనే నూతన విద్యావిధానాన్ని ప్రతిపాదించారు. ఈ వ్యవస్థను ప్రత్యక్షంగా అమలుచేయని కారణాన ప్రాథమిక విద్యా రంగంలో అతి మౌలికమైన, ప్రధానమైన సమస్యలు నేటికీ కొనసాగడం అత్యంత దురదృష్టకరం. భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో 6 నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ, ప్రాథమిక హక్కు అందించాల్సిన బాధ్యత రాజ్యంపై ఉందని పేర్కొనినా, ఉచిత నిర్బంధ విద్యాహక్కుకు బాలల హక్కు చట్టం 2009లో 35 ఆఫ్ 2009 రూపొందించినా అమలులో ఘోరంగా విఫలమయ్యాం. భారతదేశ అక్షరాస్యత రేటు 2023-24లో 80.9 మాత్రమే, ఇంకా మనదేశంలో 19.1 నిరక్షరాస్యులుగానే కొనసాగుతున్నారు. సాక్షర భారతం సాకారం చేసుకోలేకపోయాం. మనకన్నా అతి చిన్న వెనుకబడిన దేశాలు అండోర, గ్రీన్ లాండ్, నార్వే, లక్సెంబర్గ్, నార్త్ కొరియా, యుక్రైన్, యుజిబికిస్థాన్ మొదలగునవి సంపూర్ణ అక్షరాస్యత సాధించడమైనది. మన దేశంలో చదువుకున్నందువల్ల పూర్తి ప్రయోజనం కలగడం లేదని, బతుకు తెరువు చూపడం లేదని. జీవనోపాధికి తోడ్పడడం లేదని, నిత్య జీవితానికి ఉపయోగపడడం లేదనే భావనతో పిల్లలు వివిధ దశలలో చదువుకు స్వస్తి చెప్పి నిరుద్యోగులుగానే కాదు నిష్ప్రయోజకులుగా సమాజానికి భారంగా రూపొందుతున్నారు. మానవ జీవితం అత్యంత ఉన్నతమైనది, ఉద్దేశపూర్వకమైనది. భారతీయ సంస్కృతి సామాజిక నిబంధనలతో కూడిన వేల సంవత్సరాల ఆచారాలు, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాల సమ్మేళనం. ఇది జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పెరిగిన ప్రాంతం, ఎదిగిన వాతావరణంలో అలవడుతుంది. ఒక వ్యక్తి భావనతో కూడి విలువల ప్రాధాన్యత వ్యక్తమవుతుంది. వారి ప్రవర్తన సంబంధాలు పెంపొందించి జీవితంలో ఉపయోగపడతాయి. విద్యార్థులకు అలవడాల్సిన విలువలు సత్యము, సత్ప్రవర్తన, శాంతి, ప్రేమ, అహింస, నిజాయితీ, సమైక్యత, సహకారం, క్రమశిక్షణ, సృజనాత్మకత, సేవా దృక్పథం మొదలగునవి. బాల్యంలోనే విలువలు అంకురిస్తాయి. తల్లిదండ్రులు సహాయకుల్ని చూసి, విని తెలుసుకొని ఎదుగుతాయి. ప్రస్తుతం విష సంస్కృతి విస్తరిస్తోంది. పిల్లలు నైతిక విలువలు కోల్పోయి విద్వేషాలు, వివక్షతలతో, క్రమశిక్షణరాహిత్యం, అవినీతి అక్రమాలు, అసత్యానికి అలవాటు పడి నీతీ బాహ్య చర్యలకు పాల్పడుతున్నారు, నేరస్తులుగా మారుతున్నారు. అత్యధిక తల్లిదండ్రులకు ఒకే సంతానంతో అల్లారుముద్దుగా పెంచుతున్నారు. పిల్లల కోరికలుఎటువంటివైనా తీర్చుతున్నారు. ఇప్పుడు పిల్లల ప్రపంచాన్ని ట్యాబ్ లు టి.విలు ఆక్రమిస్తున్నాయి. ఆన్లైన్‌కు అడిక్ట్ అవుతున్నారు. స్మార్ట్‌ఫోన్లు, పోర్న్ సైట్లల అశ్లీలాన్ని చూసి పిల్లల మనసులో విషం నింపుకొని, రేప్‌లు, హత్యలు దొంగతనాలకు, బ్యాంకు దోపిడీలలో పాల్గొంటూ పిల్లలు నేరస్తులుగా రూపొందుతున్నారు. పిల్లలకు సంస్కృతి, నైతిక విలువలు ఇప్పుడు పాఠశాలలోనే ప్రారంభించాల్సి వస్తుంది. దీనికి



తల్లిదండ్రులు సహకారం అందించాలి. నైతిక విలువలు పెంపు జరగాల్సింది పాఠశాలలోనే, బోధించాల్సింది ఉపాధ్యాయులు. విలువలు అంటే వ్యక్తికి ప్రయోజనం కలిగించేలా ఇతరులకు హాని కలగకుండా ఉండాలి. గాంధీజీ ప్రతిపాదించిన ఆదర్శ, ఆచరణాత్మక విద్యప్రబోధనలు, నిర్బంధ సార్వత్రిక విద్య, మాతృభాషలోనే ప్రాథమిక విద్య, అక్షరాస్యత మాత్రమే కాదు స్వావలంబన, విద్య విలువల్ని పెంపొందించాలి, విద్య ద్వారా బాధ్యత గల పౌరునిగా పిల్లల్ని రూపొందించాలి, పిల్లల శారీరక, మానసిక ఆత్మవిశ్వాసం అభివృద్ధికి తోడ్పడాలి. పని, విద్యా ద్వారా ఉత్పాదిక కార్యక్రమంలో పని అనుభవం చేకూర్చి భావి జీవితానికి తోడ్పడాలి. విద్యా స్వావలంబనకు అవకాశం కల్పించి స్వతంత్రంగాను జీవనభృతి సాధించేలా ఉండాలి. మన విద్యా విధానంలో గాంధీజీ ప్రతిపాదించిన విధానాలు ప్రత్యక్షంగా అమలు చేయలేదు కానీ భారతీయ విద్యా రంగంలో అమలుపర్చిన విధానం పద్ధతులను గణనీయంగా ప్రభావితం చేశాయి. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు సర్వశిక్ష అభియాన్, సమగ్ర శిక్షఅభియాన్, బాలల హక్కుచట్టం 2009 మొదలగు కార్యక్రమాలు చేపట్టినా సంపూర్ణంగా సాధించకుండానే నిలిపివేశారు. భారత స్వాతంత్ర్యం కఠినమైన ప్రస్థానంలో ఉంది. సమాజంలో అన్ని విలువలు అణగారిపోతున్నవి గతంలో పాఠశాలల్లో మోరల్ పిరియడ్లు వారానికి ఒకటి రెండు ఉండేవి. వాటిలో నీతి కథలు చెప్పేవారు. పాఠ్యాంశాలల్లో సుమతి, వేమన మొదలగు నీతిశతకాల పద్యాలు బోధించేవారు వాటి ద్వారా నీతి బోధన జరిగేది భావి పౌరుల్ని ఉత్తమ విలువలతో రూపొందించాలి. రోజురోజుకి విలువలు దిగజారుతున్న తరుణంలోఉపాధ్యాయులు క్రియాశీల పాత్ర వహించాలి. నైతిక విలువలను పిల్లలు నీతి కథలు ద్వారానేర్చుకుంటారని టొరంటో విశ్వవిద్యాలయం పరిశోధనలో వెల్లడించడమైనది. మన దేశ నైతికసంపద పంచ తంత్రం 50 భాషలకు అనువదించబడింది. వీటిద్వారా సంస్కారమంతమైనసంపద, సంస్కృతి పలు దేశాల్లో ప్రాచుర్యంపొంది, సంరక్షణకు ఇది తోడ్పడుతుంది. వీటిని మన పాఠ్యాంశాల్లో చేర్చాలి. పాఠశాల స్థాయిలో నీతి బోధనకు ప్రతిరోజు ఒక పీరియడ్ కేటాయించాలి. నూతన సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన కొత్త ఆవిష్కరణలు, నైపుణ్యాలు విధానాలను విద్యారంగంలో కూడా వినియోగించుకోవాలి. స్మార్ట్‌ఫోన్, డిజిటల్ టి.వి, కృత్రిమ మేధ, ప్రోగ్రామింగ్ మొదలగునవి సద్వినియోగం చేసుకుంటే సౌలభ్యం, సౌకర్యం, సౌగమ్యం, సౌముఖ్యం పరిజ్ఞానం మొదలగునవి సమకూరుతాయి. కానీ పిల్లలు సెల్‌ఫోన్, టి.వి. మొదలగు వాటిని దుర్వినియోగం చేయడంతో దుష్ప్రవర్తన, హింస, క్రమశిక్షణారాహిత్యం, చెడు విలువలు, దురాశ, దుర్మార్గానికి, దొంగతనానికి, హత్యలకు పాల్పడం జరుగుతుంది. పిల్లలు సెల్‌ఫోన్లు, ట్యాబ్లు వినియోగించకుండా కాపాడాలి లేదా పర్యవేక్షణలో వినియోగించేలా చూడాలి. దీనికి తల్లిదండ్రుల సహకారం స్వీకరించాలి. గాంధీజీ ప్రతిపాదిం చిన పని విద్యను ప్రత్యక్షంగా అమలు చేయకపోయినా కేంద్ర ప్రభుత్వం నియమించిన వివిధ కమీషన్లు, కమిటీలు కొఠారి కమిషన్ (6466) ఈశ్వరీ బాబు పటేల్ కమిటీ (1977) మాల్కం ఆదిశేషయ్య కమిటీ (1977) వి.ఆర్.రెడ్డి కమిటీ (1980) పని విద్యకు ప్రాముఖ్యత కల్పించాలని, పాఠ్యాంశాల్లో భాగంగా ఉండాలని, వారానికి 6 గంటలు కేటాయించాలని సిఫార్సు చేసినా, సిఫార్సులు కాగితాలతో పరిమితం అయ్యాయి కానీ అమలుకు నోచుకోలేదు. గాంధీజీ ప్రతిపాదించిన విద్యావిధానాన్ని స్వాతంత్ర్యం సమపార్జనంతరం అమలుపరిస్తే ఏనాడో మన దేశంసంపూర్ణ అక్షరాస్యత సాధించి అభివృద్ధి చెందిన దేశాల సరసననిలిచేది. విద్యార్థుల్లో విలువలు అభివృద్ధి చెంది నేటి విషసంస్కృతి విస్తరించేది కాదు. పని విద్య అమలుపరచడం ద్వారా పిల్లలకు పనిపట్ల గౌరవం సమకూరేది. నిరుద్యోగ నిర్మూలనకు తోడ్పడేది చదువుతో పూర్తిప్రయోజనం పొందేవారు "మాతృ భాషలోనే ప్రాథమిక విద్యా బోధన' అని నిర్దుష్టంగా సిఫా రసు చేసినందున కొనసాగుతున్న వివాదానికి ఏనాడో పరి ష్కారం చేకూరేది. స్వాతంత్ర్యానంతరం ప్రాథమిక విద్యారంగ ప్రాముఖ్యత గుర్తించి ఎన్నో కమిషన్లు కమిటీలు వేసినా మరెన్నో సిఫార్సులు చేసిన మౌలిక సమస్యలు నేటికీ అపరిష్కృతంగానే ఉన్నవి. గాంధీజీ ప్రతిపాదించిన విద్యా విధానం నిర్దిష్టంగా, నిర్మాణాత్మకంగా అమలు పరిస్తే మౌలిక సమస్యలల్ని పరిష్కృతమై అత్యంత కీలకమైన ప్రాథమిక విద్యారంగం సమాజ సంరక్షణకు అభివృద్ధికి తోడ్పడి భాసిల్లే అవకాశం సమకూరుతుంది. ●

# రీసర్వే పారదర్శకం కావాలి

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూముల రీ సర్వే ప్రారంభించి ఐదేళ్లకు పైగా అవుతున్నా ఇంకా పూర్తిస్థాయిలో ఫలితాలు ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం ఒక ముఖ్య సమస్యగా కనిపిస్తోంది. ఈ కార్యక్రమం ప్రభుత్వ ఉద్దేశ్యం ప్రకారం సాగి ఉంటే, భూముల యజమానులు ఆన్‌లైన్‌లో సులభంగా తమ రికార్డులు పొందగలిగేవారు. కానీ వాస్తవ పరిస్థితి ఏమిటంటే, చాలా మంది రైతులు ఇంకా ప్రతిసారి పంట రుణం రీన్యువల్ చేయాలంటే లేదా భూమి లావాదేవీలు జరపాలంటే తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాలలో రీ సర్వే పూర్తయ్యాక అధికారులు రైతులకు రసీదులు ఇచ్చి, ఏమైనా అభ్యంతరాలు ఉంటే నిర్దిష్ట సమయంలో రాతపూర్వకంగా తెలియచేయాలి. చాలా గ్రామాల్లో రైతులు ఎటువంటి అభ్యంతరాలు తెలపలేదు. అంటే రికా ర్డులు పూర్తిస్థాయిలో ఖరారయ్యాయి. అయితే ఈ రికార్డులు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడం వల్ల ప్రజలకు ఉపయోగం తక్కువగానే మిగిలింది. ప్రస్తుత పరిస్థితిలో ఒక రైతుపంట రుణం రీన్యువల్ చేసుకోవాలంటే తహసీల్దార్ దగ్గరికి వెళ్లి రాతపూర్వకంగా వన్ బి పొందాలి. ఇది ఒక విధంగా ప్రభుత్వ డిజిటలైజేషన్ ఉద్దేశ్యానికి విరుద్ధం. ముందుగా ప్రజలు మీ సేవ లేదా మీభూమి ద్వారా సులభంగా రికార్డులు పొందగలిగారు. ఇప్పుడు రీ సర్వే పూర్తయ్యాక కొత్త రికార్డులు సరిగా అప్‌డేట్ కానందువల్ల ఆ సౌలభ్యం లేకుండాపోయింది. భూమి యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్లో ముఖ్యమైనది సమయం, డబ్బు వృథాకావడం. ప్రతిసారి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లడం రైతులపై అదనపు భారమవుతోంది. ఇది గ్రామీణ ప్రజానీకానికి పెద్ద సమస్యగా మారింది. పంట పనులు చూసుకోవడమో, ఇతర కూలి పనుల కోసం వెళ్ళడమో చేయాల్సిన రైతులు ఇలా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం అనవసరమైన ఇబ్బంది. రీ సర్వే అనేది చాలా ముఖ్యమైన సంస్కరణ. దశాబ్దాలుగా కొనసాగుతున్న భూముల వివాదాలు, అశుద్ధ రికార్డులు, పక్కా హద్దులు లేని సమస్యలు తొలగించడానికి ఇది గొప్ప ప్రయత్నం. ప్రజలకు ఖచ్చితమైన హక్కుపత్రాలు ఇవ్వ



డం, భూమి వివాదాలను తగ్గించడం ఈకార్యక్రమంప్రధాన లక్ష్యం. కానీ పూర్తి చేసిన రికార్డులను తక్షణమే ఆన్‌లైన్‌లో ఉంచకపోతే ఈ ప్రయోజనం రైతులకు చేరదు. ప్రజల అంచనాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఒకసారి రీ సర్వే పూర్తయ్యాక ఎలాంటి అభ్యంతరాలు లేవంటే, ఆ రికార్డులు వెంటనే అందుబాటులో ఉండాలి. రైతులు తాము యజమానులమని నిరూపించుకోవడానికి మళ్లీ మళ్లీ అధికారులను సంప్రదించాల్సిన అవసరం ఉండకూడదు. ఇది మాత్రమే కాకుండా, కొత్తగా భూములు అమ్ముకోవాలనుకున్నా లేదా పంట రుణాలు తీసుకోవాలనుకున్నా సులభతరం కావాలి. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా పూర్తి చేసి, రికార్డులు అందుబాటులో ఉంచితే రైతులపై నమ్మకం పెరుగుతుంది. లేకపోతే ప్రభుత్వం చేసిన రీ సర్వే పేరు మీద కొత్త సమస్యలు మాత్రమే వచ్చాయని ప్రజలు భావిస్తారు. కాబట్టి ఆలస్యాలు తగ్గించి పూర్తి అయిన గ్రామాల రికార్డులను వెంటనే ఆన్‌లైన్‌లో ఉంచడం అత్యవసరం. ఈసమస్య పరిష్కారం కోసం అధికారులు కొన్ని చిన్న చర్యలు తీసుకుంటే పెద్ద మార్పు వస్తుంది. గ్రామాల వారీగా రీ సర్వే పూర్తి అయిన వెంటనే ఆ గ్రామానికి సంబంధించిన వన్ బి, అడంగళ్, ఎల్పీ నంబర్లు, పటాలు అన్నీ మీ సేవ లేదా మీభూమి లాంటి వెబ్‌సైట్లలో అప్డేట్ చేయాలి. అలాగే బ్యాంకులకు కూడా ఈ డిజిటల్ రికార్డులు చెల్లుబాటు అయ్యేలా మార్పులు చేయాలి. ప్రభుత్వం ఈ సమస్యను ఒక అవకాశంగా తీసుకుంటే రైతులకు మాత్రమే కాకుండా మొత్తం వ్యవసాయ రంగానికి కూడా ఊరటనిస్తుంది. డిజిటల్ రికార్డులు అందుబాటులోకి రావడంవలన భవిష్యత్తులో వివాదాలు తగ్గుతాయి, భూమి విలువ పెరుగుతుంది. పంట రుణాలు తేలికగా లభిస్తాయి. ఇవన్నీ కలిపి గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయి. గ్రామీణ ప్రజానీకం కూడా ఈ అంశంలో చైతన్యం కలిగి ఉండాలి. రీ సర్వే పూర్తయినా రికార్డులు ఆన్‌లైన్‌లో కనిపించకపోతే అధికారులు దగ్గర ప్రశ్నించాలి, ఫిర్యాదులు చేయాలి. పత్రికలలో, సమావేశాలలో, సంఘాల ద్వారా ఈ సమస్యను ప్రస్తావించాలి. అప్పుడు మాత్రమే ఈ వ్యవస్థ వేగంగా పనిచేస్తుంది. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వానికి ఇది పెద్ద సవాలు. ఒకవైపు పారదర్శకతను చూపించాలి, మరోవైపు రైతుల నమ్మకాన్ని పొందాలి. ఈ రెండు లక్ష్యాలను సాధించడానికి అత్యవసరంగా అవసరమైనది పూర్తి చేసిన రికార్డులను వెంటనేప్రజలకు అందుబాటులో ఉంచడం. రీ సర్వే విజయవంతమయ్యిందని చెప్పుకోవాలంటే ఇది తప్పనిసరిగా జరగాలి. ●

# రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ: మహత్తర ఘట్టం

రామ కిష్టయ్య సంగన భట్ల

స్వతంత్ర భారతదేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఒక రాజకీయ, సాంస్కృతిక, పరిపాలనా ప్రస్థానమే కాక, దేశ సమాఖ్య నిర్మాణానికి పునాది వేసిన చారిత్రాత్మక పరిణామం. బ్రిటీష్ పాలనలో ఏర్పడిన ప్రావిన్సులు, సంస్థానాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లేవు. ఆ విభజనలో పార్ట్ ఏ లోని అస్సాం, బీహార్, బొంబాయి, తూర్పు పంజాబ్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి బ్రిటీష్ ప్రావిన్సులు, పార్ట్ బిలోని సంస్థానాలు, పార్ట్ సిలోని చిన్న ప్రాదేశిక పాలనాయూనిట్లు, పార్ట్ డి వంటి ప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతాలు అన్నీ సామ్రాజ్య అవసరాలఆధారంగా కూర్చబడ్డాయి. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే ప్రజలలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకై డిమాండ్లు పెరిగాయి. కాంగ్రెస్ పార్టీ 1920లో నాగపూర్ సమావేశంలోనే భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును సమర్థించింది. అయితే దేశ విభజనలో జరిగిన రక్తపాతం, వలసల కల్లోలం దృష్ట్యా నెహ్రూ, పటేల్ వంటి నాయకులు కొత్త రాష్ట్రాల ఏర్పాటులో జాగ్రత్త వహించారు. 1948లో ఏర్పాటు చేసిన ధార్ కమిషన్, తదనంతరం నెహ్రూ, పటేల్, పట్టాభి సీతా రామయ్యలతో కూడిన జేవీపీ కమిటీలు భాషా ప్రాతిపదిక సరికాదని, ఇప్పుడే రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించడం సమంజసం కాదని తేల్చాయి. కానీ ప్రజల ఆకాంక్షలు ఆగలేదు. తెలుగు ప్రాంత ప్రజలు తమ రాష్ట్రం కోసం గళమెత్తారు. పొట్టి శ్రీరాములు 1952లో ఆంధ్రరాష్ట్రం కోసం చేపట్టిన నిరాహార దీక్షలో 58 రోజుల తరువాత ప్రాణత్యాగం చేయడం ఉద్యమాన్ని ఉధృతం చేసింది. ఆ త్యాగ ఫలితంగా 1953 అక్టోబర్ 1న మద్రాస్ నుండి విడిపోయి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. ఇది స్వతంత్ర భారత దేశంలో భాషా ప్రాతిపదికన ఏర్పడిన తొలి రాష్ట్రం. ఈ పరిణామం ఇతర భాషా ప్రాంతాలకూ స్ఫూర్తినిచ్చింది. మహారాష్ట్ర కోసం మరాఠీలు, గుజరాత్ కోసం గుజరాతీలు, పంజాబ్ కోసం సిక్కులు, మైసూరు కోసం కన్నడిగులు ఉద్యమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 1953 డిసెంబర్ 29న రాష్ట్రాల పునర్వ్య



వస్థీకరణ కమిషన్‌ను నియమించింది. న్యాయమూర్తి ఫజల్ అలీ అధ్యక్షతన, సభ్యులు పణిక్కర్, కుంజ్రూ పాల్గొన్న ఈ కమిషన్ 1955 సెప్టెంబర్ 30న నివేదిక సమర్పించింది. ఇందులో పార్ట్ ఎ,బి,సి వర్గీకరణలు రద్దు చేయాలని, సంస్థానాల ప్రత్యేక హక్కులు తొలగించాలని, చిన్న రాష్ట్రాలను విలీనం చేయాలని, భాషా, భౌగోళిక, ఆర్థిక అంశాలను సమన్వయం చేస్తూ రాష్ట్రాల కొత్త రూపకల్పన జరగాలని సూచించింది. ఈ నివేదిక ఆధారంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ఆమోదించి, ఏడో సవరణ రాజ్యాంగంలో అమలులోకి తెచ్చింది. 1956 నవంబర్ 1న 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి. ఈ పునర్వ్యవస్థీకరణలో ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ కలసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటు ప్రజల్లో సాంస్కృతిక, భాషా గౌరవాన్ని బలపరిచింది. స్థానిక సమస్యల పరిష్కారానికి సమర్థవంతమైన పాలన సాధ్యమైంది. కానీ ఈ ప్రక్రియలో ప్రాంతీయత, విభజన వాదనలు కూడా పుంజుకున్నాయి. బొంబాయి రాష్ట్ర విభజనలో మహారాష్ట్ర గుజరాత్, పంజాబ్ విభజనలో భాషామత సమస్యలు, అస్సాం విభజనలో ఈశాన్య గుర్తింపు కోసం ఉద్యమాలు చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ప్రజాస్వామ్య పటిష్టతకు దోహదపడింది. రాష్ట్రాలు వరుసగా ఏర్పాటులో మహారాష్ట్ర, గుజరాత్ 1960లో, నాగాలాండ్ 1963లో, హర్యానా 1966లో, మణిపూర్, త్రిపుర, మేఘాలయం 1972లో, సిక్కిం 1975లో, మిజోరాం, అరుణాచల్ ప్రదేశ్ 1987లో, గోవా అదే ఏడాది, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్ 2000లో, తెలంగాణ 2014లో ఏర్పడ్డాయి. 2019లో ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారింది. ప్రస్తుతానికి దేశం 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలుగా ఉంది. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఒక నిరంతర ప్రక్రియ. ఇది ప్రజల ఆకాంక్షలు, ప్రాంతీయ అవసరాలు, రాజకీయ పరిణామాలు కలగలసిన జీవం. భాషా గౌరవం, స్థానిక అభివృద్ధి, పాలనా సమర్థత వంటి లాభాలు లభించినప్పటికీ వనరుల పంపిక, ప్రాంతీయ వాదనలు వంటి సవాళ్లు కూడా ఎదురయ్యాయి. అయినప్పటికీ ఫజల్ అలీ కమిషన్ నివేదిక, 1956 చట్టం, పొట్టి శ్రీరాముల త్యాగంవంటి ఘట్టాలు భారతప్రజాస్వామ్య చరిత్రలో అచెంచలంగా నిలిచిపోయాయి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ప్రజల భాషాసాంస్కృతిక వ్యక్తిత్వానికి, సమాఖ్య ఐక్యతకు అద్దం పట్టిన చారిత్రక ఘట్టమని చెప్పాలి. ●

గుంటూరు వార్త



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలోని ప్రతి అర్జీని పరిశీలించాల్సిందే --కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతీ అర్జీ పరిశీలించాల్సిందేనని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా స ్పష్టంచేశారు.పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్న తీరు,పరిష్కరిస్తున్న విధానాన్ని,కౌంటర్‌లను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కొన్ని చేర్పులు



మారు ్పలకు శ్రీకారం చుట్టారు.రెవెన్యూ,జిఎస్‌డబ్ల్యూఎస్,రిజిస్ట్రేషన్,విద్యా,పోలీసు,విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన వినతులు ఎక్కువగా వస్తున్నట్లు గుర్తించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేశారు.సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతి అర్జీ నిశితంగా పరిశీలించాలన్నారు.అర్జీలకు సంబంధించి స్పష్టమైన వాస్తవ వివరాలను మాత్రమే ఇవ్వాలన్నారు.అనంతరం ప్రజల నుండి 222 అర్జీలను స్వీకరించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక ్టర్ అశుతోష్ శ్రీవాత్సవ,డిఆర్‌వో ఎన్ఎస్‌కె ఖాజావలి,పిజిఆర్ఎస్ నోడల్ అధికారి గంగరాజు,డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మీ ్మ,డిహెచ్ఓ కె.విజయలక్ష్మీ,గ్రామీణ నీటి సరఫరా విభాగ పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి,ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.ప్రసూన,రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు,జిల్లా పంచాయితీ అధికారి బి.వి.నాగ సాయికుమార్,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వరరావు,జిలా ్ల నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.శంకర్,తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేద వారాహి ఎంటర్‌ప్రైజెస్ అభివృద్ధి చెందాలి -- తులసీ రామచంద్ర ప్రభు

గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : ఉమ్మడి గుంటూరు జిల్లా గుంటూరు నగరంలో కొత్త వ్యాపార సంస్థ వేద వారాహి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పవర్‌కేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి సంస్థ భవ్యంగా



ప్రారంభమైంది.మంగళగిరి రోడ్డులోని సీతారామనగర్ మణిపురం రైల్వే బ్రిడ్జ పక్కన జరిగింది,కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తులసీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ తులసీ రామచంద్రప్రభు,పవర్ కేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి టి.కన్నన్ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా తులసీ రామచంద్ర ప్రభు మాట్లాడుతూ యువత ఉద్యోగాల వేటలోనే కాదు కొత్తగా ఆలోచించి కొత్త సంస్థలు మన గుంటూరులోనే స్థాపించాలని వేద వారాహి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు.నిరా ్వహకులు మాట్లాడుతూ వేద వారాహి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఆధునిక సాంకేతికతతో కూడిన అనేక రకాల జనరేటర్‌లకు సంబంధించి సేల్స్,స్పేర్‌పార్ట్ ్స,సర్వీస్,ఏఎంసీ అందించడం సంస్థ యొక్క లక్ష్యం అని తెలిపారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,వ్యాపారవేత్తలు,సన్మాననీయులు పాల్గొన్నారు.

## ఆర్‌వీఆర్ జేసి లో ఏపి ట్రెక్-3 ఎన్‌సిసి స్పెషల్ క్యాంప్

గుంటూరు విద్య,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : అడ్వంచర్స్ ద్వారా జీవితంలోని అవరోధాలను అధిగమించేందుకు కావలసిన మేధస్సుతో పాటు నూతన ఆలోచనలు ఉత్పన్నమవుతాయని ఏపి ట్రెక్-3 మేనేజర్ కల్నల్ సుదాన్ష్ దూబే పేర్కొన్నారు.స్థానిక ఆర్‌వీఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఎన్‌సిసి విద్యార్థులకు ఏపి ట్రెక్-3 క్యాంప్ నిర్వహించారు.ఈ క్యాంప్ కార్యక్రమానికి ట్రెక్ మేనేజర్ ఏపి ట్రెక్-3కల్నల్ సుదాన్ష్ దూబే ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఏపి తెలంగాణా డైరెక్టరేట్‌లోని 9గ్రూపులకు 510మంది



ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్న ఈ ట్రెక్ క్యాంపు ఉద్దేశించి కల్నల్ సుదాన్ష్ దూబే మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో విద్యార్థులు చిన్నతనం నుండే కంప్యూటర్లు,ఫోన్లు,ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కు అలవాటు పడడం ద్వారా శారీరకంగా మానసికంగా కూడా ఆలోచించలేని పరిస్థితి ఏర ్పడుతుందని కానీ ఇలాంటి అడ్వంచర్స్ ద్వారా ఒడిదుడుకులను ఎదుర్కొని లక్ష్యసాధనకు దోహదపడతాయన్నారు.క్యాంపుకు కావలసిన అన్ని సౌకర్యాలతోపాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఎన్‌సిసి క్యాడెట్స్‌కు వసతి సౌకర్యం కల్పించి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తున్న ఆర్‌వీఆర్ జేసి కాలేజ్ యాజమాన్యం డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ మద్దినేని మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఉదయ్‌కుమార్,ఎన్‌సిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దూరవిద్య సోషల్‌వర్క్ ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు29, ప్రభాతవార్త: వర్సిటీ దూరవిద్యా కేంద్రం జూలైలో నిర్వహించిన ఎంఏ సోషల్‌వర్క్ 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను దూరవిద్యా కేంద్రం పరీక్షల అసిస్టెంట్ రిజిస్ట్రార్ డి.కోదండపాణి సోమవారం విడుదల చేశారు. దూరవిద్యా వెబ్‌సైట్ నుంచి ఫలితాలు పొందవచ్చునని తెలిపారు. రీవాల్యూయేషన్‌కు అక్టోబరు8లోగా ఒక్కోపేపర్‌కు రూ.960 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

**బి.ఫార్మసీ రీవాల్యూయేషన్ ఫలితాలు**

వర్సిటీ పరిధిలో బి.ఫార్మసీ పరీక్షల ఫలితాలకు సంబంధించి రీవాల్యూయేషన్ రిజల్ట్స్‌ను సిఇ ఆలపాటి శివప్రసాదరావు సోమవారం విడుదల చేశారు. 1,2,3,4,5,6,8 సెమిస్టర్ల ఫలితాలు ప్రకటించారు. అలాగే బి.టెక్ 2/4 రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేశారు. 961మంది పరీక్షలు రాయగా వారిలో 743మంది ఉత్తీర్ణత సాధించారు. రీవాల్యూయేషన్ కు ఒక్కోపేపర్‌కు రూ.2070లను అక్టోబరు 16లోగా చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## జ్ఞానప్రదాయిని చదువుల తల్లి శ్రీసరస్వతి మాత

గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : --స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి ఆధ్వర్యంలో శ్రీపద్మావతి కల్యాణమండపం వేదిగా అమ్మవారు చదువుల తల్లి శ్రీసరస్వతి మాతగా దర్శనమిచ్చారు.ఆలయ







పాలకమండలి వారు విశేషంగా భక్తులు అమ్మవారి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను అందుకున్నారు. అరండల్‌పేట లోని శ్రీ అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారిని చదువుల తల్లి శ్రీ సరస్వతి గా అలంకరించి పూజలు నిర్వహించారు.విశేషంగా పాల్గొన్న సువాసినులచే కుంకుమార్చనలు,సాయంత్రం దంపతులచే అమ్మవారి సహస్రనామ పూజలు నిర్వహించారు.విశేష హారతి మంత్రపుష్పం అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.సిద్ధార్థనగర్ శ్రీ కనకమహాలక్ష్మీ మందిరంలో వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో చదువుల తల్లి శ్రీసరస్వతి గా అమ్మవారికి విశేష కుంకుమార్చనలు ప్రత్యేకంగా అలంకరణ చేశారు.లోకకల్యాణార్థం ప్రతిరోజు శక్తి హోమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.బ్రాడీపేట లోని శంకరమందిరంలో ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అమ్మవారు శ్రీసరస్వతీమాతగా దర్శనమిచ్చారు.విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు.సాయంత్రం కుంకుమార్చనలు జరిగాయి.మల్లారెడ్డి నగరలోని శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ మెట్టు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారిని శ్రీసరస్వతి మాతగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. స్థానిక వికాసనగర్ 11వలైనులోని శ్రీషిర్డీసాయి మందిరంలో పాలకమండలి అధ్యక్షులు పూర్ణచంద్రరావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో అమ్మవారు చదువుల తల్లి శ్రీసరస్వతి మాతగా దర్శనమిచ్చారు.ప్రతిరోజు ఉదయం,సాయంత్రం సువాసినులచే కుంకుమార్చనలు నిర్వహించి తీర్థప్రసాదాల వితరణ జరిగింది.

## సిఆర్డిఏ స్పెషల్ డ్రైవ్ జాబ్ మేళాలో 8 మందికి ఉద్యోగాలు

గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 29: ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సిఆర్డిఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో స్పెషల్ డ్రైవ్ జాబ్ మేళా జరిగింది. ఈ మేళాలో భవ్య హెల్త్ సర్వీసెస్, గిగేజు ఇండియా, మొక్సి ఐటీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. 40కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. జాబ్ మేళాకు 45 మంది అభ్యర్థులు హాజరు కాగా..జాబ్ మేళాలో 8 మందికి ఉద్యోగాలు లభించాయి. ఉద్యోగాలకు ఎంపికైన పలువురు అభ్యర్థులకు ఆయా కంపెనీల బీళి విభాగ ప్రతినిధులతో కలిసి సిఆర్డిఏ సామాజిక





సంక్షేమ విభాగ దీదిదీవీ బొర్రా శ్రీనివాసరావు గారు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి అరుణ కుమారి సిఆర్డిఏ సీనియర్ లైవ్‌లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పాల్గొని జాబ్ మేళాను సమర్ధవంతంగా నిర్వహించారు. జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూల నిర్వహణ ప్రక్రియను సాఫీగా నిర్వహించడం జరిగింది.

## భారత ఫార్మా రంగానికి నూతన దశ

గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 29: భారతదేశం నుండి ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై ఇప్పటివరకు అమల్లో ఉన్న 30 శాతం దిగుమతి సుంకాన్ని చైనా ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయడం శుభపరిణామమని ప్రముఖ రసాయన శాస్త్రవేత్త, ఎస్ఆర్సి ల్యాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు. ఇకపై భారతదేశానికి



చెందిన ఔషధ ఉత్పత్తులను ఎటువంటి దిగుమతి సుంకం లేకుండా చైనాకు ఎగుమతి చేసే అవకాశం లభించడం ద్వారా, భారత ఫార్మా పరిశ్రమకు కొత్త అవకాశాల ద్వారం తెరుచుకున్నట్టయిందని ఆయన పేర్కొన్నారు. యుఎస్ మార్కెట్ ప్రస్తుతం ఖరీదైనదిగా మారుతున్న నేపథ్యంలో, చైనా తీసుకున్న ఈ నిర్ణయం భారత కంపెనీలకు ప్రత్యామ్నాయంగా బలమైన మార్కెట్‌గా నిలుస్తుందని తెలిపారు. ఈ నిర్ణయంతో భారత్‌చైనా మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడటమే కాకుండా, భారతదేశ ఆర్థిక వృద్ధికి ఇది కొత్త ఊపును ఇస్తుందని ఆయన విశ్లేషించారు. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగంలో భారతదేశం ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నందున, చైనా ఇచ్చిన ఈ ఆర్థిక ప్రోత్సా హం ద్వారా భారత్ గ్లోబల్ హెల్త్‌కేర్ చైన్‌లో మరింత బలమైన స్థానం సంపాదిస్తుందని డాక్టర్ రామచంద్రారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ఔషధ పరిశ్రమ నాణ్యత, విశ్వసనీయత, సామర్థం విషయాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇప్పుడు చైనా కూడా భారత ఫార్మా శక్తిని సమ్మతిస్తూ తీసుకున్న ఈ నిర్ణయం, ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాల అభివృద్ధికి దోహదం చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల భారత ఔషధ కంపెనీలకు ఎగుమతుల పెరుగుదల, కొత్త పెట్టుబడుల అవకాశాలు, ఉద్యోగాల సృష్టి వంటి అనేక పాజిటివ్ ప్రభావాలు కనిపించనున్నాయని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి వెల్లడించారు

## అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించాలి



వేమూరు సెప్టెంబర్ 29 (ప్రభాతవార ్త) : అంగన్‌వాడీ కార్యకర్తలు అంగన్‌వాడీ కేంద్రాలను సమయానికి తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి లక్ష్మీదేవి సూచించారు. సోమవారం వేమూరు అంగన్‌వాడీ కేంద్రంలో పోషక మహోత్స వాల్లో భాగంగా సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్ ్స నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కార్యకర్తలు గృహాల సందర్శిస్తూ గర్భిణీలు బాలింతలకు సూచనలు అందించాలన్నారు. అనంతరం కృష్ణానది వరద ఉధృతి కారణంగా నది పరివాహక ప్రాంతాల్లో గర్భిణీలను స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేర్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అమృతవాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపు ద్వారా జరిగే ప్రయోజనాల గురించి వివరించాలి

వేమూరు సెప్టెంబర్ 29 (ప్రభాతవార ్త) : కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న జీఎస్టీ తగ్గింపు చర్యల ద్వారా ప్రజలకు జరిగే ప్రయోజనాల గురించి వివరించాల్సి న ఆవశ్యకత సచివాలయ సిబ్బందిపై ఉందని ఎంపీడీవో పి.రవికుమార్ తెలియజేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వార వస్తువులపై పన్నుల భారం తగ్గుతుందన్నారు. తద్వారా అతి తక్కువ ధరలకే వస్తువులు లభిస్తాయని వివరించారు. ఇటువంటి విషయాలను ప్రజలకు వివరించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రభుత్వం జీఎస్టీ పనులు తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా అవగాహన సదస్సు లు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి పలు విషయాలపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఏ.శ్రీనివాసరెడ్డి, సాధిక్, ఆలీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

వేమూరు సెప్టెంబర్ 29 (ప్రభాతవార ్త) : రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు త్వరితగతిన నిర్వహించాలని చేనేత సహకార సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భట్టిప్రోలు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలక పాలకవర్గాల ఎన్నికలు



నిర్వహిస్తామంటూ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత ఇస్తున్న హామీలు పత్రికలకు పరిమితమా అంటూ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ప్రశ్నించారు. 2013ఫిబ్రవరి 12వ తేది సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయని, ఈ ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గాలు పదవీకాలం 2018 ఫిబ్రవరి 11వ తేదీతో ముగిసిందన్నారు. గత ఏడు సంవత్స రాలపైగా చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందాయి అన్నారు. 2024లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో చేనేత జౌళీశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సవిత 2024డిసెంబర్లో సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత మూడు నెలల క్రితం విజయవాడలో చేనేతలతో ఏర్పాటు చేసిన సభలో మంత్రి దసరాలోపు సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహిస్తామని మరొకసారి ఇచ్చిన హామీ అమలు కాకపోవడం చూస్తుంటే మంత్రి హామీలు పత్రికలలో ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి అన్నది స్పష్టం అవుతుందని ఆయన ఆరోపించారు. చేనేత సహకార సంఘాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఈనెల 11వ తేదిన ప్రారంభించిన చేనేత అధ్యయన యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని ఇప్పటి వరకు 6జిల్లాలో పూర్తి చేయడం జరిగిందన్నారు. 2013నుంచి 2024వరకు పలు రాయితీల రూపంలో ప్రభుత్వం సహకార సంఘాలకు చెల్లించాల్సి న 127.87కోట్లు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కార్మికులకు ఉపాధి కల్పించాల్సి న సంఘాలు కొన ఊపిరితో కురానిల్లుతున్నాయని బాలాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు, కె.వీర మోహనరావు, ఎఐటియుసి అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి జిఎస్టీ 2.0 : మేయర్ రవీంద్ర



గుంటూరు నగరపాలక సంస్థ,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే కేంద్రప్రభుత్వం జిఎస్టీ 2.0ను ప్రవేశ పెట్టిందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు.సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలోజిఎస్టీ 2.0పై అధి కారులు, సి బ్బంది, స చివాలయాల కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర ్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని,దాని దా ్వరా రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం రెండూ వేగంగా జరుగుతున్నాయన్నారు.జిఎస్టీ కార్యక్రమాన్ని నగరంలోని 57డివిజన్లలోని ప్రజలకు వివరించాలన్నారు.నగరంలోని అన్ని ప్రాంతాల్లో డోర్ టు డోర్ తిరిగి ఏ వస్తువులపై ఎంతమేర జిఎస్టీ తగ్గిందనే వాటిపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు.ఇన్‌చార్జీ కమీషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ గతంలో జిఎస్టీ వివిధ శ్లాబ్‌లలో ఉండేదిన ఇప్పుడు కేంద్ర జిఎస్టీని గణనీయంగా తగ్గి ్గంచిందన్నారు.సదరు కార్యక్రమంలో జిఎస్టీ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాసరావు,అసిస్టె ్టంట్ కమీషనర్ అనసూయ,నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్లు బి.శ్రీనివాసరావు.డి.శ్రీనివాసరావు ,సిటీప్లానర్ రాంబాబు,ఇన్‌చార్జీ ఎస్ఈ సుందర్రామిరెడ్డి,నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది,సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా



గుంటూరు విద్య,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : గుర్రం జాషువా భౌతికంగా మనమధ్య లేకపోయినా ఆయన రచనలు సమాజాన్ని నిత్యం తట్టిలేపుతూనే ఉంటాయని, సమాజంలో మానవ హక్కుల అణచివేతపై గళమెత్తిన ఉద్యమకారుడు గుర్రం జాషువా అని స్వేచ్ఛ,సమానత్వం ఉన్నప్పుడు సమాజపురోభివృద్ధి సాధిస్తుందని నమ్మిన సామాజికవేత్త నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని స ్వర్ణా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు స్వర ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఏసుబాబు మాదిగ గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ ఏ కులంతో తాను అవమానాలకు గురయ్యాడో అదే కులరక్కసిమీద తన రచనలతో నిప్పులు కురిపించిన గొప్ప రచయిత గుర్రం జాషువా,కలం అనే కొరడాతో సమాజంలోని అసమానతలు తరిమికొట్టాడు.తన కవిత్వం ద్వారా వెనుకబడిన వర్గాలు పడుతున్న కష్టాలను సమాజానికి అర్థవంతంగా ఎలుగెత్తి చాటిన గుర్రం జాషువా నిత్య సజీవ కవి అని ఏసుబాబు మాదిగ కీర్తించారు.కార్యక్రమంలో స్వరా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు,నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీపై అవగాహన కల్పించాలి



కొల్లిపర, సెప్టెంబర్ 29 (ప్రభాతవార ్త) : జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ జి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్లిపరలో జీఎస్టీ తగ్గింపుపై అధికారులు, యానిమేటర్లు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, మందులు, విద్య, వస్త్రాలు, రవాణా వంటి విభాగాల్లో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను గ్రామాల్లో తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మీ, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, ఎపిఎం రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## వరదలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



కొల్లిపర, సెప్టెంబర్ 29 (ప్రభాతవార ్త) : వరదలకు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెలే ్య అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వరదముంపు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. కొల్లిపర, బొమ్ము్మవానిపాలెం గ్రామాల్లో పర్యటించి వరద ఉధృతిని పరిశీలించారు. పంట నష్టం గురించి అడిగి తెలుసుకుని వరద తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కృష్ణానదికి ఏడు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడంతో రైతులకు అపరామైన నష్టం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో విపత్తుల సమయంలో ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండలాధ్యక్షులు కల్లం వెంకటపారెడ్డి, నాయకులు ఆరిగ అశోక్‌రెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, వంగా సుధాకర్‌రెడ్డి, పిల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వరదకు మెట్ట పంటలు నీట మునక

కొల్లిపర, సెప్టెంబర్ 29 (ప్రభాతవార ్త) : ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు 6లక్షల87వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో సముద్రం వైపు నీరు పరవళ్ళు తొక్కుతుంది. ఇప్పటికే పల్లపు ప్రాంతాల్లోని లంక భూములు నీట మునిగాయి. వాణిజ్య పంటలు అయిన పసుపు, అరటి, కంద, మినుము, కూరగాయల పంటలు నీటిలో





తేలాడుతున్నాయి. పంటల్లోకి నీరు చేరడంతో రైతులు పంటలు దెబ్బతింటాయోనని ఆందోళన వ్యక ్తం చేశారు.

## సరస్వతి దేవికి విశేష పూజలు

కొల్లిపర, సెప్టెంబర్ 29 (ప్రభాతవార ్త) : మూలనక్షత్రం సోమవారం కావడంతో మండలంలోని శివాలయాల్లో అమ్మవారికి సరస్వతి దేవిగా అలంకరణ చేశారు. చదువుల తల్లికి మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొల్లిపర శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్దస్వామి దేవస్థానంలో శ్రీవీరభద్ర స్వామి కాలనీలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమ్మవారిని



సరస్వతి దేవిగా అలంకరించడంతో విద్యార్థులు చేత అక్షరాభ్యాసం చేశారు. అదే విధంగా మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా అమ్మవారికి శ్రీ సరస్వతిదేవిగా అలంకరించడంతో విద్యార్థుల చేత భక్తి శ్రద్ధలతో పూజలు చేయించారు.

## రైతులు సమన్వయం పాటించి గుంటూరు ఛానల్ పొడిగింపు సహకరించాలి: ఆర్డీవో

పెదనందిపాడు సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త). రైతుల సమన్వయం పాటించి సహకరించి గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు సహకరించాలని గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగింపు పనుల్లో పెదనందిపాడు మండలంలోని జి జి పాలెం. రావిపాడు గ్రామాల్లో పొలాల సేకరణకు నిమిత్తం ధరలు నిర్ణయించేందుకు సోమవారం రైతులతో గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావు సమావేశం అయ్యారు. జి జి పాలెం లో గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు 22 మంది రైతులకు సంబంధించిన 23 ఎకరాల 42 సెంట్లు పొలం అవసరమైందని. ఈ గ్రామంలో మార్కెట్ విలువ ఎకరం 12 లక్షలు ఉండగా రైతుల కోరికపై ఎకరానికి ప్రభుత్వం 30 లక్షల వరకు ఇవ్వటానికి సిద్ధమైందన్నారు. అదేవిధంగా రావిపాడు లో 31 మంది రైతుల వద్ద నుండి 38 ఎకరాలు 25 సెంట్లు కాలవనిర్మాణం నిమిత్తం భూమి అవసరం కాగా. ఈ గ్రామంలో మార్కెట్ విలువ 8 లక్షలు ఉండగా రైతుల కోరికపై ఎకరానికి 20 లక్షల దాకా రైతులకు ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధమనిందని. జి జి పాలెం. రావిపాడు గ్రామాల్లో రైతులతో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ఆర్డిఓ శ్రీనివాసరావు తెలిపారు. ధర ఎక్కువగా ఉందని. ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా అధికంగా కావాలని రైతులు అధికారులకు విజ్ఞప్తి చేయగా. రైతుల అభిప్రాయాలను సంబంధిత తమపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆర్డిఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు. డిప్యూటీ తహసిల్దార్ షేక్ కరిముల్లా. ఆర్ ఐ అబీద్ అలీ. సీనియర్ అసిస్టెంట్ సాహితీ మోహన్. మండల సర్వేయర్ శ్రీనివాసరావు. వీఆర్వో ప్రసాద్ ఉన్నారు.

## షర్మిల ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షురాలా.. లేక క్రైస్తవ మత ప్రచారకురాలా? గోటుకుల జాషువా

పెదనందిపాడు సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త).తిరుమల తిరుపతి దేవస్థానం ఒక హిందూ ధార్మిక సంస్థ. హిందూ సమాజానికి చెందిన భక్తులు సమర్పించిన నిధులతో నడచే సంస్థ.ఇది ప్రభుత్వ నిధులతో నడచే సంస్థ కాదు అని ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొటుకుల జాషువ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆనేక గ్రామాల్లో ఎస్సి కాలనీల్లో హిందువులు తమకు గుడి లేదని,తమకు గుడి కావాలని కోరారు. మేమూ ఎస్సి హిందువులము, మేము మా గ్రామంలో గుడి కట్టుకున్నాము. మేము అర్చకులం కూడా. అలాగే మా లాగ అనేక మంది ఎస్సీ హిందువులు కోరిన మీదట తిరుమల తిరుపతి దేవస్థానం మా ప్రాంతలలో ఆలయాలను నిర్మించింది. పాఠశాలలు కట్టించాల్సి న బాధ్యత ప్రభుత్వాలది. తి,తి,దేవస్థానముది కాదు, గతంలో అంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు దివంగత నేత వైయస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ప్రజల సొమ్ముతో క్రైస్తవ మత ప్రచార కులాకు జీతాలు ఇచ్చారు. హిందూ దేవాలయాల నిర్మాణానికి ఎందుకు వ్యతిరేకిస్తున్నారు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

## చదువుల తల్లిగా దర్శనమిస్తున్న అమ్మవారు




పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: చదువుల తల్లి సరస్వతీదేవిగా స్థానిక శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలలో మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పాఠశాలల, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ పర్యవేక్షణలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## లయన్స్‌క్లబ్‌లు సమాజ చైతన్యానికి పాటుపడాలి



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్‌లు సమాజ చైతన్యానికి పాటుపడాలని ఇంటర్నేషనల్ 316హెచ్ గవర్నర్ సిహెచ్ హరిప్రసాదరావు సూచించారు. స్థానిక లయన్స్ పాలీ సర్వీస్ సెంటర్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ పొన్నూరు స్వర్ణపురి మహిళ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో హరిప్రసాదరావు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌లు సమాజంలోని పేదలకు ఉపయోగపడేవిధంగానూ, వారిలో చైతన్యం తెచ్చేవిధంగానూ కార్యక్రమాలను రూపొందించి చేయాలన్నారు. లయన్స్‌క్లబ్‌లు అంకితభావంతో పనిచేస్తూ సభ్యుల సంఖ్యను మరింతగా పెంచుకొంటే సేవా కార్యక్రమాలు చేసేందుకు ఎక్కువ వెసులుబాటు కలుగుతుందన్నారు. సేవా-స్నేహం అనే నినాదంతో లయన్స్‌క్లబ్‌లు పనిచేస్తున్నాయన్నారు. సేవా కార్యక్రమాలు చేయాలనుకునేవారికి, సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనుకునేవారికి లయన్స్‌క్లబ్‌లు ఒక వేదికగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. నూతన కార్యవర్గం చేత పాస్ట్ మల్టిపుల్ సెక్రటరీ సి.బాలస్వామి ప్రమాణస్వీకారం చేయించారు. నూతన అధ్యక్షురాలుగా బేతాళ ఝాన్సీరాణి, కార్యదర్శిగా జి.శోభాకలూష, కోశాధికారిగా పి.నిర్మలాదేవి, ఉపాధ్యక్షులుగా బి.శబలాదేవి, ఎన్‌వి పద్మావతి, కోఆర్డినేటర్‌గా మన్నవ అనసూయాదేవి, సహాయకార్యదర్శిగా టి.శ్రీలక్ష్మి, మెంబర్‌షిప్ ఛైర్‌పర్సన్‌గా పి.శేషుకుమారి, సర్వీస్ ఛైర్‌పర్సన్‌గా పి.ఉమాకుమారి, మార్కెటింగ్ ఛైర్‌పర్సన్‌గా ఎం.లక్ష్మీసుభాషిణి, సర్వీస్ ట్రస్ట్ సెక్రటరీగా పి.మోహనలక్ష్మి, మెడికల్ క్యాంప్ డైరెక్టర్‌గా డాక్టర్ పి.లక్ష్మీకుమారి, బి.నాగమంజరి ప్రమాణస్వీకారం చేశారు. సభలో లయన్స్ ఇంటర్నేషనల్ గవర్నర్లు పి.గోపిచంద్, కె.విజయచంద్, ఎన్.వెంకటేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, రీజియన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి, జోన్ ఛైర్మన్ కె.నరసింహాచారి, రికగ్నైజ్‌డ్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ జి.కృష్ణకుమారి, గైడింగ్‌లైన్‌గా ఎ.సాంబశివరావు, నూతలపాటి వీరప్రకాశరావు, ఆర్.లక్ష్మీనారాయణ ప్రసంగించారు. అనంతరం పేదలకు బియ్యం, చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. సేవా కార్యక్రమాలకు ఎల్‌వి సుబ్బారాయుడు, ఎం.అనసూయాదేవి, బి. ఝాన్సీరాణి, డి.రాజకుమారి, బి.వసుంధర సహాయ సహకారాలు అందించారు.

## భక్తిశ్రద్ధలతో 107వ పుణ్యతిథి ఉత్సవాలు



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: పట్టణంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో జరుగుతున్న 107వ పుణ్యతిథి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సాగుతున్నాయి. తొలుత సాయినాథునికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. అష్టోత్తర, సహస్రనామార్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులరు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ సర్రాజు మధుసూధనరావు నేతృత్వంలో కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## మహా సరస్వతీదేవి అలంకరణలో విశాలాక్షి అమ్మవారు



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: పట్టణంలోని అతిపురాతన దేవాలయమైన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువై వున్న శ్రీ విశాలాక్షి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత శాస్రోక్తంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారి మూల విరాట్‌కు విశేషంగా అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారి అలంకరణను తిలకించేందుకు పెద్ద ఎత్తున పోటీ పడుతున్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అసిస్టెంట్ కమిషనర్ గాండ్ల కామేశ్వరమ్మ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

## వాసవిక్లబ్ సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శనీయం



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: వాసవిక్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని వాసవిక్లబ్‌ల జోన్ ఛైర్మన్ ఆకి కిషోర్ అన్నారు. జోన్ సోషల్ కార్యక్రమంలో భాగంగా సోమవారం చిన్నారుల చేత కూచిపూడి, భరతనాట్యం నృత్య కార్యక్రమాలతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకి కిషోర్ మాట్లాడుతూ చిన్న నాటి నుండే విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల కూడా చిన్నారులు రాణించాలన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడా చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించే విధంగా చూడాలని సూచించారు. చదువుతోపాటు సామాజిక సేవా కార్య క్రమాలను కూడా విద్యార్థులు అలవరచుకోవాలన్నారు. సమాజం పట్ల అవగాహన కూడా విద్యార్థులకు ఉండాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అనంతరం పలువురు విజేతలకు బహుమతులు అందజేశారు. పొన్నూరు క్లబ్‌కు ఉత్తమ పురస్కారం దక్కింది. పలువురు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వంశీకృష్ణ తదితరులున్నారు.

## కార్యకర్తలకు అండ దండా డిజిటల్ బుక్



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండ, దండా డిజిటల్ బుక్ మాత్రమేనని నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం డిజిటల్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని కొనసాగిస్తూ, అక్రమంగా అరెస్టు చేసి, కేసులు నమోదు చేయడం ఇతరత్రా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడికి అండగా ఉండాలన్న ఉద్దేశంతోనే మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ తెచ్చారన్నారు. మన నియోజకవర్గంలో ఈ రోజు ఈ బుక్‌ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ బుక్‌ను ఉపయోగించుకుని జరిగిన అన్యాయాలను, దౌర్జన్యాలను, ఎవరు నష్టపరిచారు, ఎవరు ఏకపక్షంగా వ్యవహరించారన్న విషయాలను, ఫోటోలను కూడా ఈ డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైదుల్లా, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, చింతలపూడి మురళీకృష్ణ, షేక్ నాజర్, వట్టిబోలు రంగారావు, అమిరినేని సాంబశివరావు, ఆకుల రామమోహన్, షేక్ మహమ్మద్(మామా), రుద్రపాటి ఆదిశేషు, పీరసాహెబ్, రమేష్ తదితరులున్నారు.

## సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న పార్వతీ అమ్మవారు



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: స్థానిక సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో జరుగుతున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి నిత్యం పార్వతీదేవి అమ్మవారు వివిధ రకాల రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. తొలుత అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి, శాస్త్రోక్తంగా అర్చనలు నిర్వహిస్తున్నారు. అర్చకస్వాములు అలంకరణలు సంబంధించిన ఫలితాన్ని భక్తులకు వివరిస్తున్నారు. భక్తులు అమ్మవారికి నారికేళాలు, కదళీఫలాలు, తదితర నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకొంటున్నారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద వినియోగం జరిగింది. కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ పర్యవేక్షణలో సిబ్బంది భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## పెరిగిన హుండీ ఆదాయం

పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో సోమవారం స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. దేవాలయంలోని హుండీలను తెరచి అందులోని నగదును లెక్కించారు. ఈ కార్యక్రమాన్ని బాపట్ల ఇన్‌స్పెక్టర్ ఎం.గోపి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ మాట్లాడుతూ మూడు నెలలకు గాను రూ.11,86,327ఆదాయం సమకూరిందన్నారు. గత ఏడాది ఇదే నెలలో కానుకలను లెక్కించగా రూ.7,80,854ఆదాయం వచ్చిందన్నారు. గతంతో పోల్చుకుంటే రూ.4,05,473 అధికంగా ఆదాయం సమకూరిందన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు వారి మనోభావాలకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయడం, ప్రశాంతవాతావరణంలో స్వామివారి దర్శనాన్ని చేయించడం వంటి కారణాల వల్ల భక్తులు స్వామివారిని దర్శించుకుని తన్మయత్వం చెంది స్వామివారికి కానుకలను సమర్పించడం జరిగిందని, అందుకే ఆదాయం పెరిగి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## కృష్ణానదిలో నీటి ప్రవాహం పెరిగినా ఎదుర్కొనడానికి అధికారులందరూ సిద్ధంగా ఉండాలి

బాపట్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త: కృష్ణ నదిలో నీటి ప్రవాహం పెరిగిన ఎదుర్కొనడానికి అధికారులందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. రేపల్లె ఆర్డిఓ



యన్. రాజ్యలక్ష్మి, డి యంహెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డిపిఓ ప్రభాకర్ రావు లతో కలిసి రేపల్లె మండల పరిధిలోని పెనుమూడి, పల్లె పాలెం, చాట్రగడ్డ, బొబ్బర్లంక, పిర్నాట్లక, లంకె వాని దిబ్బ, ఎస్టీ కాలని కు కృష్ణా నది నీటి ప్రవాహం తో ముంపు పొంచ్చి ఉన్న గ్రామాలు, పెనుమూడి, స్కూల్, బొబ్బర్లంక, పిర్నాట్లక, లంకెవానిదిబ్బ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల లో ఏర్పాటు చేసిన వసతులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజల తో కలెక్టర్ మాట్లాడుతూ మీ కు ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఇక్కడే ఉంటారని మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. హెబిటేషన్ రీహెబిటేషన్లు కు కేటాయించిన అధికారులు సిబ్బంది రాత్రి పగలు అక్కడే ఉండాలన్నారు. రీహెబిటేషన్ కేంద్రాల అన్ని రకాల మందులు అందజేయాలని, వైద్య సిబ్బంది కూడా రీహెబిటేషన్ కేంద్రాల్లో ఉండాలని డి యం హెచ్ ఓ ను ఆదేశించారు. హెబిటేషన్స్ మరియు రీహెబిటేషన్లు పరిధిలో శానిటేషన్ చేయించాలన్నని డిపిఓ ను ఆదేశించారు. ముందుగా రేపల్లె మండలం పెనుమూడి వద్ద కృష్ణానది పరివాహ ప్రాంతాన్ని, అక్కడ అందుబాటులో ఉన్న బోట్స్ ను పరిశీలించారు. కృష్ణ నదిలో పూర్తి గా నీటి ప్రవాహం తగ్గే వరకు పునరావాస కేంద్రంలో ఉండాలని అక్కడ ఉన్న ప్రజలకు సూచించారు.. జిల్లా కలెక్టర్ వెంట తహాశీల్దార్, ఎంపిడిఓ, వి ఆర్ ఓ లు, వి ఆర్ ఏ లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులను ప్రథమ ప్రాధాన్యతతో నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి



బాపట్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త: ప్రజల ఫిర్యాదులను ప్రాధాన్యతతో నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ గారు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని, చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఫిర్యాదిదారుల అర్జీలలోని వాస్తవికతను దృష్టిలో పెట్టుకొని వాటిని చట్టపరిధిలో నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను పరిష్కరించడంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని పోలీస్ అధికారులను హెచ్చరించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలపై 56 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీశ్ నాయక్ గారు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణ ఫలాలు ప్రతి వినియోగదారుడు అందుకునే విధంగా అధికారులు కృషి చేయాలి

బాపట్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త: జీఎస్టీ సంస్కరణ ఫలాలు ప్రతి వినియోగదారుడు అందుకునే విధంగా అధికారులు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 సూత్రాల ఛైర్మన్ లంక దినకర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణల ప్రభావం వల్ల ప్రయోజనాలు, వినియోగదారుల కొనుగలు శక్తి ఎలా పెరుగుతుంది మరియు దేశ ఆర్థిక వ్యవస్థ పైన సానుకూల ప్రభావం ఎలా




ఉంటుంది అనే అంశాల గురించి ప్రజలకు మరియు వినియోగదారులకు జరిగే మేలు పైన అవగాహన కల్పించడానికి బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు అధ్యక్షతన వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, ఆడిటర్లుతో యాత్రి నివాస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో లంకా దినకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు, ఛార్టర్డ్ అకౌంటెంట్స్, అడ్వొకేట్లు, డాక్టర్లు మరియు వినియోగదారులు హాజరైన ఆత్మనిర్భర్ నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ రిఫార్మ్స్ సంబంధించి సూపర్ జీ ఎస్ టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జీ ఎస్ టీ 2.వీ సంస్కరణల నిర్ణయాలు సక్రమంగా అమలు చేసి ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసిత్ భారత్ సాధనకు అనుగుణంగా ఈ సంస్కరణలను అమలు చేయవలసిన బాధ్యత జీఎస్టీ అధికారులపై ఉందన్నారు..దేశ ఆర్థిక ప్రగతి సాధనకు సేవలు అందించే సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలను వినియోగదారులకు అందించాల్సిన భాధ్యత వ్యాపారస్తుల నైతిక భాద్యత అన్నారు. జీఎస్టీ సంస్కరణలకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో సానుకూల తీర్మానం చేసిన దేశంలో మొట్టమొదటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని అందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. జీఎస్టీ సంస్కరణలను ప్రకటించిన తర్వాత, దేశంలోని 90 కుటుంబాలకు కొనుగోలు శక్తి పెరుగుతుంది ఆయన తెలిపారు. ప్రజలు వినియోగించే నిత్యావసర వస్తువులు మరియు సేవలపై వారి రోజువారీ జీవన వ్యయం తగ్గి వారికి పొదుపు పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ స్ఫూర్తితో సంస్కరణలు అమలు చేసి ప్రజలు మరియు వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చడానికి నిర్ణయం తీసుకుందో ఆ విషయానికి అధికారులు అనుసంధానం అయ్యి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ గురించి ప్రజలకు అవగాహన కలిపేంచే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెలరోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్దేశించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ మురళి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 1న పింఛన్లు, మరియు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి

బాపట్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త: ప్రజలు తమ సమస్యల కు సంబంధించి ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో అందజేసిన అర్జీలను అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ లో డి ఆర్ ఓ మరియు ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల పిడీలు ఆర్డీఓ లతో కలసి ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. తొలుత వివిధ ప్రాంతాల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల కు సంబంధించి ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో అందజేసిన అర్జీలను అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరం చేయాలని అధికారులను అదేశించారు. ప్రభుత్వము అందించే వివిధ రకాల పెంచన్లు ప్రతి నెల 1 వ తేదీనే వంద శాతం పెంచన్లు పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెల 28 న ఉదయం 10.30 గంటలకు పెంచన్లు మరియు పౌర సరఫరా శాఖ ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ పై సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాలలో స్థానిక ఎమ్మెల్యేల ద్వారా పింఛన్లు పంపిణీ చేసే విధంగా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారికి పెంచన్లు అందజేయాలన్నారు. గత నెలలో ఎందుకు పింఛన్లు తీసుకోలేదని విషయాన్ని గుర్తించాలని డిఆర్డీఏ పి డి ని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో, ఆర్డీఓలు, ప్రతి మండల కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవిన్యూ భూ సమస్యలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న నిషేధిత జాబితా మరియు 22 ఏ కి సంబంధించి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డి ఆర్ ఓ, ఏ డి సర్వే, భూ రికార్డ్స్, సబ్ రిజిస్టర్, ఆర్డీఓ, తహాశీల్దార్ తో కలసి ప్రతి శుక్రవారం సాయంత్రం 3 గంటల నుండి 5 గంటల వరకు ఫైల్స్ ను పరిష్కరం చేయడం జరుగుతుందన్నారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన నిషేధిత జాబితా ను ముందు పరిశీలించడం జరుగుతుందన్నారు. తహాశీల్దార్, యం పి డి ఓ ఇద్దరు కలసి మండల స్థాయి లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని అధికారుల ఆదేశించారు. ప్రభుత్వము నుంచి వచ్చే ఆదేశాలను అధికారులు తప్పకుండా అములు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మల్లి ఖార్జున రావు, ఇంచార్జి పి డి డిఆర్డీఏ, లవన్న, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పి డి.రాధమాదవి, డి ఎఫ్ ఓ.రవి శంఖర్, డిపిఓ.ప్రభాకర్ రావు, సిపిఓ.ఏ.ఎస్.రాజు, డి ఈ ఓ.పురుషోత్తం, డ్వామా పిడి విజయలక్ష్మి, డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, అధికారులు, మున్సిపల్ కమిషనర్ రఘునాధ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ కార్యక్రమాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



బాపట్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకొని డ్వాక్రా మహిళలు వారి స్వయం శక్తిపై ఆధారపడి ప్రధానమంత్రి స్వానిధి 2.0 ద్వారా రుణాలు పొంది దీనిని సద్వినియోగపరచు కోవాలని బాపట్లశాసన సభ్యులు వేగేశ నరేంద్రవర్మ అన్నారు. స్థానిక బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు ప్రధానమంత్రి స్వానిధి 2.0 లోక కళ్యాణం పథకం కింద వీధి విక్రయదారులకు రుణాలు మంజూరు ప్రత్యేక కార్యక్రమం కమిషనర్ జి.రఘునాథ రెడ్డి గారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకొని డ్వాక్రా మహిళలు వారి స్వయం శక్తిపై ఆధారపడి ఆర్దికస్వావలంబన సాధించాలన్నారు. ఈ పథకం వీధివిక్రయదారులకు గొప్ప వరమని ఆయన కొనియాడారు. అనంతరం పట్టణంలోని 58 డ్వాక్రా సంఘాలకు రూ.7కోట్ల 60 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ప్రధానమంత్రి స్వానిధి 2.0 కి సంబంధించి 100 మందికి 50 లక్షల రూపాయల చెక్కును కూడా అందజేశారు. మరియు ఈ కార్యక్రమం నందు జిఎస్‌టి పై నూతనంగా తీసుకొచ్చిన సంస్కరణల గురించి సభకు హాజరైన వారికి జిఎస్‌టి శాఖా అధికారులు వివరించారు. అంతర్జాతీయ హృదయ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ కార్యక్రమం నందు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ పాల్, గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, మెప్మా అర్. పి. లు డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హృదయం ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పుడూ నవ్వుతూ ఉండాలి




బాపట్ల, సెప్టెంబర్29, ప్రభాతవార్త: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము బాపట్ల కలెక్టర్ కార్యాలయం నందు ప్రపంచ హృదయ దినోత్సవ సందర్భంగా బ్యానర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ కలెక్టర్ డాక్టర్ వి .వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ హృదయం ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పుడూ నవ్వుతూ ఉండాలని, హృదయము ఆరోగ్యకర మైనా స్థితిలో ఉండటానికి ఉత్తమ మార్గము సరియైన ఆహారము, సరైన నిద్ర, ఒత్తిడికి దూరంగా ఉండటం .ఆరోగ్యకరమైన, చురుకైన జీవితం ఎల్లప్పుడూ మీ హృదయానికి మేలు చేస్తుందని అలాగే మీ హృదయానికి సంబంధించిన సమస్యలను ఎప్పుడూ కూడా విస్మరించవద్దని తెలియజేయడం జరిగింది .తదనంతరము గౌరవ కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ గారు లంక గ్రామాలలో ఆరు కిలోమీటర్లు నడిచి ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, డిసి డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ లలిత రాజేశ్వరి, జిల్లా అధికారులు, సి హెచ్ ఓ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పోటా పోటీగా 62 జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు పోటాపోటీగా జరుగుతున్నాయి. సోమవారం నాడు ఎనిమిదో రౌండ్ ముగిసే సరికి ఉన్నటువంటి ఫలితాలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి కె.జగదీష్ వెల్లడించారు. పిఎస్‌పీబీకి చెందిన నాలుగుసార్లు జాతీయ విజేత జీఎం కృష్ణన్ శశికిరణ్ తన జట్టు సహచరుడు జీఎం దీప్ సెం గుప్తాపై విజయం సాధించాడు. అదే జట్టుకు చెందిన మరో గ్రాండ్ మాస్టర్ అభిజీత్ గుప్తా యూపికి చెందిన ఐఎం ఎలెక్ట్ అజయ్ సంతోష్ పర్వతరెడ్డిపై విజయం సాధించాడు. దీంతో శశికిరణ్, అభిజీత్‌లు చెరో ఏడు పాయింట్లతో టాప్‌లో నిలిచారు. వీరికి సగం పాయింట్ వెనుక ఆరు మంది ఆటగాళ్ళు(తమిళనాడు జీఎం ఇనియన్, రైల్వేస్ జీఎం దీపన్ చక్రవర్తి, నలుగురు ఐఎంలు) ఉన్నారు. రూయ్ లోపెజ్ గేమ్‌లో శశికిరణ్, దీప్‌పావుల నిర్మాణాన్ని కుదిపేసి పై చేయి సాధించాడు. చివరల్లో జరిగిన క్వీన్, మైనర్ పీస్ పోరులో దీప్ చేసిన తప్పు చెక్‌తో శశి సులభంగా గెలిచాడు. చెక్‌మేట్ లేదా క్వీన్ నష్టం తప్పదని గ్రహించిన దీప్ రాజీనామాచేశాడు. ఐఎం అజయ్‌తో జరిగిన కింగ్స్ ఇండియన్ డిఫెన్స్ మ్యాచ్‌లో అభిజీత్ నిరంతర దాడి చేస్తూ, 68మూవ్‌లలో విజయం సాధించాడు. ఐదుసార్లు కామన్వెల్త్ విజేత అయిన సూర్యశేఖర్ గంగూలి అయితే వరుసగా నాలుగోసారి డ్రాకే పరిమితమయ్యాడు. ఈ రౌండ్‌లో రైల్వేస్ ఐఎం ఎస్.నితన్తో రూయ్ లోపెజ్ గేమ్‌లో పాయింట్ పంచుకున్నాడు.

## డాక్టర్ రాజా వెంకట నాగేంద్రకుమార్‌కు డిఎస్సీలో ఉద్యోగం

పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణానికి చెందిన ఆరవీటి వెంకట రామచంద్రుడు-మహాలక్ష్మి దంపతులు ద్వితీయ పుత్రుడు డాక్టర్ ఆరవీటి రాజా వెంకట



నాగేంద్రకుమార్ ఇటీవల కూటమి ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీలో ఉద్యోగాన్ని సంపాదించారు. ఇటీవల జరిగిన డిఎస్సీ నియామక పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకొన్నారు. ఒకటో తరగతి నుంచి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే విద్యనభ్యసించి విశేష ప్రతిభ కనబరిచారు. అనేక విశ్వవిద్యాలయాలు ఆరవీటి రాజా వెంకట నాగేంద్రకుమార్ ప్రతిభకు బంగారు పతకాలను వివిధ సందర్భాలలో అందజేశాయి. సాహిత్య అకాడమీ యువ పురస్కారాలు అందుకున్న యువ కవులు వ్రాసిన ఏడు పుస్తకాలపై సాహిత్య, సాంస్కృతిక, సామాజిక విషయాలపై రీసెర్చ్ చేసి డాక్టరేట్ పట్టా కూడా పొందారు. డిఎస్సీ పరీక్షలో మంచి మార్కులు సాధించి పిజిటి సంస్కృతంలో నాలుగవ ర్యాంకు, టిజిటి సంస్కృతంలో 10వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన ఆరవీటిని అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ కమిటి ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు ఆరవీటి ప్రతిభను కొనియాడారు. అనంతరం దుశ్శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో తాటికొండ శివరామకృష్ణ, పోలిశెట్టి వెంకట సుబ్బారావు, కొమ్మూరి భీమేశ్వరరావు, తాటికొండ ఉమామహేశ్వరరావు, మద్దాలి నాగేశ్వరరావు, భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాసరావు, షణ్ముఖరాజ్‌కుమార్, ఆర్ఎస్‌సి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## పిజీఆర్ఎస్‌కు ఆరు అర్జీలు

పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్‌కు ఆరు అర్జీలు అందినట్లు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ తెలిపారు. అందులో రెవెన్యూకు సంబంధించి-1, సర్వేకి సంబంధించి-2, మునిసిపాలిటీకి సంబంధించి-1, విద్యుత్‌శాఖకు సంబందించి-1, సౌండ్ అండ్ ఎయిర్ పొల్యూషన్ డిపార్టుమెంట్‌కు-1 అందినట్లు చెప్పారు. పరిష్కారం కోసం ఆయా అర్జీలను సంబంధిత శాఖాధికారులకు పంపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఓ నారాయణరావు, కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి జవాబు చెప్పాలి



పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఛాతిలో కాల్చి చంపుతాం అంటూ బెదిరంపులకు దిగిన ప్రింటూ మహాదేవ్ వ్యాఖ్యలపై బిజెపి పార్టీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ డిమాండ్ చేశారు. బిజెపి అధికార ప్రతినిధి ప్రింటూ మహాదేవ్ కేరళలోని ఒక వార్తా చానల్ డిబేట్‌లో మాట్లాడుతూ రాహుల్‌గాంధీ హత్య దారుణంగా ఉండబోతుందంటూ చేసిన వ్యాఖ్యలపై దిలీప్ మాట్లాడుతూ రాహుల్‌ను అతికిరాతకంగా చంపుతామన్న మహాదేవ్ వ్యాఖ్యలు బిజెపి వ్యాఖ్యలుగానే పరిగణిస్తున్నామని, ఇంటువంటి కిరాతకులను బిజెపి పెంచిపోషిస్తుందని, బిజెపి ఆర్ఎస్ఎస్ దారుణాలను ఒక్కొక్కటిగా బయటపెడుతున్న రాహుల్‌పై బిజెపి ఎంత క్రూరంగా ఉందో మహాదేవ్ వ్యాఖ్యలతో తేటతెల్లమవుతుందన్నారు. 1984లో దేశ అంతర్గత భద్రతకై ఇందిరాగాంధీ ఇలానే దుండగుల దుశ్చర్యలకు బలయ్యారని, 1991లో రాహుల్ తండ్రి రాజీవ్‌ను ఎల్టీటిఈ ఉగ్రమూకలు బలితీసుకున్నాయని దిలీప్ గుర్తు చేశారు.

## బులియన్ మర్చంట్స్ వర్తకులకు అండగా ఉంటాం

పొన్నూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త: బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులకు తాను అండగా ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



భరోసా ఇచ్చారు. బులియన్, జ్యూయలరీ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని సోమవారం రాత్రి ఆయన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ గత 50ఏళ్ళుగా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్‌తో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. రాష్ట్ర బులియన్ జ్యువెలరీ డైమండ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కపిలవాయి విజయకుమార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంకా మల్లికార్జునరావు, కార్యదర్శి షేక్ అలీషా, మాజీ అధ్యక్షుడు షేక్ బాబుసాహెబ్, వెదురుపర్తి లక్ష్మణమూర్తి, సయ్యద్ ఖయ్యూం, షేక్ మగ్బుల్, షేక్ బాజ్జి సయ్యద్ గౌస్, ఆలపాటి ఓంకారనాథ్, షేక్ షఫాయితుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థికవృద్ధి-రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమే సిఎం జీఎస్టీ2.0ని ప్రోత్సహిస్తున్నారు : ప్రత్తిపాటి



చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: 2047 నాటికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న నిర్దేశిత లక్ష్యాల సాధనకు నూతన జీఎస్టీ సంస్కరణలు, ముఖ్యమంత్రి ప్రజలకోసం అమలు చేస్తున్న సూపర్-6 పథకాలు శక్తివంతంగా పనిచేస్తాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం పట్టణంలో జరిగిన జీఎస్టీ ఉత్సవ్ కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

**జీఎస్టీ విప్లవాత్మక సంస్కరణలను చంద్రబాబు ముందే ఊహించారు**

రాష్ట్ర ఆదాయం కంటే దేశ ఆర్థిక ప్రగతి, రాష్ట్రంలోని ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యమిచ్చే జీఎస్టీ 2.0ను ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారన్నారు. దానిలో బాగంగా ప్రజల అవగాహనకోసం సూపర్ జీఎస్టీ పేరుతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంని తెలిపారు. జీఎస్టీ శ్లాబుల తగ్గింపు నిర్ణయంలో ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి చంద్రబాబు విలువైన సలహాలు, సూచనలు అందించినట్లు తెలిపారు. ప్రధాని మోదీ నిర్ణయం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి పెరగటంతోపాటు పండుగల వేళ ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. నిత్యావసరాలతో పాటు గృహోపకరణాలు,మెడిసిన్స్‌పై ధరలు తగ్గడం ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు. నాలుగు శ్లాబులను రెండు శ్లాబులకే పరిమితం చేయడం,కొత్త జీఎస్టీ సంస్కరణల పట్ల ప్రజలకు కలిగే లబ్దిని కూటమి ప్రభుత్వం స్వాగతిస్తుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపు ఫలాలు ప్రజలు అనుభవిస్తున్నారు అనటానికి రాష్ట్రంలో పెరిగిన వాహనాల కొనుగోళ్లు అని ప్రత్తిపాటి ఉదాహరణగా తెలిపారు.

**భారత్ ఏ దేశానికి లొంగదని మోదీ ఇప్పటికే ప్రపంచానికి చాటి చెప్పారు**

భారత్‌ను శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దడంలో ప్రధాని మోదీ విజయవంతమయ్యారని ప్రత్తిపాటి అన్నారు. ఏదేశపు ఒత్తిళ్లకు, బెదిరింపులకు భారత్ లొంగదని, ఇప్పటికే ప్రపంచానికి మోదీ చాటిచెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. దేవంలో 28 రాష్ట్రాలుండగా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు ఏపి వైపు చూడటానికి కారణం చంద్రబాబుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ అని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబుకు బ్రాండ్ ఇమేజ్‌తో పాటు ప్రభుత్వ సహకారం కూడా ప్రధాన కారణమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలపై ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి స్వయంగా ప్రధాని మోదీ వచ్చేనెల అక్టోబర్ 16వ తేదిన కర్నూలుకు రానున్నారని తెలిపారు. ఆ రోజు రాష్ట్రస్థాయిలో నిర్వహించే ర్యాలీలో కూటమి పార్టీల శ్రేణులు భారీస్థాయిలో పాల్గొనాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తమాసు శ్రీనివాసరావు, ఆరికట్ల కోటేశ్వరరావు టిడిపి పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు,టిడిపి నాయకులు మద్దూరి వీరారెడ్డి, కొత్త కోటేశ్వరరావు, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరి జిల్లా జెసి వెంకటేశ్వర్లు



చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా భాధ్యతలు స్వీకరించిన మొగిలి వెంకటేశ్వర్లు అనంతరం మాజీమంత్రి ప్రత్తిపాటిని ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి ఆయనకు శాలువా వేసి సత్కరించి అభినందనలు తెలియచేశారు. కాగా మొగిలి వెంకటేశ్వర్లు చిలకలూరిపేట ప్రాంతానికి చెందినవారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, పి వెంకటేశ్వరరావు, పట్టణ సిఐ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నేత వెంకటసుబ్బారావుకు నివాళి



చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: మండలంలోని తాతపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఇంటూరి వెంకటసుబ్బారావు ఇటీవల మృతిచెందారు. కాగా వారి నివాసానికి మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి వెంకటసుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, గ్రామ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## తెదేపా నేత నాగరాజు దంపతులకు ప్రత్తిపాటి పరామర్శ




చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: పట్టణంలోని 26వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అన్నపరెడ్డి నాగరాజు దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి నాగరాజు దంపతులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాటితో పాటు చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టిడిపి నాయకులు బేరింగ్ మౌలిలి, వార్డు నాయకులు పాల్గొని పరామర్శించారు.

## శరన్నవరాత్రుల పూజలు




చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: పట్టణంలోని గడియారస్తంభం సెంటర్ వద్ద దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు, టిడిపి కార్యకర్తలు ఏర్పాటుచేసిన అమ్మవారి పందిరిలో మండప కమిటివారు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజలలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టిడిపి నాయకులు కందుల రమణ, బేరింగ్ మౌలిలి, బాలాజీ సింగ్, గుర్రం సాంబశివరావు, కొత్త కోటేశ్వరరావు, పసుమర్తి రాము, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నేత పూసల యోగేశ్వరరావుకు ఘననివాళి




చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: మండలంలోని బొప్పూడి గ్రామ వాస్తవ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పూసల యోగేశ్వరరావు (81) సోమవారం ఉదయం మృతిచెందారు. గత వారంరోజులుగా అనారోగ్యానికి గురై స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం ఆసుపత్రినుంచి పట్టణంలోని పండరీపురంలో ఉన్న వారి నివాసానికి వచ్చారు. సోమవారం ఉదయం తిరిగి అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రికి కుటుంబసభ్యులు తీసుకొని వెళ్లారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. కాగా ఆయన భౌతిక కాయాన్ని వారి స్వగ్రామమైన బొప్పూడి గ్రామంలోని వారి నివాసానికి తరలించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ బొప్పూడి గ్రామం వెళ్లి యోగేశ్వరరావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. చిలకలూరిపేట కాకతీయ సేవాసమితి సభ్యుడైన పూసల యోగేశ్వరరావు భౌతికకాయాన్ని సేవాసమితి సభ్యులు సందర్శించి నివాళులు అర్పించారు.

## చైతన్య ఎలీట్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస వేడుక



చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: జ్ఞానసరస్వతీదేవి అమ్మవారి పుట్టినరోజు మూలా నక్షత్రం సందర్భంగా పట్టణంలోని గాంధీపేటలో ఉన్న చైతన్య ఎలీట్ పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్ ఈవి గిరీష్‌బాబు కుటుంబసభ్యులతో కలసి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. తొలుత గాయత్రి హోమం నిర్వహించి, అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీదేవి అమ్మవారి పాదాలచెంత పూజింపబడిన పలకలు, బలపాలు, పసుపు, కుంకుమ, అక్షింతలు చిన్నారులకు బహుకరించి వారి తల్లిదండ్రుల సమక్షంలో వేదపండితులచే అక్షరాభ్యాసం గావించారు

## తహశీల్దార్ కార్యాలయంలో జీఎస్‌టి పోస్టర్ ఆవిష్కరణ



చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ప్రధాన సంస్కరణలలో బాగంగా జిఎస్‌టి అనేక వస్తువులపై తగ్గించి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. సోమవారం వినియోగదారుల సంఘం పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు రూపొందించిన జీఎస్‌టి పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగ దారుల సంఘం ప్రజలలో జీఎస్‌టి తగ్గింపు సందేశాన్ని కరపత్రికల ద్వారా వాణిజ్య కూడళ్లలో ప్రచారం చేయడం జరిగిందని చెప్పారు. పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా జిఎస్‌టి క్యాలిక్యులేటర్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవినాయక్, విక్రం, విద్యాసాగర్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆటోనగర్‌పై కలెక్టర్‌కు ఎమ్మెల్యే వినతి



నరసరావుపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలో ఆటోనగర్ నిర్మాణానికి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కృతికాశుక్లాను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు. ఈ మేరకు వినతిపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పట్టణంలో ఆటోనగర్ ప్రాజెక్ట్ ప్రతిపాదనల దశలోనే ఆగిపోయిందన్నారు. స్థల కేటాయింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధుల ద్వారా సహకారం అందించాలన్నారు. స్థల కేటాయింపు విషయంలో జాప్యం జరగకుండా చూడాలన్నారు. ఆటోరిక్షా డ్రైవర్లు, మెకానిక్‌లు, చిరు వ్యాపారులు, మెకానిక్‌లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటోనగర్ ఏర్పాటుతో ఎన్నో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అదే విధంగా రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్యం వంటి రంగాలలో డిఎంఎఫ్ నిధులను ఉపయోగించాలన్నారు. పల్నాడు జిల్లాలో మైనింగ్ కార్యకలాపాలు ఎక్కువగా ఉన్నందున ఈ నిధులు స్థానిక సంస్థల వినియోగానికి వినియోగించాలన్నారు. జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభ్యర్థనలపై సానుకూలంగా స్పందించారు. ఉప్పలపాడు గ్రామ పరిధిలో ఆటోనగర్ ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## ఎమ్మెల్యేలు 'కన్నా', డాక్టర్ అరవింద్‌బాబు భేటీ



నరసరావుపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : నరసరావుపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణల సోమవారం భేటీ అయ్యారు. నియోజకవర్గాలలో అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు. రెండు నియోజకవర్గాలలో నిధులకు సంబంధించి చర్చించారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు, సాగునీరు, విద్య, వైద్యం వంటి అంశాలతో పాటు ప్రజా సంక్షేమానికి సంబంధించిన వివిధ ప్రాజెక్ట్‌లపై వారు చర్చించారు. రెండు నియోజకవర్గాలలో సమన్వయంతో అభివృద్ధి పనులను మరింత పటిష్ఠం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను డాక్టర్ చదలవాడ ఆదిత్య, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు ఘనంగా సత్కరించారు.

**నరసరావుపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ...**

పట్టణంలోని 12వ వార్డు పరిధిలో ఉన్న షాలేంనగర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది స్థానికుల సహకారంతో స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యాలను సాకారం చేసే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానికులలో స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ప్రజల సహకారంతోనే స్వచ్ఛ నరసరావుపేట సాధించగల్గుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

## గుండెను పదిలంగా కాపాడుకోవాలి : డాక్టర్ కారసాని



నరసరావుపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : గుండెను వయస్సుతో నిమిత్తం లేకుండా పదిలంగా కాపాడుకోవాలి మహాత్మాగాంధీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి అన్నారు. చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోగల్గుతామని సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన తెలిపారు. ప్రతి ఐదు అకాల మరణాలలో ఒకటి గుండెజబ్బుల వల్ల ఉండటం బాధాకరమన్నారు. వీలైనంత వరకు మెట్లు ఎక్కడం, దిగడం చేయాలన్నారు. లిఫ్ట్‌ను తక్కువగా ఉపయోగించాలన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న అడుగులు వేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. నిలబడి సాధ్యమైనంత సమయాన్ని గడపాలన్నారు. క్రమబద్ధమైన వ్యాయామం చేయాలన్నారు. ఫాస్టింగ్ షుగర్ వందలోపు ఉండాలని, కొలెస్ట్రాల్ వందలోపు మెయిన్‌టెన్ చేయాలని వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మహాత్మాగాంధీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## డిజిటల్ బుక్ పార్టీ కార్యకర్తలకు శ్రీరామరక్ష : డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తల కోసం తీసుకువచ్చిన డిజిటల్ బుక్ పార్టీ శ్రేణులకు శ్రీరామరక్ష అని వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో డిజిటల్ బుక్ కరపత్రాలను ఆవిష్కరించారు. టిడిపి నాయకులు భ్రమలు వీడాలన్నారు. 2029లో ఖచ్చితంగా వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యకర్తలను ఇబ్బంది పెట్టినవారిపై చర్యలు ఉంటాయన్నారు. పార్టీ కార్యకర్తల అనుమతులు లేకుండా ఇతర పార్టీలలో ఉన్నవారిని వైఎస్సార్‌సీపీలోకి తీసుకోబోమన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలపై గంజాయి కేసులు బనాయించిన పోలీస్ అధికారులను వదిలిపెట్టేది లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిజిటల్ బుక్‌లో ఫిర్యాదులపై ప్రత్యేక బృందాలతో విచారణ జరిపి చట్టం ముందు నిలబెడతామన్నారు. సచివాలయ ఉద్యోగులను, అంగన్‌వాడీ కార్యకర్తలను టిడిపి నాయకులు వేధిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

## నాగన్నకుంటలో భార్య, అత్త పై కత్తులతో దాడి

సత్తెనపల్లి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : పట్టణంలోని నాగన్నకుంటలో భార్య, అత్త పై కత్తులతో దాడి సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఫాతిమా సత్తెనపల్లిలోని నాగన్నకుంటలో తల్లిదండ్రుల





వద్ద ఉంటుంది. సయ్యద్ ఫాతిమా, ఇలియాజ్ అనే దంపతులకు 7 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొన్నేళ్ళుగా సజావుగా సాగిన వీరి జీవనం కొద్దికాలంగా భార్యభర్తల మధ్య తరచూ వాగ్వివాదం మధ్య కొనసాగుతుంది. ఒకరికొకరు దూరంగా ఉంటున్నారు. కోర్టులో సైతం కేసు నడుస్తుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 27వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో మా అమ్మమ్మకు హార్ట్ ఎటాక్ వస్తే స్థానిక హాస్పటల్‌కు వెళ్ళే సమయంలో నా భర్త ఇలియాజ్‌తో పాటు మరో నలుగురు వ్యక్తులు మా ఇంటి దగ్గరకు వచ్చి దాడి చేసి తనను చంపపోయేసరికి మా అమ్మ, పిన్ని అడ్డం రావడంతో వాళ్ళ మీద కత్తులతో దాడి చేశారని ఫాతిమా పేర్కొంది. ఈ సంఘటనలో మా అమ్మ చేతికి 15 కుట్లు, అలాగే మా పిన్ని చెయ్యి విరిగిందని డాక్టర్లు చెబితే తాను, ఫాతిమా పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. తమకు సయ్యద్ ఇలియాజ్‌తో ప్రాణహాని ఉందని, పోలీసు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అరుగురు కోత ముక్క నిర్వాహకుల అరెస్ట్



యడ్లపాడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : మండల పరిధిలోని దింతెనపాడు గ్రామంలో కోతముక్క స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై టి శివరామకృష్ణ వివరిస్తూ గ్రామంలో కోతముక్క అడుతున్న సమాచారం అందటంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించటం జరిగిందని, ఇందులో అరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5200నగదును స్వాదీనం పర్చుకోవటం జరిగిందన్నారు. వీరందరిపై కేసులు నమోదు చేటయం జరుగుతుందన్నారు.

## శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుగాలీ మహిళలకు చీరలు పంపిణీ: జీ.వీ

వినుకొండ,సెప్టెంబర్29,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గ ప్రజలు దసరా,దీపావళి పండగలను ఆనందంగా నిర్వహించుకోవాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శుభాకాంక్షలు





తెలియజేశారు. సోమవారం స్థానిక విఠంరాజుపల్లి వద్ద గల శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ కార్యాలయంలో విజయదశమి వేడుకలు,సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట అవగాహన సదస్సు నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యేలా జీ.వీ వివరించారు. జగన్ హయాంలో అసమర్థ విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలపై పన్నులు భారం పెరిగి తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. ప్రస్తుతం జీఎస్టీ సంస్కరణల వల్ల అన్ని వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండగ కానుకగా సుగాలీ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. జీ.వీ సుగాలీ సాంప్రదాయ వస్త్రాలు ధరించి ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ పండగను సంతోషంగా జరుపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.బీజేపీ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరి శశికుమార్ అధ్యక్షతన పట్టణంలోని తిమ్మాయిపాలెం రోడ్డులోని వై కన్వెన్షన్ హాలు నందు విశ్వకవి గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు ప్రఖ్యాత కవులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి సనా ్మనించారు. జాషువా రచనల వల్ల సమాజంలో ఒనగూరిన ప్రయోజనాలను కొనియాడారు. కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదరి ్శ,సేవా పక్వాడ్,జిల్లా కన్వీనర్ కట్టా సుబ్బారావు,పట్టణ సేవా పక్వాడ్ ఇంచార్జి గుడిపాటి చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు కోట వెంకట సుధాకర్,రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాపు-జీపు ఢీ కొన్న ఘటన



వినుకొండ,సెప్టెంబర్29,ప్రభాతవార్త: మండంలోని విఠంరాజుపల్లి వద్ద కారు-జీపు ఢీ కొన్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే సున్నిపెంట నుంచి రెండు కమాండర్ జీపులు ఒకదాని వెనుక మరొకటి చిలకలూరిపేట వైపుగా వెళ్తున్న క్రమంలో ఎదురుగా మార్కాపురం వైపుగా వస్తున్న కారు విఠంరాజుపల్లి సమీపంలో ఢీ కొన్నాయి. జీపులో ప్రమాణిస్తున్న కిషోర్,వలి తీవ్ర గాయలపాలైయ్యారు. క్షతగాత్రులను హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## ఈపూరు ఎక్సైజ్ పరిధిలోని గ్రామాల్లో తనిఖీలు



ఈపూరు,సెప్టెంబర్29,ప్రభాతవార్త: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అనుమానాస్పద గ్రామాల్లో సోమవారం తనిఖీలు చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల్లో మద్యం కొనుగోలు చేయాలన్నారు. ఎక్సైజ్ సంబంధిత నేరాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు తమకు తెలియజేయాలని తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరమని ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.

## భక్తిశ్రద్ధలతో దేవీశరన్నవరాత్రులు..

వినుకొండ,సెప్టెంబర్29,ప్రభాతవార్త: పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం 8వ రోజు అమ్మవారు శాకాంబరీదేవిగా భక్తులకు దర్శనమించారు. అమ్మవారికి రంగురంగుల కొబ్బరిబోండాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. బాలికలచే ప్రత్యేక భరతనాట్యం,కళ్యాణ మండపం ఆవరణలో మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పది రోజుల పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,కుంకుమార్చనలు,పూజా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బొన్నలగడ్డ బాబ్జి,గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల అమర్నాథ్,రెడ్డినగేష్‌బాబు,కోశాధికారి పెండ్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నూజెండ్లలో.......మండలంలోని రవ్వారం గ్రామ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం అమ్మవారు సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రధానాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు,పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పౌరహక్కులను తెలుసుకోవాలి: మార్కెట్‌యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణయాదవ్

నూజెండ్ల,సెప్టెంబర్29, ప్రభాతవార్త: మండలంలోని తలార్లపల్లి గ్రామ పంచాయితీ లోని రెడ్డిపాలెం ఎస్సీ కాలనీ నందు పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా సోమవారం నిర్వహించారు.




కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకో వాలన్నారు. పౌరహక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో మండల ఆర్ఐ సైదా,ఈవోపీఆర్డి సత్యనారాయణ,వీఆర్వో వెంకటరమణ,పోలయ్య,సర్వేయర్ భరత్,ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మూతడక వీరాచారి,గ్రామ తెదేపా అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం,నాయకులు రావిపూడి శ్రీను,ఫీల్డ్ అసిస్టెంట్ గురవయ్య,రమేష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్వోప్లాంట్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్



చిలకలూరిపేట,సెప్టెంబర్29,ప్రభాతవార్త: రాష్ట్రంలో డయేరియా కేసులు, గుంటూరు నగరపాలక సంస్థనందు గల ఆర్ఓ ప్లాంట్‌నందు క్లెప్సీయెల్లా బ్యాక్టీరియా గుర్తించడం జరిగింది. సదరు కలుషితమైన నీటిని తాగి ప్రజలు డయేరియా వ్యాధి బారిన పడినట్లుగా అధికారులు గుర్తించారు. దీని దృష్ట్యా చిలకలూరిపేట పట్టణంలోని ఆర్వో ప్లాంట్లను సోమవారం మున్సిపల్ కమీషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్వోప్లాంట్ నిర్వాహకులందరూ తమ ప్లాంట్‌లో నీటిని సేకరించి గుంటూరు రీజినల్ ల్యాబ్‌నందు ఫిజికల్, కెమికల్, బయోలాజికల్ టెస్టులు నిర్వహించి ఆ రిపోర్టులను పురపాలక సంఘంలో నివేదించాలని ఆదేశించారు. అలా చేయని ప్లాంట్లను మూసివేస్తామని కమీషనర్ పి శ్రీహరిబాబు హెచ్చరించారు.

## మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో అక్షరాభ్యాస వేడుకలు

చిలకలూరిపేటటౌన్,సెప్టెంబర్29,ప్రభాతవార్త: సరస్వతీదేవి అమ్మవారి పుట్టినరోజు మూలా నక్షత్రం సందర్భంగా పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత సరస్వతీ అమ్మవారికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాసరనుంచి తెప్పించిన పలకలు, బలపాలు, పుస్తకాలు, పెన్నులు, అక్షింతలు తల్లిదండ్రులకు అందచేసి వారిచేత చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి ప్రసూన,ఇన్‌చార్జి కరణం సుదారాణి, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



యడ్లపాడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త : శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు చదువుల తల్లి సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. బుద్ధిప్రదాయిని అయిన సరస్వతీ రూపంలో అమ్మవారిని దర్శించుకొని అరాధిస్తే బుద్ధి వికాసం, విద్యాలాభం కలుగుతాయని భక్తుల విశ్వాసం. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బోయపాలెం, తిమ్మాపురం, యడ్లపాడు, కొత్తపాలెం, లింగారావుపాలెం గ్రామాలలోని పార్వతీదేవి అమ్మవార్ల దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దమ్మాలపాడు గ్రామానికి చెందిన ప్రేమ జంట ఆత్మహత్య



సత్తెనపల్లి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని ముప్పాళ్ళ మండలం దమ్మాలపాడు గ్రామంలో సోమవారం విషాద సంఘటన చోటు చేసుకుంది. దమ్మాలపాడు గ్రామానికి చెందిన గోపి, తెనాలి మండలం అత్తోట గ్రామానికి చెందిన ప్రియాంకలు గత కొన్ని సంవత్సరాలుగా ఇద్దరు ప్రేమించుకుంటున్నారని స్థానికుల సమాచారం. అయితే వీరి ప్రేమ విషయాన్ని పెద్దలకు తెలియజేయడంతో పెద్దలు అభ్యంతరం తెలపడంతో ఆదివారం పేరేచర్ల వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగుదేశంపార్టీ నూతన అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

సత్తెనపల్లి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ నూతన అధ్యక్ష, కార్యదర్శుల నియామకాన్ని సోమవారం చేపట్టారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అధికారికంగా ప్రకటించారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని మండల, పట్టణ, ప్రధాన పార్టీ కమిటీల నియామకం జరిగింది. సత్తెనపల్లి రూరల్ మండల అధ్యక్షులుగా ఆళ్ళ అమరేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొదమల కోటేశ్వరరావు, రాజుపాలెం మండల అధ్యక్షులఉగా అంచుల నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా వాసా వేంకటేశ్వర్లు, నకరికల్లు మండల అధ్యక్షులుగా ఆవుల రాజు, వేల్పుల, నకరికల్లు మండల ప్రధాన కార్యదర్శిగా మాలపాటి మహంకాళిరావు, ముప్పాళ్ళ మండల అధ్యక్షులుగా బత్తుల నాగేశ్వరరావు, ముప్పాళ్ళ మండల ప్రధాన కార్యదర్శిగా తెల్లజర్ల వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులుగా షేక్ పెద మస్తాన్‌వలి, సత్తెనపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శిగా నూర్‌బాసా జానీబాబు నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన సభ్యులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్తీకమాసానికి దైద బిలంకు వసతుల కల్పన
## ఆలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

గురజాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః కార్తీక మాసానికి మండలంలోని దైద బిలంకు నూతన వసతులు కల్పించనున్నట్లు శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం దైద బిలంను ఆయన సందర్శించి బిలంలో వేంచేసియున్న శ్రీఅమరలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే యరపతినేనికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఆలయ కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారం, పులిపాడు సొసైటీ బ్యాంకు త్రీమెన్ కమిటిల ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం అన్ని వ్యవస్థలతోపాటు దేవాదాయ వ్యవస్థను కూడా తుంగలోకి తొక్కిందన్నారు. పర్యాటక కేంద్ర నిధులతో కోట్ల రూపాయలతో అబివృద్ధి చేశామని, గత వైకాపా ప్రభుత్వం రూ. 100 కూడా ఖర్చు పెట్టలేదని, కృష్ణానదిపై తెలంగాణ మద్యం తెప్పించారని మండిపడ్డారు. కార్తీకమాసంలో మరుగుదొడ్లు, ఘాట్లు వద్ద స్నానాలగదిలో అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కుడి కాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, ఆలయ పాలక మండలి చైర్మన్ వెంపటి సాంబశివరావు, పిఏస్ఎస్ చైర్మన్ మద్దినేని వీరయ్య, టీడీపీ నేతలు అడపా శ్రీనివాసరావు, ఆకుల పిచ్చయ్యగుప్తా, నేలవెల్లి బొల్లయ్య, గడిపూడి పెద్ద చెన్నయ్య, శివనాగు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఏన్జీవోస్ ఎన్నికల షెడ్యూల్ విడుదల



గురజాల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గురజాల తాలూకా యూనిట్ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం పట్టణంలోని ఎన్జీవో హోంలో అసోసియేషన్ నేతలు విడుదల చేశారు. అసోసియేషన్ పరిధిలో గురజాల, రెంటచింతల, కారంపూడి మండలాలు ఉండగా 356 మంది సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఆఫీసర్ జి బ్రహ్మేశ్వరరావు, తాలూకా అధ్యక్షుడు ఉన్నం హనుమంతురావు, సెక్రటరీ వేముల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, నాగరాజు, అంకమ్మరావు, అల్లం శ్రీనివాసరావు, ఇ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రజకులంతా ఐక్యంగా ఉండాలి



పిడుగురాళ్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః రజకులంతా ఐక్యంగా ఉండి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని ఆ సంఘ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో రజక సంఘీయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నూతన కమిటిని ఎన్నుకున్నారు. పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షునిగా ఇప్పర్ల నరసింహారావు, ఉపాధ్యక్షునిగా రాయదుర్గం గోపి, ప్రధాన కార్యదర్శిగా కంభంపాటి ముక్కంటి, సహాయ కార్యదర్శిగా కంభంపాటి అమరలింగయ్య, ట్రెజరర్‌గా రోజర్ల నాసరయ్య తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటికి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

## రూ.25 లక్షల వ్యయంతో గొట్టిపాళ్ల డొంకరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



వెల్దుర్తి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం వెల్దుర్తి మండలంలో మరొక అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టింది. 25 లక్షల వ్యయంతో నిర్మించే గొట్టిపాళ్లకు వెళ్లే డొంకరోడ్డు నిర్మాణానికి సోమవారం పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ సర్పంచి కేశిరెడ్డి వెంకటరెడ్డి, టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, జూలకంటి చిరంజీవిరెడ్డి, కాయితి భాస్కర్‌రెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద, మధ్య తరగతి వర్గాలకు జీఎస్టీ తగ్గింపు సూపర్ గిఫ్ట్



కారంపూడి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: దేశంలో దసరా పండుగ సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు తాము ఉపయోగించే నిత్యావసర సరుకులు, కొన్ని వస్తువులపై జీరో జీఎస్టీని, కొన్ని వస్తువులు, వాహనాలు ఇతరాలపై ఆయా వస్తువులను బట్టి 5శాతం, 12 శాతం జీఎస్టీని ప్రవేశపెట్టడంతో పేద మధ్య తరగతి ప్రజలకు వారు ఉపయోగించే సరుకులపై, వస్తువులపై జీఎస్టీ పన్నులు తగ్గాయి. కారంపూడి మండలంలోని గ్రామ కార్యదర్శులు, అధికారులు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా తెలియజేస్తున్నారు. జీఎస్టీ పన్నులపై అవగాహన లేని వారిని వ్యాపారస్తులు దోచుకోవడం వారి నైజం. ఏవైనా సరుకులు రేట్లు పెరగగానే దానికి రెండు రెట్లు పెంచుకునే వ్యాపారస్తులు రేట్లు తగ్గినప్పుడు మాత్రం తగ్గించకుండా తమ దోపిడీని కొనసాగిస్తూనే ఉన్నారు. చిల్లర సరుకులకు కొన్నింటికి అసలు జీఎస్టీ లేకుండా జీరో పర్సంట్‌గా కేంద్ర ప్రభుత్వం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అధికారులు గ్రామాల వెంట తిరుగుతూ ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా చైతన్యవంతం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రాయితీని వ్యాపారస్తులు ఎంత వరకు పన్నులను తగ్గించి ప్రజలను దోచుకు తినకుండా ఉంటారో వేచి చూడాల్సిందే.

## పవర్ లిఫ్టర్ షబీనా కి ప్రోత్సాహకం అందించిన రోటరీక్లబ్



తెనాలి టౌన్ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): "రోటరీ క్లబ్" తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షేక్ షబీన కు అవసరమైన ఎల్సిసి బెంచ్ షర్టును బహుకరించటం జరిగింది. సోమవారం రోటరీ క్లబ్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈదర వెంకట పూర్ణచంద్ మరియు క్లబ్ సెక్రటరీ గుమ్మడి వెంకట్ నారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్ మరియు ఇతర రోటరీ సభ్యులు పాల్గొని పవర్ లిఫ్టర్ కు ఎల్సిసి బెంచ్ షర్ట్ బహుకరించారు. దీనికి అవసరమైన రు. 22వేలను అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ సమకూర్చారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ, అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ షబినా కి గతంలో కూడా, రోటరీ క్లబ్ తరుపున క్రీడలకు, అవసరమైన ఆర్థికసహాయం అందించటం జరిగిందని తెలియజేశారు. అనంతరం పవర్ లిఫ్టర్ షేక్ సబీన మాట్లాడుతూ, జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నప్పుడు, అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న తెనాలి రోటరీ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన దర్శకుడు దిలీప్ రాజా:

తెనాలి టౌన్ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): తెనాలి టౌన్ సెప్టెంబర్29(ప్రభాతవార్త): ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు, వరసగా వస్తున్న వాయుగుండాలకు కాలవగట్టులపై నివసిస్తున్న నిరుపేద గిరిజనుల బ్రతుకులు అతలాకుతలం అయ్యాయని సినీ దర్శకుడు దిలీప్ రాజా ఆవేదన వ్యక్తచేశారు. రూరల్ మండలం నందివెలుగు కాలవగట్టుపై నిరాశ్రయులుగా జీవిస్తున్న నిరుపేద యానాది సామాజిక వర్గానికిచెందిన కుటుంబాలు చలిగాలుల నుండి రక్షణ పొంద్నేదుకు దుప్పట్లు, నిద్రించ్నేదుకు చాపలు ను ఆయన సోమవారం పంపిణీ చేశారు. ఈ సంద్నర్భగా దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ, ఇలాంటి నిరాశ్రయులు ఎక్కడెక్కడ నివాసిస్తున్నారో ప్రభుత్వం సర్వే చేసి, వారిని శాశ్విత గృహనిర్మాణాలకు లబ్దిదారులుగా చేయాలని, ప్రభుత్వానికి పాలకులకు మనవి చేస్తున్నానన్నారు. సరైన వసతులులేకుండా వర్షం వస్తే పిల్లలను ఒళ్ళో పెట్టుకుని, తెల్లవార్లు కాలం గడుపుతున్న యానాదుల జీవితంలో, వెలుగులు నింపాల్సి న నైతికబాధ్యత సంబంధిత అధికారులకుందని, దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్త చేశారు. ఈ పంపిణీ కార్యక్రమలో రావూరి సురేష్ బాబు, అంజలి పాల్గొన్నారు.



## దుర్గమ్మను దర్శించుకున్న విద్యుత్ బిసీ సంఘనేత



తెనాలి టౌన్ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): దేవిశరన్నవరాత్రుల సందర్భంగా, గుత్తావారిపాలెం పెద్దపులివర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని గాజులపేట నందు మట్టితో ఏర్పాటుచేసిన శ్రీకనకదుర్గమ్మ వారి విగ్రహానికి, గత 8 రోజులుగా, నిత్యం నైవేద్య ప్రసాదాలు పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్న, ఉప్పాల జయసందీప్ అభినందనీయుడని, విద్యుత్తు బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు పరిశ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దేవిశరన్నవరాత్రుల్లో భాగంగా 8వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపాకటాక్షాలు ప్రజలందరికీ ఎల్లవేళలా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు, ఈ సందర్భంగా 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారమునకు సంబంధించి, పట్టుచీర పూలమాలను, అమ్మవారికి బహుకరిస్తానని తెలియజేశారు. అలాగే. దసరాపండగ రోజున, అమ్మవారి పూజా కార్యక్రమాల అనంతరం గ్రామ ప్రజలు, అమ్మవారి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి ఊరేగింపులో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కాగలరని, పరిశ వెంకటేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పాల వసంత లక్ష్మి ్మ, ఉప్పాల శ్రీనివాసరావు, ఉప్పాల అఖిల్ సాయిచంద్, జంపని రామ్ గోపాల్, మోర్ల తులసినాగవీరకుమార్, ఉప్పాల యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పనిచేయని మూడోనేత్రం



తెనాలి టౌన్ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): పట్టణంలో సీసీ కెమెరాలు పూర్తిగా పనిచేయకపోవడం వల్ల నేరాల దర్యాప్తులో పోలీసులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో కెమెరాలు మాయం కావడం, మెయింటెనెన్స్ లేకపోవడం, వర్షం నీరు చేరడం వంటి కారణాల వల్ల కెమెరాలు మరమ్మతులు అవసరమవుతున్నాయని, రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయడం, మరమ్మతులు చేయడం కోసం చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం, హైకోర్టు కొన్ని కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం, ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పూర్తిగా పని చేయడం లేదన్న అంశాన్ని హైకోర్టు పరిణమించాయి. మరియు పోలీస్ స్టేషన్లలో 1,392 కెమెరాల్లో 1,001 మాత్రమే పని చేస్తున్నాయని, మిగతా కెమెరాల పని తీరుపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించిందని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి సీసీ కెమెరా లను పునరుద్దరించవలసిందిగా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిరసనల మధ్య కొనసాగిన కౌన్సిల్ సమావేశం



తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం, సోమవారం కౌన్సిల్ హాల్ నందు సభ్యుల నిరసనల మధ్య కొనసాగింది. చైర్పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన నిర్వహించిన సెప్టెంబర్ నెల సాధారణ సమావేశంలో, మొత్తం 42 అంశాలతో ఎజెండా రూపొందించారు. సమావేశం ప్రారంభం కాగానే పట్టణంలోని వివిధ సమస్యలపై సభ్యులు ముకుమ్మడిగా ప్రశ్నలు సంధించారు. 19వ వార్డు కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ నేత, పసుపులేటి త్రిమూర్తి మాట్లాడుతూ, ఇటీవల శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, మున్సిపల్ కార్యాలయం వెనుక, అసంపూర్తి మున్సిపల్ భవనం విషయమై రగడ మొదలైంది. ఎమ్మెల్సీ ఆలపాటి పరిశీలించి వారం గడుస్తున్న, నేటికీ భవనం వద్ద శుభ్రత చర్యలు చేపట్టకు పోవడంపై తెలుగుదేశం సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పి తప్పించుకుంటున్నారని మండిపడ్డారు. అనంతరం సభ్యులందరూ ప్రధానంగా వీధి కుక్కల సమస్యను ప్రస్తావించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో వీధి కుక్కలు సమస్య చాలా తీవ్రంగా ఉందని, ముఖ్యంగా అవి మహిళలు పిల్లలు వెంట పడుతూ ఉన్నాయని, ఎప్పుడు ఎటువైపు నుంచి వచ్చి కరుస్తాయో అని భయపడాల్సి వస్తుందని, ఇది చాలా తీవ్రమైన సమస్య అని దీనికి సత్వరమే నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై పట్టణ ఆరోగ్యాధికారి మొవ్వ ఏసుబాబు సమాధానమిస్తూ, వీధి కుక్కలు పట్టివేతకు సిబ్బందిని పిలిపిస్తున్నామని త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం పలువురు సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు రాక, కొత్తగా చేపట్టబోయే పనులకు ఎవ్వరు ముందుకు రావడంలేదని దీంతో పట్టణంలో అభివృద్ధి కొంటుపడుతుందని, ఈ విషయంపై కూడా చైర్మన్ సత్వరమే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఎ సమావేశంలో అన్ని శాఖల మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ రాజ్యాంగం ఎంతో కాలం సాగదు: శివకుమార్



తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని, అది ఎంతో కాలం సాగదని, ప్రజలు తిరగబడేరోజు వస్తుందని, మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని గంగానమ్మపేటలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పేరుతో వైసిపి కార్యకర్తలను వేధిస్తోందని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వైసిపి కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మాయమాటలతో కూటమి ప్రభుత్వం మభ్యపెట్టిందని, వారి తప్పులను ఎత్తి చూపుతున్న వైసిపి నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ, రాక్షసానందం పొందుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వంపై తిరగబడే రోజు త్వరలోనే వస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు కూటమి ప్రభుత్వంతో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేయవచ్చని, కార్యకర్తలు ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంపూడి వైసీపీ ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ఆవిష్కరణ



కారంపూడి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: కారంపూడి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ బుక్‌ను స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వల్ల అక్రమంగా, అన్యాయంగా ఇబ్బందులకు గురైనవారు డిజిటల్ బుక్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బంది పెట్టిన వారిపై తగు చర్యలు ఉంటాయని తెలిపారు. పల్నాడు జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి జాన్‌పాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు బొమ్మిన అల్లయ్య, మండల యూత్ అధ్యక్షులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ ఆరిఫ్, మండల మేధావుల సంఘం అధ్యక్షులు బొగ్గరపు నాగరాజు, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కొమెర అంకారావు, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్ని, మండల పార్టీ కార్యదర్శి దొంతా అంజి, ప్రభుకిషోర్, బత్తుల చిన్న అంజి, చిన్నోడు, సూరే వెంకటేశ్వర్లు, మండల ఐటీ విభాగం అధ్యక్షులు బంకా ఎజ్రా, భట్టువారిపల్లి సర్పంచ్ ఎ రువా కాశయ్య, సంపూర్ణ, గోగుల ప్రసాద్, చింతపల్లి ఎంపీటీసీ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవిగా అమ్మవారు





కారంపూడి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక కనకదుర్గమ్మవారి ఆలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మ వారిని అలంకార దాతలు డాక్టర్ వసంతరావు, సరోజినీ, మాధవి-పిచ్చయ్య, దినేష్, మహేశ్వరి, ప్రత్యూష కుటుంబ సభ్యులు సహకరించినట్లు ఆలయ అర్చకులు దిలీప్‌కుమార్ ఆచార్యులు తెలిపారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవ కమిటీ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసింది.

## దసరా సందర్భంగా 500 మందికి అక్షరాభ్యాసం



మాచర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: మాచర్ల మండల పరిధిలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, సతీమణి జున్నా పద్మావతి ఆధ్వర్యంలో సోమవారం మాతా అన్నపూర్ణేశ్వరి దేవాలయం, సాయిబాబా ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 500 మంది బాలబాలికలకు అక్షరాభ్యాసం చేయించి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు పాల్వాయి భాస్కర్, చిన్ని సత్యనారాయణ, వీర్నాల నాగేశ్వరరావు, రాచమడుగు వెంకటేశ్వర్లు, పందిరి బాలగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వీకుల భూమిని ఇప్పించాలంటూ తహశీల్దారుకు వినతి



మాచర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: మాచర్లలోని 18వ వార్డుకు చెందిన మాచర్ల రాజా తన నాయనమ్మ పేరు మీద ఉన్న భూమిని భూమిని తనకు ఇప్పించాలంటూ సోమవారం తహశీల్దారు కిరణ్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. మాచర్ల బాలమ్మ భర్త పేరు కోటయ్య అలియాస్ ముత్తయ్య పేరు మీద ఉన్న 1058 సర్వేనంబరులో ఉన్న 50 సెంట్ల భూమిని 1బి అడంగల్‌లో పేరుమార్చి తన పేరు మీద పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని తహశీల్దారును కోరారు. లెప్రసీ కాలనీ సమీపంలో తన పూర్వీకులు కొనుగోలు చేసిన 50 సెంట్ల భూమిని కొందరు కబ్జాదారులు నకిలీ పత్రాలు లింకు డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమించుకునే ప్రయత్నం చేశారన్నారు. తన నాయనమ్మ ఆ భూమిని ఎవరికీ విక్రయించలేదని మాచర్ల రాజా పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

## పొగాకు పంట వేయకుండా వ్యవసాయాధికారుల చర్యలు



మాచర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: మాచర్ల మండల పరిధిలో హెచ్‌డీ బ్లాక్ బార్లీ పొగాకు వేయకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ (రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖలు) బృందం ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ హెచ్‌డీ బ్లాక్ బార్లీ పొగాకు పంటను ఎవరూ సాగు చేయవద్దన్నారు. వైట్ బార్లీ పొగాకు సాగు చేసిన బాండ్ ఉంటేనే సాగు చేయాలని అదేవిధంగా పొగాకు ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సీఎం విద్యుత్తు ఛార్జీలు తగ్గించి మాట నిలబెట్టుకున్నారు: యాగంటి




మాచర్ల, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు మాట ఇచ్చిన ప్రకారం విద్యుత్తు ఛార్జీలు తగ్గించి సీఎం చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకున్నారని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న గత అయిదేళ్లలో విద్యుత్తు వ్యవస్థని భ్రష్టు పట్టించి, నష్టాల్లోకి నెట్టారన్నారు. స్వలాభం కోసం ఎక్కువ రేటుకు ప్రైవేటు రంగ సంస్థల నుంచి విద్యుత్తు కొనుగోలు చేసి ఆంధ్ర ప్రజల మీద భారీ ఎత్తున ఛార్జీలు వసూలు చేశారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు రంగాన్ని ప్రక్షాళన చేసి విద్యుత్తు లైన్లు మొత్తం కొత్తలైన్లు వేసి, లోవోల్టేజీ సమస్యను పరిష్కరించారన్నారు. తక్కువ రేటుకే విద్యుత్తు కొనుగోలు చేయడం ద్వారా సీఎం చంద్రబాబుకు ఉన్న పాలనా అనుభవం విద్యుత్తు శాఖని గాడిన పెట్టడంతో దాదాపు రూ. వెయ్యి కోట్లు ఆదాయం అయిందన్నారు. నవంబరు నెల నుంచి వినియోగదారులకు ప్రతి యూనిట్‌పై 13 పైసలు తగ్గించి ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. విద్యుత్తు వినియోగదారులకు రూ. 923 కోట్లు తిరిగి పంపిణీ అని ఆ డబ్బు నేరుగా ప్రజలకే చేరుతుందని ప్రజల పక్షాన ప్రభుత్వం అని మార్పు అంటే ఇది అని అప్పుల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్తు రంగం నుంచి నేడు దేశంలోనే అత్యంత సమర్థవంతమైన విద్యుత్తు రంగంగా రూపాంతరం చెందని యాగంటి పేర్కొన్నారు. ప్రభుత్వ సామర్థ్యం, పాలన, నిజాయితీతో కూడిన నిర్వహణ వల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు.

## పాటిబండ్ల గ్రామంలో వైద్య శిబిరం



పెదకూరపాడు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : మండలంలోని పాటిబండ్ల గ్రామంలో సోమవారం స్వస్తి నారీ ..స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రామ్‌గోపాల్‌రావు, పాటిబండ్ల శివమ్మ, టిడిపి సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, మండల తెలుగుయువత అధ్యక్షులు గళ్ళ శివనాగరాజు, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రధానమంత్రి మహిళల కోసం ఈ మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషమన్నారు. మహిళలందరూ వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాటిబండ్ల యోహాను, ఎస్.కె.బాబు, నీసు రమేష్, గుమ్మడి పుష్పలత, సయ్యద్ సుభాని, షేక్.కరిముల్లా, ఎస్.కె.షంషేర్, పాటిబండ్ల శివప్రసాద్, నూతక్కి బాల, గాదే ఈన్నారెడ్డి, ముత్యాల బాలస్వామి, పాటిబండ్ల రాయప్ప, పాటిబండ్ల రత్తయ్య, పాటిబండ్ల రాజారత్నం, మహిళలు పాల్గొన్నారు.

## జ్యూయలరీ షాపును ప్రారంభించిన ముంతాజ్



పెదకూరపాడు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : మండల కేంద్రమైన పెదకూరపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యూయలరీ షాపును సోమవారం పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి షేక్.ముంతాజ్ ప్రారంభించారు. ముందుగా ఆమె షాపు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రమైన పెదకూరపాడులో జ్యూయలరీ షాపును ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆభరణాలను అందుబాటులో తీసుకువచ్చిన నిర్వాహకులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## దసరా ఉత్సవాలు



అమరావతి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : మండలంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమరావతిలోని అమరేశ్వరస్వామి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా సోమవారం శ్రీ బాల చాముండేశ్వరి అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## శ్రీసరస్వతీదేవిగా దుర్గామాత దర్శనం



తెనాలి మున్సిపాలిటీ సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ఎనిమిదో రోజు, సోమవారం శ్రీ కనకదుర్గ అమ్మవారు, శ్రీ సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని పలు ఆలయాల్లో ఉదయం నుండి విశేషపూజా కార్యక్రమాలతో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం అమ్మవారి జన్మదినమైన మూలా నక్షత్రం కావటం చేత విశేషంగా అలంకరణ చేశారు అష్టలక్షి ్మ అమ్మవారి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం, శివాజీ చౌక్ ప్రాంతంలోని శ్రీ కాళికామాత దేవస్థానం, అలాగే దేవిచౌక్ ప్రాంతంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానం, ఇంకా పలు దేవాలయాల్లోని అమ్మవారి ఆలయాల్లో, అమ్మవారి దివ్యశోభ, ఉత్సవాల వైభవాన్ని చాటి చెబుతున్నాయి.

MN 9_30-9Pg5.qxd 9/29/2025 10:38 PM Page 1



# ఢాకా నియోజకవర్గంలో 80 వేల ముస్లిం ఓట్లు తొలగింపు..

### బిజెపి స్థానిక నాయకుల నుంచే సిఇఒకు ఫిర్యాదులు





**పాట్నా, సెప్టెంబరు 29:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓట్‌చోరీ నినాదం మరింతగా ఊపందుకుంది. ఎన్నికల్లో ఒకే ఒక్క నియోజకవర్గంలో ఉన్న ముస్లిం ఓటర్లను భారీ సంఖ్యలో తొలగించాలని బిజెపినుంచే ఎన్నికల సంఘానికి డిమాండ్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఆధారాలతోసహా విపక్షాలు ఎన్నికల సంఘానికి నివేదించాయి. తూర్పుచంపారన్ జిల్లాలోని ఢాకా నియోజకవర్గంలో సుమారు 80వేల మంది ముస్లిం ఓటర్లను జాబితాలనుంచి తొలగించారన్న దుమారం రేగింది. ఇందుకు సంబంధించి ఈ ఓట్లు తొలగించాలని బిజెపి పాట్నాలోని రాష్ట్ర కార్యాలయంనుంచే లేఖ వచ్చిందని ఎన్నికల సిఇఒకు ఈ లేఖను పంపిస్తూ వారంతా భారతీయ ముస్లింలు కాదని, బోగస్ ఓట్లని తొలగించాలని డిమాండ్‌చేసినట్లు తేలింది. కాషాయపార్టీ బూత్ స్థాయి ఏజెంట్ ధీరజ్‌కుమార్, బిజెపి ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకకుడు పవన్‌కుమార్‌జైస్వాల్‌లనుంచి కూడా ఈసికి ఇవే డిమాండ్లు వచ్చాయని తేలింది. ఓటర్ల జాబితానుంచి 130 మంది ముస్లింల ఓట్లు తొలుత తొలగించారు. ముసాయిదా జాబితా ప్రకటించేందుకు ముందే ఈ తొలగింపు జరిగింది. బీహార్‌లో నిర్వహించిన సర్‌మరింత వివాదాస్పదం అయిందనడానికి ఇదే ఉదాహరణ. ఆగస్టు 19 నుంచి ఈ ఓట్ల తొలగింపు యధేచ్ఛగా సాగిందని విపక్షాలు ఆరోపించాయి. ఢాకాలోని బూత్ స్థాయి ఏజెంట్ తాను ఇచ్చిన ఆధారాలన్నీ సమగ్ర పరిశీలన తర్వాతనే చేసామని ప్రజాప్రాతినిధ్య చట్టం 1950కింద అవసరమైతే శిక్షార్హం ఉన్న సెక్షన్ 31గురించి కూడా తనకు తెలుసునని అన్నారు. ధీరజ్‌కుమార్ ఒక్కరే 78,384ముస్లిం ఓట్లు తొలగించాలని సిఇఒకు ఫిర్యాదులు చేసారు. ఫిర్యాదుతోపాటు వారి పేర్లు ఎపిక్ నంబర్లు కూడా ఇచ్చారు. ఆ తర్వాత బిజెపి స్టేట్ ఆఫీస్‌నుంచి కూడా సిఇఒకు లేఖ వెళ్లింది. ఈ మొత్తం ఓటర్లను తొలగించాలని వీరంతా భారతీయ పౌరులు కాదని తెలిపింది. బీహార్ ఎన్నికల మేనేజ్‌మెంట్ విభాగం తిరుహత్ ప్రమండల్ ప్రభారి నుంచి లోకేష్ అనే పేరుతో ఈ లేఖ వచ్చింది. అయితే తర్వాత ఆరాతీస్తే లోకేష్ అనవారి పేరు పార్టీ ఆఫీసులోనే ఎవ్వరూ లేరని తేలింది. అయితే బిఎల్‌ఎ దాఖలుచేసిన లేఖను మాత్రం బిజెపి నాయకులు కొట్టివేయలేక పోతున్నారు. ఢాకా ఎమ్మెల్యే పవన్ జైస్వాల్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే 80వేల ముస్లిం ఓట్లను తొలగించే కుట్రలు చేసారని ఫుల్వారియా పంచాయత్ సర్పంచ్ ఫిరజ్ ఆలమ్ పేర్కొన్నారు. అలాగే బిజెపి ఫిర్యాదులో చందన్‌బారా గ్రామంలో కూడా ఐదువేల ఓట్లు తొలగించాలని సూచించారు. ఢాకా నియోజకవర్గం ఇండోనేపాల్ సరిహద్దులో ఉంది. వాస్తవానికి కాంగ్రెస్ పట్టున్న ఈ ప్రాంతంలో తర్వాత ఆర్జేడి పట్టుసాధించింది. ఆతర్వాత బిజెపి చేతుల్లోకి వెళ్లింది.

## హోంవర్క్ చేయలేదని విద్యార్థిని తలకిందులుగా వేలాడదీసి చిత్రహింసలు

**పానిపట్, సెప్టెంబరు 29:** హర్యానా రాష్ట్రంలో దారుణ ఘటన చోటు చేసుకుంది.



హోమ్‌వర్క్ చేయలేదన్న కారణంతో ఓ చిన్నారిని కిటికీకి తలకిందలుగా వేలాడదీసి చితకబాదారు. ఈ అమానవీయ ఘటన పానిపట్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చోటు చేసుకుంది. ముఖిజా కాలనీకి చెందిన ఓ కుటుంబం తన ఏడేళ్ల బాలుడిని స్థానిక ప్రైవేట్ పాఠశాల లో చేర్పించింది. రెండో తరగతి చదువుతున్న ఆ చిన్నారి హోమ్‌వర్క్ పూర్తి చేయకపోవడంతో ప్రిన్సిపాల్ రీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. స్కూల్లో డ్రైవర్‌గా పనిచేస్తున్న అజయ్ అనే వ్యక్తికి చిన్నారిని శిక్షించమని ఆదేశించింది. ప్రిన్సిపాల్ ఆదేశాలతో సదరు డ్రైవర్ బాలుడిని తాళ్లతో పాఠశాల కిటికీకి తలకిందులుగా వేలాడదీశాడు. అనంతరం చిన్నారిని దారుణంగా కొట్టాడు. అంతటితో ఆగని అజయ్ చిన్నారిని కొడుతున్న దృష్యాలను తమ ఫ్రెండ్స్‌కు వీడియో కాల్ చేసి మరీ పైశాచిక ఆనందాన్ని పొందాడు. ఈ తతంగాన్ని అక్కడే ఉన్న వారు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయగా అదికాస్తా ప్రస్తుతం వైరల్‌గా మారింది. అంతేకాదు, పాఠశాల ప్రిన్సిపాల్ రీనా స్వయంగా చిన్న పిల్లల్ని కొడుతున్న వీడియో కూడా బయటకు వచ్చింది. ఈ వీడియోలు బయటకు రావడంతో స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతపై ఆందోళనలను రేకెత్తించింది. పలుసార్లు పిల్లలను శిక్షగా టాయిలెట్లను కూడా శుభ్రం చేయిస్తున్నారని పలువురు ఆరోపించారు. ఈ అమానవీయ ఘటనపై బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మోడల్ టౌన్ పోలీసులు చర్యలు చేపట్టారు. పలు సెక్షన్ల కింద ప్రిన్సిపాల్, ఇతర సిబ్బందిపై కేసు నమోదు చేశారు.




## మెలోనీ ఆత్మకథకు మోడీ ముందుమాట

### మన్ కీబాత్ శీర్షిక నుంచి ప్రేరణ పొందిన పుస్తకం

### ప్రధాని మోడీ ట్వీట్... సోషల్ మీడియాలో వైరల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి ప్రపంచ దేశాధినేతలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, నరేంద్రమోడి మంచి స్నేహితులన్న విషయం తెలిసిందే. పలు అంతర్జాతీయ వేదికలపై వీరు ఇరువురూ ఎంతో ఆప్యాయంగా పలకరించుకుంటూ అందరినీ ఆకర్షిస్తుంటారు. తాజాగా ఇటలీ ప్రధానమంత్రి మెలోని జీవిత 'ఐయామ్ జార్జియా- మై రూట్స్, మై ప్రిన్సిపల్స్' పేరిట మెలోనీ ఆత్మకథ రాసింది. అందులో ఆమె తన చిన్ననాటి జ్ఞాపకాలు, రాజకీయ, వ్యక్తిగత జీవితం, తల్లిదండ్రులు.. ఇలా తన జీవితంలో జరిగిన సంఘటనలను పొందుపరిచారు. అంతేకాదు, తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, సింగిల్ పేరెంట్‌గా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. ఈ ఆత్మకథ 2021లో తొలిసారి మార్కెట్‌లోకి వచ్చి బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. ఇటీవలే అమెరికాలో కూడా ఇది విడుదలైంది. ఇప్పుడు భారత్‌లో అందుబాటులోకి తెచ్చేందుకు మెలోనీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెతో ఉన్న స్నేహబంధంతో ప్రధాని మోడి, మెలోనీ పుస్తకంలో ముందుమాట రాశారు. ఈ సందర్భంగా మెలోని ఆత్మకథను 'హర్ మన్ కీ బాత్' గా ప్రధాని అభివర్ణించారు. ఈ పుస్తకంలో ముందుమాట రాయడం తనకు గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. ఈ జీవిత చరిత్రకు భారత్‌లో మంచి ఆదరణ లభిస్తుందని మోడి ఆశాభావం వ్యక్తం చేశారు. తన రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' శీర్షిక నుంచి ప్రేరణ పొందిన పుస్తకం ఇది అని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్ కావడంతో మెలోడీ మూమెంట్ మరోసారి తెరపైకి వచ్చింది. మెలోని పుస్తకాన్ని రూపా పబ్లికేషన్స్ ప్రచురించింది. జార్జియా మెలోని ఆత్మకథ భారతీయ ఎడిషన్ త్వరలో దేశంలో అందుబాటులోకి రానుంది.

## గ్యాంగ్‌రేప్‌పై వాయవ్యబంగ్లాదేశ్‌లో హోరెత్తిన నిరసనలు

**చిట్టగాంగ్, సెప్టెంబరు 29:** బంగ్లాదేశ్‌లో ఓ గిరిజన బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం స్థానికంగా జాతుల మధ్య చిచ్చు రాజేసింది. ఆదివాసీ తెగలకు, వలస వచ్చిన బెంగాలీ వర్గాలకు మధ్య చెలరేగిన తీవ్ర ఘర్షణల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, సైనికులు, పోలీసులు సహా పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. భారీగా భద్రతా బలగాలను మోహరించినా హింస అదుపులోకి రాకపోవ డంతో ఆగ్నేయ బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. భారత్‌మయన్మార్ సరిహద్దుల సమీపంలోని చిట్టగాంగ్ కొండ ప్రాంతమైన ఖగ్రాఛారి జిల్లాలో మంగళవారం ఎనిమిదో తరగతి చదువుతున్న ఓ గిరిజన బాలిక ట్యూషన్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా సామూహిక అత్యాచారానికి గురైంది. అర్ధరాత్రి సమయంలో అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను గుర్తించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. శనివారం నుంచి నిరసనలు ఉధృతం చేసి, టైర్లు కాల్చి, చెట్లను అడ్డంగా వేసి రహదారులను దిగ్బంధం చేశాయి. దీంతో



ఆదివారం నాటికి ఈ ఆందోళనలు హింసాత్మక ఘర్షణలుగా మారాయి. ఖగ్రాఛారి జిల్లా కేంద్రంలో మొదలైన అల్లర్లు క్రమంగా ఇతర ప్రాంతాలకూ వ్యాపించాయి. ఇరు వర్గాల వారు ఒకరి వ్యాపార సముదాయాలపై, ఇళ్లపై మరొకరు దాడులు చేసుకుంటూ నిప్పు పెట్టారు. దీంతో జిల్లా కేంద్రానికి 36 కిలోమీటర్ల దూరంలోని గుయిమారా ప్రాంతంలో పరిస్థితి చేయిదాటింది. అక్కడ జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ అహ్సాన్ హబీబ్ మీడియాకు తెలిపారు. మృతదేహాలను ఖగ్రాఛారి సదర్ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన చెప్పారు. మృతులు ఏ వర్గానికి చెందినవారో అధికారులు వెల్లడిం చలేదు. ఈ ఘర్షణల్లో 13 మంది సైనికులు, ముగ్గురు పోలీసులు కూడా గాయపడినట్లు హోం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం ఖగ్రాఛారి పట్టణంలో, సమీప ప్రాంతాల్లో సెక్షన్ 144 విధించింది. సైన్యం, సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్), పోలీసులు గస్తీ కాస్తున్న ప్పటికీ, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయ పడుతున్నారు. అక్కడ కర్ఫ్యూ వాతావరణం నెలకొందని స్థానిక జర్నలిస్టులు తెలిపారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్ హోం శాఖ, తక్షణమే దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది. ప్రజలం దరూ సంయమనం పాటించాలని కోరింది. కాగా, బాలికపై అత్యాచారం కేసులో సైన్యం సహాయంతో ఓ బెంగాలీ యువకుడిని అరెస్టు చేసిన పోలీసులు, కోర్టు ఆదేశాలతో ఆరు రోజుల కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు.

## కన్సల్టెంట్‌గా రూ.241కోట్లు సంపాదించా: ప్రశాంత్‌కిశోర్



**పాట్నా, సెప్టెంబరు 29:** ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూ పాయలు ఎందుకు ఇస్తాయి కాంగ్రెస్ పాలనలో(కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్‌ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు. ప్రశాంత్ కిషోర్ ఈ వ్యాఖ్యలపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ.241కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేనురూ.31కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్‌సురాజ్‌కు విరాళంగా ఇచ్చా'అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చి నట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.



## అహల్యనగర్‌లో ఐలవ్ మహ్మద్ ముగ్గులు

### పోలీసులతో నిరసన కారుల వాగ్వాదం

### 30 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**ముంబయి, సెప్టెంబరు 29:** మహారాష్ట్రలోని అహల్యానగర్‌లో ఒక రోడ్డుపై వేసిన రంగోలిలో ఐలవ్ మహ్మద్ అని రాయడంతో తీవ్ర ఉద్రిక్తతలకు తావచ్చింది. కొంతమంది నిరసనకారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు స్వల్ప లాఠీఛార్జికూడా చేయాల్సి వచ్చింది. వెంటనే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసి 30 మందిని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ శాంతిని భగ్నంచేసేందుకు కొందరు ఈ కుట్రలకు పాల్పడినట్లుగా ఉందని, సమగ్ర దర్యాప్తుచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసుల వివరాలప్రకారం అహ్మద్‌నగర్‌లో ఒక రోడ్డుపై వేసిన రంగోలిలో ఐలవ్ మహ్మద్ అని రాసారు. నవరాత్రి వేడుకల సందర్భంగా వేసిన రంగోలిలో కొందరు అభ్యంతరకర వ్యాఖ్యలు చేసారని ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా రంగోలిల్లో వ్యాఖ్యలున్నాయన్నారు. ఆ కులస్తులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేసారని, ఒక వ్యక్తిని అరెస్టుచేసామని, అయితే నిరసనకారులు శాంతించక హైవేను బ్లాక్‌చేయడంతో పోలీస్ చర్యకు దిగాల్సి వచ్చిందన్నారు. మతఘర్షణలు రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవని మహారాష్ట్ర సీఎం హెచ్చరించారు. ప్రస్తుతం తాను ప్రయాణంలో ఉన్నాన,ఇ వివరాలు తెలుసుకుని సగ్ర దర్యాప్తునకు ఆదేశిస్తామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఇలాంటి చర్యలకు కొందరు దిగారని, వాటిని కూడా అణిచివేసామని గుర్తుచేసారు. అంతకుముందు యూపిలో ఈ స్లోగన్ వెలుగులోకి వచ్చింది. యుపిలోని కాన్పూర్‌లో ఐలవ్ మహ్మద్ అన్న నినాదాలతో బోర్డులు వేలాడదీయడంతో అక్కడ ఎఫ్ఐఆర్ నమోదు చేసి 24మందిని అరెస్టుచేసారు. ఈద్‌మిలాద్ ఉన్‌నబీ ఊరేగింపు సందర్భంగా ఈ సంఘటన జరిగింది. హిందూ సంస్థలు ఈ తీరును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇది కేవలం రెచ్చగొట్టే వైఖరి మాత్రమేనని అన్నారు. ఇదే అదునుగా ఐలవ్‌ముహమ్మద్ పోస్టర్లు దేశంలో పలుచోట్ల వెలిసాయి.

## రాహుల్ ఛాతీలో బుల్లెట్ దించుతా!

### బిజెపి నేత వివాదాస్పద వ్యాఖ్యలు

### అమిత్ షాకు కెసి వేణుగోపాల్ లేఖ

### బిజెపి- ఆర్ఎస్ఎస్‌పై నేతల ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 29:** 'రాహుల్ గాంధీని ఛాతిలో బుల్లెట్ దించి చంపుతా' అంటూ ఏబీవీపీ కేరళ మాజీ చీఫ్, బీజేపీ అధికార ప్రతినిధి ప్రింటు మహదేవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తిరువనంతపురంలో ఓ టీవీ చర్చా వేదికలో ప్రింటు మహదేవ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం లేపాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి బహిరంగంగా హత్య బెదిరింపులు రావడం దేశ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. టీవీ చర్చా వేదికలో మహదేవ్ చేసిన వ్యాఖ్యలు పొరపాటున వచ్చినవి కావని, ఉద్దేశపూర్వకంగా చేసినవేనని పేర్కొన్నారు. 'ఇది లోక్‌సభ ప్రతిపక్ష నేతలకు ఇచ్చిన అత్యంత భయంకరమైన, దారుణమైన హత్య బెదిరింపు. అధికార పార్టీకి చెందిన అధికార ప్రతినిధి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాహుల్ గాంధీ ప్రాణాలకు తక్షణ ముప్పు కలిగించడమే కాకుండా, రాజ్యాంగాన్ని, శాంతిభద్రతలను కూడా బలహీనపరుస్తుంది' అని వేణుగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ భద్రతకు సంబంధించి సీఆర్‌పీఎఫ్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన లేఖ కూడా మీడియాకు లీక్ కావడం వెనుక ఉన్న ఉద్దేశాలపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. 'బీజేపీ సృష్టించిన విద్వేషపూరిత వాతావరణం కారణంగానే వారి నేతలు ఇలాంటి బెదిరింపులకు పాల్పడేంత ధైర్యం చేస్తున్నారు. దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది' అని కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. వీటిపై ప్రభుత్వం తక్షణం స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే, ఈ హింసను మీరు ప్రోత్సహిస్తున్నట్లుగానే భావించాల్సి ఉంటుందని అమిత్ షాకు రాసిన లేఖలో వేణుగోపాల్ స్పష్టం చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీకి ఇలాంటి బెదిరింపులు రావడం ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడిగా అభివర్ణించారు. రాహుల్‌గాంధీని లక్ష్యంగా చేసుకుని ప్రింటు మహదేవ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. బీజేపీ- ఆర్ఎస్ఎస్‌పై తన దాడిని తీవ్రతరం చేసింది. సైద్ధాంతిక యుద్ధంలో ఓడిపోతున్న వారు, వారి దొంగతనం బయటపడిన వారు ప్రతిపక్ష నాయకుడి నోరు మూయించడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపణలు గుప్పించింది. మహదేవ్ వ్యాఖ్యలు హేయమైనవి, హత్య బెదిరింపు అని కాంగ్రెస్ మీడియా సెల్ ఇన్‌చార్జి పవన్ ఖేరా ధ్వజమెత్తారు. తక్షణమే అతడిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## 'సర్'తో ప్రజల హక్కులకు హాని కలిగించొద్దు

### ఎన్నికల సంఘాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

**తిరువనంతపురం, సెప్టెంబరు 29:** ప్రతిపాదిత ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ (ఎస్ఐఆర్)పై సందేహాలను వ్యక్తం చేస్తూ, ప్రజల హక్కులకు హాని కలిగించే చర్యలకు ఉండాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఓటర్ల జాబితాను న్యాయంగా, పారదర్శకంగా సవకరించాలని కోరింది. ఓటర్లకు నిర్దేశించిన అర్హత నిబంధనలపై కేరళ అసెంబ్లీ తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అలాగే పౌరసత్వాన్ని మతం ఆధారితంగా చేయడానికి ప్రయత్నించే పౌరసత్వ చట్టాన్ని పునరుజ్జీవించజేయడానికి ప్రయత్నిస్తున్న విభాగాలు ఎస్ఐఆర్‌ని ఏవిధంగా ఉపయోగిస్తారని, ఇది ప్రజాస్వామ్యానికి అది పెద్ద సవాల్ అని తీర్మానం పేర్కొంది. మైనారిటీ వర్గాలు, మహిళలు, పేద కుటుంబాలు,



షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ప్రవాస భారతీయుల ఓటింగ్ హక్కులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఎన్నికల జాబితాలో ప్రత్యేక అత్యవసర సవరణ అనేది దేశంలో నేషనల్ పాపులర్ రిజిస్టర్ (ఎన్‌పీఆర్) అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొంది. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.



## రూ. లక్షకోట్లు దాటేస్తున్న ఐపిఓలు..

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 29:** భారత ఐపీఓ మార్కెట్ 2025లో సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళుతోంది. ఇప్పటికే కంపెనీలు భారీగా నిధులు సమీకరించగా, అక్టోబర్‌లో రానున్న రెండు పెద్ద ఐపీఓలతో ఈ ఏడాది కార్పొరేట్‌రంగంలో లక్ష కోట్ల రూపాయల మైలురాయిని అధిగమించనున్నాయి. ఇది భారత ప్రైమరీ మార్కెట్ల చరిత్రలో మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి 74 మెయిన్‌బోర్డ్ కంపెనీలు ఐపీఓల ద్వారా సుమారు రూ. 85,000 కోట్లను సమీకరించాయి. అక్టోబర్ నెలలో రానున్న రెండు కీలక ఐపీఓలు ఈ మైలురాయిని అధిగమించేందుకు తోడవుతున్నాయి. టాటా క్యాపిటల్ సంస్థ రూ.16,000 కోట్ల భారీ ఐపీఓతో అక్టోబర్ 6 నుంచి 8 వరకు మార్కెట్లోకి రానుంది. అదేవిధంగా, వీవర్క్ ఇండియా కూడా రూ. 3,000 కోట్ల సమీకరణ లక్ష్యంతో అక్టోబర్ 3నుంచి 7 మధ్య తన ఐపీఓను ప్రారంభించనుంది. ఈ రెండు ఆఫరింగ్‌లతో కలిపి 2025లో మొత్తం నిధుల సమీకరణ రూ. లక్ష కోట్లు దాటనుంది. గతంలో 2021, 2024 సంవత్సరాల్లో మాత్రమే ఐపీఓ మార్కెట్ ఈ ఘనతను సాధించింది. 2021లో 63 ఐపీఓల ద్వారా రూ. 1.19 లక్షల కోట్లు సమీకరించగా, 2024లో 91 ఐపీఓలు కలిసి రూ. 1.6 లక్షల కోట్లు రాబట్టాయి. ఈ ఏడాది ఆ రికార్డులు కూడా బద్దలయ్యే అవకాశాలున్నాయి. ఎల్‌జీ ఇండియా కూడా అక్టోబర్ ప్రథమార్ధంలో రూ. 15,000 కోట్ల ఐపీఓకు సిద్ధమవుతుండటంతో, సమీకరణలు మరింత పెరుగుతాయి. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్, గ్రో, ఫైన్ ల్యాబ్స్ వంటి మరిన్ని పెద్ద సంస్థలు కూడా ఈ ఏడాది చివరి నాటికి మార్కెట్లోకివచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. కేవలం మెయిన్‌బోర్డ్ ఐపీఓలే కాకుండా, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఈ) విభాగం కూడా ఈఏడాది అద్భుతమైన పనితీరు కనబరుస్తోంది. 2025లో ఇప్పటివరకు 207 ఎస్ఎంఈ ఐపీఓలు రూ. 9,129 కోట్లు సమీకరించి, గత వార్షిక రికార్డులన్నింటినీ అధిగమించాయి. ఒక్క సెప్టెంబర్ నెలలోనే 53 కంపెనీలు రూ. 2,309కోట్లు సేకరించడం ఈ విభాగానికి సంబంధించి ఆల్‌టైమ్ రికార్డు.

## సంక్షిప్తంగా..

### నేను ఎక్కడికి పారిపోను : నేపాల్ మాజీ పిఎం ఓలి



**కఠ్మాండూ, సెప్టెంబరు 29:** ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్-జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కెపి శర్మ ఓలి దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనన్నారు. ఎటువంటి ఆధారంలేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపో తానని అనుకుంటున్నారా? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దుచేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నాన న్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు.

### పాక్‌కు వ్యతిరేకంగా పిఒకెలో భారీ ఆందోళన

**ముజఫరాబాదల్, సెప్టెంబరు 29:** పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో అక్కడి ప్రజలు భారీ ఆందోళనలు చేపట్టారు. అవామీ యాక్షన్ కమిటీ (ఎఎసి) నేతృత్వంలో కొనసాగుతున్న ఈ నిరసనలను మరింత ఉధృతం చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కుతున్నట్లు నిరసనకారులు తెలిపారు. 70 యేళ్లకుపైగా పిఒకెలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని అవామీ కమిటీ నేత షౌకత్ నవాజ్ మీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పిఒకెలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని, తమ 38 డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 'షటర్-డౌన్.. వీల్-జామ్' పేరుతో అవామీ యాక్షన్ కమిటీ



సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పిఒకెలోని పలు ప్రాంతాల్లో పౌరులు పాక్ బలవంతపు ఆక్రమణల నుంచి విముక్తి కల్పించాలని నినాదాలు చేస్తూ రోడ్లపైకి వచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్ల విషయంలో చర్చలు జరపడానికి ముందుకు రావాలని అవామీ యాక్షన్ కమిటీ కోరింది. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే నిరసనలను మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించింది.

### అసోం బిటిసి ఎన్నికల్లో బోడోపీపుల్స్ ఫ్రంట్ గెలుపు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు29:** అస్సాంలో అధికార బీజేపీకి గట్టి షాక్ తగిలింది. 2026లో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సెమీఫైనల్‌గా భావిస్తున్న బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ (బిటిసి) ఎన్నికల్లో కమలం పార్టీకి ఘోర పరాభవం ఎదురైంది. 40 స్థానాలకు గానూ ఆ పార్టీ కేవలం ఐదు స్థానాల్లోనే గెలుపొందింది. ది బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) 28 స్థానాల్లో గెలుపొంది అధికారం చేజిక్కించుకుంది. ఇప్పటివరకు బీజేపీ, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్) కలిసి కౌన్సిల్ పాలనా పగ్గాలు చేపట్టాయి. తాజా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసిన బీజేపీ.. అతిపెద్ద పార్టీగా లేదా కింగ్‌మేకర్‌గా నిలవాలని భావించింది. అయితే ఆ పార్టీ ఆశలపై ప్రజలు చావుదెబ్బ కొట్టారు.

### లారెన్స్‌బిష్ణోయ్ గ్యాంగ్‌ను 'ఉగ్ర'సంస్థగా ప్రకటించిన కెనడా



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 29:** మాఫియా గ్యాంగ్‌నడిపిస్తున్న లారెన్స్ బిష్ణోయ్ ఆతడి గ్యాంగ్‌ను కెనడా ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. కెనడా తన నేరస్మృతి చట్టాలనుఅనుసరించి ఈ నిర్ణయం తీసుకున్నదని ప్రజాభద్రతా మంత్రి గ్యారీ ఆనంద సంగారీ సోమవారం ప్రకటించారు. హత్యలు, దోపిడీలు,ఆయుధాలు, డ్రగ్స్ స్మగ్లింగ్‌తో ఢిల్లీలో నోటోరియస్‌గా మారిన లారెన్స్ బిష్ణోయ్ కెనడాలో ఉన్నట్లు భారత్ అనుమానించిన సంగతి తెలిసిందే. నగదు చోరీనుంచి వాహనాలు,ఆస్థుల ఆక్రమణ వంటివి అన్నింటినీ స్వాధీనంచేసుకుంటామని కెనడియన్ చట్టాలను అను సరించి గ్యాంగ్‌సభ్యులపై వివిధ నేరాలకింద ప్రాసిక్యూట్ చేస్తామని ప్రకటించింది.

30-09pg6exHMNWJQE MN 10_30-09pg6exHMNWJQE.qxd 9/29/2025 10:44 PM Page 1



# నక్సలైట్లు విముక్తి భారత్ సాధ్యం

## బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** నక్సలైట్లు విముక్తి భారత్ సాధ్యమేనని బీజేపి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ రోజు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన భారత్ మంథన్" కార్యక్రమంలో పాల్గొని, నక్సల్ రహిత భారతదేశం" అనే అంశంపై ఆలోచనలను పంచుకున్నానని తెలిపారు. ఈ సమావేశంలో, మావోయిస్టు హింస ప్రభావిత ప్రాంతాలు ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధిగమించడానికి వ్యూహాలపై అభిప్రాయాలను పంచుకున్నట్లు పేర్కొన్నారు. పారామిలిటరీ దళాలు, పోలీసుల ప్రభావవంతమైన భాగస్వామ్యం, కఠినమైన చర్యల కారణంగా, నక్సలిజం నేడు దాని ఉనికి చివరి దశలో ఉందన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా ప్రత్యేక అతిథిగా హాజరై, వామపక్ష తీవ్రవాదంపై ఉక్కుపాదం అవసరాన్ని నొక్కి చెప్పారని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, నక్సలైట్లు బాధితులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారని వివరించారు.

# గోరంత చేసి కొండంత చెప్పుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే చెల్లు



**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** గోరంత చేసి కొండత చెప్పుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లు తుందని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆరోపించారు. విజయవాడలో పీసీసీ కార్యాలయం షర్మిల పేరిట సమాచార పత్రం విడుదల చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో ప్రజలపై మోపిన ట్రూ అప్ భారం రూ.15,780 కోట్లు అని షర్మిల ఆరోపించారు. ఇప్పుడు ట్రూ డౌన్‌తో తగ్గిన భారం కేవలం రూ.923 కోట్లు అన్నారు. 2024- 25 వార్షిక సంవత్సరానికి సర్దుబాటు పేరుతో అదనంగా దోచిన రూ.923 కోట్లను ఈఆర్సీ చెల్లించండని మొట్టికాయలు వేస్తే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నాడన్నారు. అదేదో కూటమి ప్రభుత్వం ఛార్జీలు తగ్గించిందని చంద్రబాబు చెప్పుకుంటున్నారన్నారు. వినియోగదారులకు భారీ ఉపశమనం ఇచ్చామని, సమర్థత, అనుభవం అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు షర్మిల వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఛార్జీల తగ్గింపు హామీని నిలబెట్టుకున్నామని ప్రకటించుకోవడం ఈ శతాబ్దపు అతి పెద్ద జోక్ అన్నారు. నిజంగా చంద్రబాబుకి చిత్తశుద్ధి ఉంటే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయండి. అమలవుతున్న విద్యుత్తు ఛార్జీల్లో 30 శాతం మేర ఛార్జీలు తగ్గిస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండమన్నారు. అదనంగా విధించిన రూ.15 వేల కోట్ల సర్దుబాటు ఛార్జీల భారాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు.

# చట్టసభల సాక్షిగా సీఎం అబద్ధాలు



**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** చట్టసభల సాక్షిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అబద్ధాలను వల్లె వేశారని వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ విమర్శించారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిది రోజుల శాసన మండలి సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని తెలిపారు. అసమర్థ పాలనను కప్పి పుచ్చుకునేందుకు ప్రభుత్వం నానా తంటాలు పడిందన్నారు. రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారంటూ సిఎం సభలో పేర్కొనడాన్ని తప్పుబట్టారు. యూరియా కొరత, గిట్టుబాటు ధరలపై మంత్రులు నీళ్ల నమిలారని చెప్పారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణపై ప్రభుత్వాన్ని నిలదీశామన్నారు. మంత్రి లోకేష్ పీకుడు భాష, ఎమ్మెల్యే బాలకృష్ణ తాగుబోతు మాటలు వారి సంస్కృతికి అద్దం పడుతున్నాయని పేర్కొన్నారు. శాసనమండలి ఛైర్మన్‌కే ప్రొటోకాల్ పాటించకుండా అవమానించిందని తెలిపారు. సూపర్ సిక్స్‌పై శాసనమండలిలో ఆరుగురు మంత్రులు మాట్లాడారని, వారికి సూపర్ సిక్స్, సూపర్ ఫ్లాప్ అని తెలుసని, అయినా ప్రభుత్వాన్ని సమర్థించుకునేందుకు అడ్డగోలుగా మాట్లాడారన్నారు. 6 హామీల్లో ఒక్కటి కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.



# శ్వేత కమలాలతో పూజ ద్వారా సరస్వతీ దేవి అనుగ్రహం

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 29 ప్రభాతవార్త:** నవరాత్రులలో పంచమీ రోజున శ్వేత కమలాలతో పూజ చేయడం ద్వారా సరస్వతీ దేవి అనుగ్రహం లభిస్తుందని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో 8వ రోజైన సోమవారం శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, శ్రీ మహాసరస్వతీదేవిలకు, శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు వేదపారాయణం, శ్రీ మహా రుద్రాభిషేకం, శ్రీ లలితాంబికాదేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిల ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. అనంతరం ఆశ్రమంలోని యాగశాలలో శ్రీ మహాగణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం, శ్రీ సరస్వతి సూక్త హోమం, శ్రీ మేధా సూక్త హోమం, శ్రీ సుదర్శన హోమం, శ్రీ ధన్వంతరి హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణహుతిని హోమగుండాలలో సమర్పించారు. సాయంత్రం మణిద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన చేశారు. శ్రీ లలితాంబికా దేవికి శ్రీ మహా సరస్వతి దేవి అలంకారం నిర్వహించి, హంస వాహనంపై ఆశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు.



# అమరావతిలో వాతావరణ మార్పులపై సమగ్ర అధ్యయనం

● అధ్యయనం చేస్తున్న ఇక్లీ ● వచ్చే అక్టోబర్ నెలాఖరుకు నివేదిక

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నగరంలో వాతావరణంపై సమగ్ర విశ్లేషణ జరుగుతోంది. వాతావరణ మార్పులకు సంబంధించి గత వాతావరణ గణాంకాలను ఇక్లీ సంస్థ సిబ్బంది విశ్లేషిస్తున్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచన మేరకు రాజధాని నగరానికి సంబంధించి వాతావరణ మార్పులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధమవుతోంది. 2058 నాటికి వాతావరణ మార్పుల కారణంగా సంభవించే దుష్ఫలితాలను నివారించేందుకు సీఆర్డీఏ తయారు చేయిస్తోంది. కర్బన ఉద్గారాలను కనిష్ఠ స్థాయికి తీసుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. బహుళ జాతి సంస్థ అయిన ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంట్ ఇనిషియేటివ్స్ (ఇక్లీ) ఆధ్వర్యంలో గత నాలుగు నెలలుగా అధ్యయనం సాగుతోంది. అక్టోబరు చివరి నాటికి పూర్తి నివేదికను సమర్పించనుంది. లక్ష్యాలను చేరుకునేందుకు పలు సిఫార్సులను సైతం చేయనుంది. ఉష్ణోగ్రతలు, వర్షపాతం, వాయు నాణ్యతపై ప్రభావం గురించి తెలుసుకునేందుకు ఈ ప్రక్రియ సాగుతోంది. వార్షిక సగటు ఉష్ణోగ్రత ప్రతి ఏటా 0.22 డిగ్రీల సెంటిగ్రేడ్ చొప్పున పెరుగుతోంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు ప్రతి దశాబ్దానికి 0.2 డిగ్రీల సెంటిగ్రేడ్ మేర పెరుగుదల కనిపిస్తోంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా ప్రతి దశాబ్దానికి 0.32 డిగ్రీల సెంటిగ్రేడ్ చొప్పున పెరుగుతున్నాయి. అమరావతిలో భూమి ఉపరితల సగటు ఉష్ణోగ్రత 32.74 డిగ్రీల సెంటిగ్రేడ్. రాజధానిని హరిత, నీలి నగరంగా అభివృద్ధి చేయాలన్నది బృహత్ ప్రణాళికలో లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. అధిక ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు ఇది ఉపయోగ పడనుంది. ఖాళీ స్థలాలు, రహదారుల వెంబడి పచ్చదనం పెంచితే భూమి ఉపరితల ఉష్ణోగ్రత 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ మేర తగ్గే అవకాశం ఉందని అధ్యయనంలో గుర్తించారు. పచ్చదనం తక్కువగా ఉన్న అనంతవరం, లింగాయపాలెం, నేలపాడు, వెంకటపాలెం, నవులూరులో అధిక ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందని తేలింది. 2015 -2024 కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏటా 4.5 మిల్లీమీటర్ల చొప్పున వార్షిక వర్షపాతం పెరుగుతోంది. పెరుగుదల ప్రధానంగా నైరుతి రుతుపవనాల్లో కనిపించింది. వర్షం పడే రోజులు తగ్గుతున్నాయి. ప్రతి దశాబ్దానికి 2.6 రోజుల చొప్పున తరుగుదల నమోదైంది. కానీ వర్ష తీవ్రత మాత్రం పెరుగుతోంది.

రాజధానికి సంబంధించి నీటి సరఫరా, వృథా నీరు, వర్షపు నీరు, ఘన వ్యర్థాలు, రవాణా, విద్యుత్తు, భవనాలు, ఆరోగ్యం, హరితం, జీవవైవిధ్యం, గాలి నాణ్యత అంశాలపై ఇక్లీ ముమ్మరంగా అధ్యయనం చేస్తోంది. వీటికి సంబంధించి ప్రస్తుత పరిస్థితులు, 2058 నాటికి వాతావరణ మార్పుల కారణంగా తలెత్తే సమస్యలను ఎలా అధిగమించాలన్న దానిపై సూచనలు కూడా ఇవ్వనుంది. ప్రకాశం బ్యారేజి నుంచి అమరావతికి మొదటి దశలో 386 లీటర్ నీరు, వైకుంఠపురం నుంచి రెండో దశలో 539 లీటర్ చొప్పున 2058 నాటికి మొత్తం 925ఎంఎల్‌డీ నీరు అవసరమవుతుందని అంచనా. 15 శాతం మేర నీటి నష్టాలు ఉంటాయని సర్వే అధికారులు లెక్కగట్టారు.

2058 నాటికి వృథా నీరు 723 వస్తుందని, ఈ నీటిని శుద్ధి చేసేందుకు 12 ఎస్టీపీ, 1సీఈటీపీ నిర్మించాల్సి ఉంది. శుద్ధి చేసిన నీటిలో పచ్చదనం కోసం వినియోగించుకోవచ్చు. రాజధాని నగరంలో 2058 నాటికి రోజుకు 3,956 టన్నుల మేర ఘన వ్యర్థాలు పోగయ్యే అవకాశం ఉంది. ఇందులో తడి చెత్త 2,028 టన్నులు కాగా, పొడి చెత్త 1,436 టన్నులు. ఈ వ్యర్థాలను శుద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం రాజధానిలో విద్యుత్తు వినియోగం 220.5 మిలియన్ కిలోవాట్ అవర్. 2058 నాటికి డిమాండ్ 10,756 మిలియన్ కిలోవాట్ అవర్‌కు చేరుకోవచ్చని అధ్యయనంలో గుర్తించారు. సౌరవిద్యుత్తు డిమాండ్ 7,954 మిలయన్ కిలోవాట్ అవర్‌గా ఉంటుందని అంచనా.



# రాష్ట్రం నుంచి పండుగల ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** ప్రస్తుత దసరా, దీపావళి, చాత్ పండుగల సమయంలో ప్రయాణీకుల సౌకర్యార్థం రైల్వే శాఖ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి హిస్సార్ వెళ్ళే నెంబర్ 07717 ప్రత్యేక రైలును అక్టోబర్ 01 నుంచి నవంబర్ 26 వరకు నడుపుతున్నట్లు తెలిపారు. అలాగే హిస్సార్ నుంచి తిరుపతి వెళ్ళే నెంబర్ 07718 రైలును అక్టోబర్ 05 నుంచి నవంబర్ 30 వరకు పడుతున్నారన్నారు. ఈ రైలు సర్వీసులు తెలుగు రాష్ట్రాల్లో రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, డోన్, కర్నూలు, గద్వాల, మహబూబ్ నగర్, జడ్చర్ల, కాచిగూడ, మల్కాజిగిరి, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ధర్మాబాద్ స్టేషన్లతోపాటు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.

### నర్సాపూర్- బెంగళూరు ప్రత్యేక రైళ్లు

నర్సాపూర్ నుంచి బెంగళూరు వెళ్ళే నెంబర్ 07153 ప్రత్యేక రైలు అక్టోబర్ 3 నుంచి డిసెంబర్ 26 వరకు, బెంగళూరు నుంచి నర్సాపూర్ వెళ్ళే నెంబర్ 07154 రైలు అక్టోబర్ 4 నుంచి డిసెంబర్ 27 వరకు తిరుగుతాయి. ఈ రైళ్లు మార్గమధ్యంలో రాష్ట్రంలో పాలకొల్లు, విరసవరం, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కుప్పం తోపాటు, తమిళనాడు, కర్ణాటకలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.



# సెల్ ఇవ్వలేదని సూసైడ్

**ఎమ్మిగనూరు క్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని వెరటాపురం కాలనీ నందు చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళితే.. కాలనీలో నివాసం ఉంటున్నా శేఖర్, శారదకు ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం. శేఖర్ దసరా సెలవులు కావడంతో ఇంట్లో ఉన్న కుమారుడు పవన్(10) అతిగా సెల్‌ఫోన్ చూస్తూ ఉండటంతో గమనించిన తల్లితండ్రులు మందలించారు. మనస్తాపం చెంది బాత్రూంలోకి వెళ్లి తాళం వేసుకున్నాడు. విషయం గమనించి బాత్రూం తలుపును పగలకొట్టి చూస్తే లోపల పవన్ ఉరికి వేలాడుతున్నాడు. బాలుడిని దించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి బాలుడు మృతి చెందినట్టు ధ్రువీకరించారు. దీంతో కొడుకు ఆత్మహత్యను తట్టుకోలేని తల్లిదండ్రులు గుండెలవిసేలా కన్నీరుమున్నీరుగా విలపించారు.

# వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండండి

## రైల్వే భద్రతా సమీక్షలో ఎస్‌సీఆర్ జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ




**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** ప్రస్తుత వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా ఎదుర్కోవాలని దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ అన్నారు. సోమవారం రైల్ నిలయం నుండి రైల్వేజోన్ పరిధిలోని వివిధ డివిజన్లలో రుతుపవనాల ప్రభావంపై రైల్వే సిబ్బంది సన్నద్ధత, భద్రతపై ఆయన సమీక్షి ంచారు. జోన్‌కు చెందిన వివిధ విభాగాల ప్రధాన అధికారులతోపాటు గుంతకల్లు డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్‌ఎం సుధాకర్‌లతోపాటు, సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్‌ఎంలు, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాత్సవ మాట్లాడుతూ వర్షాకాలంలో వంతెనలు, చెరువుగట్లు, సొరంగాలు వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమికంగా దృష్టి సారించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అవసరమైన ఇసుక, బండరాళ్లు, పైపుల వంటి అవసరమైన వస్తుసామగ్రి, నిల్వలను కూడా ఆయన సమీక్షి ంచారు. భారీవర్షాలు కురిసిన పక్షంలో ప్రమాదానికి గురయ్యే వంతెనలు ట్యాంక్ బండ్‌ల వద్ద రేయింబవళ్లు పర్యవేక్షి ంచేందుకు గాను పెట్రోలింగ్ సిబ్బందిని నియమించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన తక్షణ చర్యలు చేపట్టేందుకు ఇరవైనాలుగు గంటలు రైలుమార్గాలను పహారాకాస్తూ, పర్యవేక్షి ంచాల్సిన అవసరం ఉందన్నారు. సైడ్ వాటర్ డ్రెయిన్లు, వాటర్‌వేలను శుభ్రపరచడంతోపాటు రైలుకమ్మిలపై వరదనీరు ప్రవహించకుండా, రైళ్ల సాఫీగా తిరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరికరాల సురక్షి తమైన పని విధానాలను, రైలు కార్యకలాపాలకు సంబంధించిన రిజిస్టర్ల సరైన నిర్వహణ, అవసరమైన అన్ని వర్షాకాల జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు. పర్యవేక్షక సిబ్బంది జోన్ స్థాయి కార్యాచరణను నిరంతరం పర్యవేక్షి ంచాలని, ఏవైనా సమస్యలు ఉత్పన్నం అయిన పక్షంలో తక్షణమే హాజరు కావాలని, వీలైనంత త్వరగా పరిస్తితిని సరిదిద్దాలన్నారు. గ్రూప్ మీటింగ్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ సెషన్‌ల ద్వారా భద్రతా కేటగిరీ సిబ్బందికి క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని ఆయన

# వైభవంగా దసరా ఉత్సవాలు

●దుర్గమ్మ వారికి సిఎం పట్టువస్త్రాల సమర్పణ ● 1,44,000 మంది భక్తులకు దర్శనం ● విజయదశమిన దర్శన టిక్కెట్లు రద్దు ● అమ్మవారి సేవలో పలువురు వీఐపీలు



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న సిఎం చంద్రబాబు దంపతులు



డికె శివకుమార్‌కు జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం



మంత్రి కొలుసు పార్థసారధికి దుర్గమ్మవారి జ్ఞాపిక

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దుర్గమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీసమేతంగా పట్టువస్త్రాలు తీసుకొచ్చి శ్రీ అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పూర్ణకుంభ స్వాగతం పలికి మంత్రులు, అధికారులు ముఖ్యమంత్రి దంపతులను ఆలయంలోకి తీసుకెళ్ళారు. దుర్గమ్మవారికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం సిఎం దంపతులకు శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### శ్రీ సరస్వతి మాతగా దుర్గమ్మ

దసరా ఉత్సవాల్లో శ్రీ అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతి దేవిగా దర్శించుకునే భక్తులకు విజయవంతంగా సేవలందించి వారి మన్ననలందుకున్న అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. శ్రీ సరస్వతి మాతగా దుర్గమ్మవారు భక్తులను అనుగ్రహించారు. రాత్రి 8 గంటల వరకు ఒకలక్ష 44వేల మంది భక్తులు దుర్గమ్మను సోమవారం దర్శించుకున్నారు. కలెక్టర్ లక్ష్మీషా, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, కమీషనర్ రామచంద్రమోహన్, ఇఒ వికె శీనా నాయక్ ఏర్పాట్లు ఎప్పటికపుడు పరిశీలించారు. అమ్మవారి దర్శనానికి భక్తుల సంఖ్య అంతకంతకు పెరుగుతుండడంతో మూలానక్షత్రం రోజున సోమవారం నాడు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆధ్యాత్మిక ఆనందంలో భక్తులను ఓలలాడించాయి. సాయంసంధ్యాకాలంలో శ్రీ గంగాభవాని సమేత మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది. నగర వీధుల్లో విహరిస్తూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను కటాక్షించారు. కమీషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు.

### దుర్గమ్మవారి సేవలో విఐపిలు

దుర్గమ్మవారిని సోమవారం శ్రీ సరస్వతిదేవి అవతారంలో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్, ఏపి శాసనసభ డిప్యూటి స్పీకర్ కె రఘురామకృష్ణంరాజు, మంత్రులు కొలుసు పార్థసారధి, కొల్లు రవీంద్ర, ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, నక్కా ఆనందబాబు, తదితర ప్రముఖులు దర్శించుకున్నారు.

### విజయదశమిన దర్శన టికట్లు రద్దు

విజయ దశమిన దుర్గమ్మవారి దర్శనానికి టికెట్లు అని ్నటిని రద్దు చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు దుర్గమ్మవారిని ఈ దసరా ఉత్సవాల్లో సుమారు 8లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని చెప్పారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.



మహాగౌరి అలంకారాల్లో అమ్మవారు




శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కిటకిట

# దుర్గాష్టమి వేళ... అమ్మవారి ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** 'దుర్గాష్టమి. సోమవారం. సాధారణంగానే దుర్గాష్టమి రోజు ఆలయాలకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుంది. సోమవారం దుర్గాష్టమి రావటంతో శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు అనుబంధ ఆలయాలు శక్తి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు 'దుర్గమ్మ మాల ధరించి' కనబడ్డారు. ఎర్రటి చీరల్లో వారు దర్శనమిచ్చారు.

### కొండదిగిన జనం... కైలాసనాధుని దర్శనం

శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధి సోమవారం భక్తజనంతో కిటకిట లాడింది. తిరుమలేశుని గరుడవాహన సేవలకు కదలి వచ్చిన జనం సోమవారం ఉదయం కైలాసనాధుని దివ్యదర్శనానికి పోటెత్తారు. సాధారణంగానే సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం రద్దీగా ఉంటుంది. అలాంటిది ఆదివారం రాత్రి తిరుమలేశుని గరుడవాహన సేవ రావటంతో అక్కడ దర్శనం చేసుకున్న భక్తులు కదలి వచ్చారు. దాంతో సోమవారం ఉదయం భోళాశంకరుని సన్నిధి కిటకిటలాడింది. శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.

### నిత్యకళ్యాణంకు విశేష స్పందన

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు సుమారు 25వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు సమాచారం.

### విశేష అలంకరణల్లో అమ్మవారు

శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో వెలసిన దేవేరి ఆలయాల్లో వెలసిన మూల విరాట్టులకు నిర్వాహకులు వివిధ రూపాల అలంకారాలు నిర్వహించారు. ఆలయంలోని బొమ్మల కొలువులో దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి మహాలక్ష్మీ దేవిగా, ముత్యాలమ్మ గుడిలో లలితా దేవి, కనక దుర్గమ్మను మహాలక్ష్మీదేవిగా తీర్చిదిద్దారు. కాగా మహాగౌరి దేవిగా ముస్తాబు చేసారు.

# మన్నెం కళావతికి ఘన సన్మానం

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం బోర్డు డైరెక్టర్‌గా నియమితులైన మన్నెం కళావతిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సత్కరించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ బోర్డు డైరెక్టర్‌గా మన్నెం కళావతి నియమితులవడం సంతోషదాయకమని సౌమ్య ప్రశంసించారు. దేవస్థానం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నా, ఆలయ సేవలు మరింత మెరుగుపరచడంలో ఆమె పాత్ర కీలకమవుతుందని పేర్కొన్నారు.



# కరకట్టలో సామూహిక సరస్వతీ పూజ

**కైకలూరు, సెప్టెంబరు 29 (ప్రభాతవార్త):** చదువుల తల్లి సరస్వతీదేవి తన చల్లని ఆశీస్సులను చిన్నారులందరికీ అందించాలని, అమ్మ దయతో చిన్నారులంతా మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని పలువురు పెద్దలు ఆకాంక్షి ంచారు. కైకలూరు వైఎస్ఆర్ కాలనీ (కరకట్ట)లో విజయదుర్గ అమ్మవారి తృతీయ వార్షిక దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు చదువులతల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ పందిరిలో చిన్నారులతో సామూహిక సరస్వతి పూజ, కుంకుమార్చన నిర్వహించారు. అర్చకస్వామి యాజ్ఞికత్వంలో సుమారు 120మంది చిన్నారులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

30-9P g7exHMNWJQE 11_30-9P g7exHMNWJQE.qxd 9/30/2025 12:04 AM Page 1



# ఆ పోస్టులు మాకొద్దు బాబోయ్!

## ఒకే నెలలో ఒకరు సస్పెన్షన్... మరొకరు బదిలీ

- అనంత అర్బన్ కార్యాలయంలో రెండు సబ్ రిజిస్టర్ పోస్టులు ఖాళీ
- ఆ పోస్టుల్లోకి రావడానికి వెనకడుగు వేస్తున్న ఇతర సబ్ రిజిస్టర్లు
- అనంత ఆర్‌వోలోని ప్రస్తుత పరిస్థితిపై జిల్లా వ్యాప్తంగా చర్చ



ఖాళీగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కుర్చీలు

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జిల్లా కేంద్రంలో పనిచేయడానికి ఇష్టపడతారు. కానీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలోని సబ్ రిజిస్టర్లు మాత్రం జిల్లా కేంద్రంలో పనిచేయడానికి ఇష్టపడటం లేదు. ఇటీవల ఒక సబ్ రిజిస్టర్ సస్పెన్షన్ కావడం, మరొక సబ్ రిజిస్టర్ ఆకస్మికంగా తాడిపత్రి కి బదిలీ కావడం ఆ శాఖలో తీవ్ర చర్చ కొనసాగుతుంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలోని అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జాయింట్ వన్ సబ్ రిజిస్టర్‌గా పనిచేస్తున్న రమణరావు ఇటీవల పలు తప్పులు చేయడంతో ఈనెల 3వ తేదీ సస్పెన్షన్ అయ్యారు. ఇది జరిగిన నాలుగు రోజులకే మరొక సబ్ రిజిస్టర్ యూనస్‌ను కూడా తాడిపత్రి సబ్ రిజిస్టర్ (ఎఫ్ఎసి)గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే అప్పటి నుంచి ఆ సబ్ రిజిస్టర్‌పై పలు రకాలుగా పలు ఒత్తిళ్లు అధికం అవడంతో వాటిని ఆయన తట్టుకోలేక శనివారం రిలీవ్ అయ్యి సోమవారం తాడిపత్రిలో జాయిన్ అయ్యారు. దీంతో అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఇంద్ర శేఖర్‌కు ఇంచార్జ్ సబ్ రిజిస్టర్‌గా బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతము ఆర్వోలో రెండు సబ్ రిజిస్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టుల్లో పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లలో ఒకరు సస్పెన్షన్ అయ్యారు. మరొకరికి పలు ఒత్తిళ్లు రావడంతో బదిలీ అయ్యారు. ఇక్కడ పరిస్థితిని ఆ ఇద్దరు సబ్ రిజిస్టర్లు ఇతర సబ్ రిజిస్టర్లకు చెప్పడంతో ఆ పోస్టులు మాకొద్దు బాబోయ్ అంటున్నట్లు ఆ శాఖలోని సబ్ రిజిస్టర్లు, ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. రెగ్యులర్ సబ్ రిజిస్టర్లు వచ్చేవరకు అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఇస్మాయిల్‌కు అదనపు బాధ్యతలు అప్పగించనున్నట్లు ఆ శాఖ ద్వారా అందిన సమాచారం. ఆయన కూడా గతంలో సబ్ రిజిస్టర్ (ఎఫ్ఎసి)గా పనిచేశారు. అప్పుడు కూడా ఆయన పలు ఒత్తిళ్ల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆయన జాయిన్ అవుతారా? లేదా? అన్నది తెలియాల్సి ఉంది.

### రూరల్లో కూడా అదే పరిస్థితి

అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గత కొన్ని నెలలుగా రెగ్యులర్ సబ్ రిజిస్టర్ లేరు. ప్రస్తుతము అక్కడే సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న టీజీ రెడ్డి ఇన్‌చార్జ సబ్ రిజిస్టర్‌గా కొనసాగుతున్నారు. ఆ పోస్టులోకి రావడానికి కూడా పలువురు సబ్ రిజిస్టర్లు వెనకడుగు వేస్తున్నట్లు తెలిసింది. గతంలో అక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్టర్లకు పలు రకాలుగా ఒత్తిళ్ల రావడంతోనే అందుకు భయపడి రావడంలేదని ఆ శాఖలో తీవ్ర చర్చ కొనసాగుతుంది. రెగ్యులర్ సబ్ రిజిస్టర్ వచ్చేంతవరకు ప్రస్తుతం పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఇన్‌ఛార్జ సబ్ రిజిస్టర్‌గా కొనసాగనున్నారు. అయితే ఆయన మీద కూడా పలు ఒత్తిళ్లు వస్తుండడంతో చేసేది లేక అలాగే భరిస్తున్నారని అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఇలా పలు ఒత్తిళ్లతో ఇబ్బందులకు గురవుతున్న సబ్ రిజిస్టర్లు, సీనియర్ అసిస్టెంట్లకు అండగా ఉండాల్సిన ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీకి

# రూ.2,745.05 కోట్లు విడుదల

- పెన్షన్ లబ్ధిదారులు 63,50,765మంది
- కొత్తగా 10,578మందికి స్పౌజ్ పెన్షన్లు
- స్పౌజ్ పెన్షన్‌ల కోసం అదనంగా రూ.4.23 కోట్లు విడుదల
- రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడి



**విజయవాడ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ ఒకటవ తేదీన 63,50,765 మంది లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు రూ. 2,745.05 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసిందని రాష్ట్ర సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 10,578 మంది స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు అక్టోబర్ 1న పెన్షన్ పంపిణీ చేయడానికి రూ.4.23 కోట్లు కూడా విడుదల చేశామని మంత్రి చెప్పారు. బుధవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా విజయనగరం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజపతినగరం నియోజకవర్గంలో పేదల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పాల్గొనడం ఆనందించదగ్గ విషయమన్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైన తర్వాత పెన్షన్ల ద్వారా 45 వేల కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించామని మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం రూ.32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇందులో ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2025 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీకి రూ.19,111.85 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ కోసం ఏడాదిలో రూ.10,000 కోట్లకు మించి కేటాయించడం లేదని తెలియజేశారు.

పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందించడం తోపాటు వారి జియోకోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నా మని మంత్రి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు వంటి నిరుపేద, నిస్సహాయ వర్గాల కష్టాలను తొలగించడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఒక ముఖ్యమైన సంక్షేమ పథకంగా అమలు చేస్తోందని అన్నారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు.

## తిరువూరు మున్సిపల్ కౌన్సిల్

# సమావేశం రసాభాస

**విజయవాడ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో గందరగోళం నెలకొంది. అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వివాదంతో తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం దద్దరిల్లింది. వైసీపీ సభ్యులు ఛైర్ పర్సన్ పోడియాన్ని చుట్టిముట్టి సభను అడ్డుకున్నారు. అజెండాలో పొందుపర్చిన అంశాలపై చర్చ జరగకుండా వైసీపీ సభ్యులు వ్యక్తిగత అంశాలను సభలో లేవనెత్తారు. ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు వరసగా మూడు కౌన్సిల్ సమావేశాలకు డుమ్మా కొట్టారు. దీంతో ఛైర్ పర్సన్ వారిపై అనర్హత వేటు వేశారు. ఈ క్రమంలో మానవతా దృక్పథంతో తమ ఇద్దరు కౌన్సిలర్ల సభ్యత్వాన్ని పునరుద్ధరించాలంటూ వైసీపీ సభ్యులు చేసిన విజ్ఞప్తిని ఛైర్ పర్సన్ తిరస్కరించారు. వైసీపీ సభ్యుల సభ్యత్వాన్ని ఆమోదించటం లేదని ఛైర్ పర్సన్ చెప్పటంతో సమావేశంలో ఓటింగ్‌కు వైసీపీ సభ్యులు పట్టుబట్టారు. ఓటింగ్‌లో 10 మంది టీడీపీ సభ్యులు వారి సభ్యత్వం పునరుద్ధరణకు వ్యతిరేకంగా ఓటు వేయగా 9 మంది వైసీపీ సభ్యులు అనుకూలంగా ఓటు వేయటంతో మరోసారి వైసీపీ సభ్యులు.. ఛైర్ పర్సన్ పోడియాన్ని చుట్టుముట్టి సభను అడ్డుకున్నారు. ఇద్దరు వైసీపీ సభ్యుల అనర్హత వేటుపై ఓటింగ్‌ను మినిట్స్‌లో రికార్డు చేసి సభ్యులు సంతకాలతో మున్సిపల్ ఉన్నతాధికారుల అనుమతి కోసం డీఎంఏకు అధికారులు నివేదించారు. రానున్న సమావేశాలకు ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లు తమ పదవి కోల్పోయే అవకాశం ఉంది.

## విజయవాడ ఉత్సవం...

# ఆద్యంతం ఆహ్లాదం

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. రంగుల హరివిలాసంగా సాగిన ఈ వేడుకలు సందర్శకులను అలరించాయి. శాస్త్రీయ నృత్యాలు, సంగీత కచేరీలు, జానపద కళలు, నాటిక ప్రదర్శనలు వరుసగా సాగి ప్రేక్షకులను కట్టిపడేశాయి. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ప్రత్యేక నాటికలు ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో మారుమోగాయి. వేదికపై నృత్యాలు, సంగీతం, నాటకాలతో సందడి నెలకొంది. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో గొల్లపూడి జక్కంపూడి రోడ్డులో ఏర్పాటు చేసిన విజయవాడ ఎగ్జిబిషన్ సాయంత్రం సంగీత వాతావరణంతో సందడిగా మారింది. ప్రసిద్ధ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ రామ్ మిరియాల తన బృందంతో కలిసి ఇచ్చిన లైవ్ మ్యూజిక్ కచేరీ ప్రేక్షకులను అలరించింది. హిట్ సాంగ్స్‌తో పాటు ఉత్సాహభరితమైన బీట్స్‌తో ప్రేక్షకులను అలరించిన రామ్ మిరియాల గాత్రం ఎగ్జిబిషన్ వేదికను కాసేపు సంగీతమయం చేసింది. వేలాది మంది సందర్శకులు ఈ కచేరీని ఆస్వాదిస్తూ కరతాళధ్వనులతో ప్రోత్సహించారు. కుటుంబ సభ్యులతో తరలివచ్చిన సందర్శకులు ఆదివారం ఎగ్జిబిషన్ వేదికను పండుగ వాతావరణంగా మార్చారు. గొల్లపూడి ఎగ్జిబిషన్‌లో ఆదివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంపి కేశినేని శివనాథ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, సుంకర అనిల్, తదితరులు ఆసక్తిగా తిలకించారు.

## వడ్డీ వ్యాపారుల నుండి

# రైతులకు విముక్తి

### మనీ లెండింగ్ యాక్ట్ తెచ్చిన సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో వడ్డీ వ్యాపారుల వేధింపుల నుంచి రైతులను రక్షించేందుకు రాష్ట్ర సర్కార్ మనీ లెండింగ్యాక్ట్ తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఈ యాక్టు 1349ను కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. పంట పెట్టుబడుల కోసం తప్పని సరి పరిస్థితుల్లో అన్నదాతతలు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకుంటారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. వడ్డీ వ్యాపారులు వేస్తున్న అధిక వడ్డీభారంతో రైతుల అప్పులు పెరిగిపోతున్నాయని, దీంతో అసలు, వడ్డీ కలిపి చెల్లించలేక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని గతంలో రాష్ట్ర రైతు కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. దీంతో వాటిని తీర్చలేని అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతులు గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు తెలిపింది. రైతు కమిషన్ నివేదికలోని పలు అంశాలను పరిగణనలోనికి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం మనీలెండింగ్ యాక్ట్ అమలు కఠినంగా చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చింది.

# డైనమిక్ ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌తో నీటి వనరుల సంపూర్ణ వినియోగం



- వరద నీటిని ఒడిసి పట్టుకోవాలి
- ప్రతి రిజర్వాయర్, చెరువు నింపాలి
- కృష్ణా, గోదావరి నదుల వరద ఉధృతి
- ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి
- ప్రకాశం బ్యారేజ్‌కు 7 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే చాన్స్
- రిజర్వాయర్లులో నీటి నిల్వలపై అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** డైనమిక్ ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌తో నీటి వనరుల సంపూర్ణ వినియోగం జరగాలని సిఎం చంద్రబాబు సూచించారు, వరద నీటిని ఒడిసి పట్టుకుని తాగు, సాగునీటి అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద ప్రవాహాలను రియల్ టైంలో అంచనా వేస్తూ... అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నదీ ప్రవాహాలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రెయిన్ గేజెస్ ద్వారా కురిన వర్షాన్ని లెక్కించి ఫ్లడ్ మేనేజ్‌మెంట్ జరపాలన్నారు. వర్షపాతం, ఎగువ రాష్ట్రాల నుంచి వచ్చే నీటి ప్రవాహాల సమాచారాన్ని విశ్లేషించి సమన్వయంతో అన్ని రిజర్వాయర్లను పూర్తిగా నింపాలని సిఎం సూచించారు. అదే విధంగా సాధ్యమైనన్ని ఎక్కువ చెరువులను నీటితో నింపాలని సూచించారు. కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రస్తుతం 6.57 లక్షల క్యూసెక్కుల వరద ఉందని అధికారులు తెలిపారు. వచ్చిన నీటిని వచ్చినట్లు సముద్రంలోకి పంపుతున్నట్లు వివరించారు. రేపు 7 లక్షల క్యూసెక్కులకు పైగా వరద రావొచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. శ్రీశైలం నుంచి వస్తున్న వరదతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద వస్తుందని తెలిపారు. అలాగే అటు గోదావరిలో ధవళేశ్వరం వద్ద ప్రస్తుతం 10.12 లక్షల క్యూసెక్కుల వరద ఉందని, ఈ వరద ప్రవాహం పెరిగి 11.50 లక్షల క్యూసెక్కుల వరకు రావచ్చని అధికారులు తెలిపారు. కృష్ణా, గోదావరి నదులకు వస్తున్న భారీ వరద కారణంగా వేల టిఎంసిల నీరు సముద్రంలో కలుస్తోంది. రాష్ట్రంలో అన్ని రిజర్వాయర్లలో కలిపి ప్రస్తుతం 94 శాతం నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. పైనుంచి ఇంకా వరద వస్తున్న కారణంగా నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. కృష్ణానది నుంచి సముద్రంలో ఇప్పటి వరకు 1089 టిఎంసిలు వెళ్లాయని అధికారులు వివరించారు. గోదావరి నుంచి 3251 టిఎంసిలు సముద్రంలోకి వెళ్లాయని అధికారులు అన్నారు. సమర్థ నీటి నిర్వహణ, కాలువల్లో ప్రవాహాలు, చెరువులు నింపే కార్యక్రమం వల్ల భూ గర్భ జలాలు పెరిగినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది భూగర్భ నీటి మట్టం పెరిగినట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరి భూగర్భ నీటి మట్టం 8.43 మీటర్లు ఉందని తెలిపారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది 1.25 మీటర్ల భూగర్భ జలాలు పెరిగినట్లు తెలిపారు. ముఖ్యంగా రాయలసీమలో గత ఏడాది కంటే 2.07 మీటర్లు భూగర్భ జలాలు పైకి వచ్చినట్లు అధికారులు వివరించారు. కృష్ణా, గోదావరి నదుల వరద ప్రవాహం గమనించినప్పుడు నిలకడగా కృష్ణా వరద ఉందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికి ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 6,86,074 క్యూసెక్కులు ఉందని సీఎంకు వివరించారు. దీంతో రెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నట్లు తెలిపారు.

గోదావరి వరదను భద్రాచలం వద్ద ప్రస్తుతం 44.4 అడుగుల నీటిమట్టం ఉందని తెలిపారు. ధవళేశ్వరం వద్ద ఇన్ ఔట్ ఫ్లో 9,80,447 లక్షల క్యూసెక్కులు ఉంద్నారు. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ జరిగినట్లు తెలిపారు. సహాయక చర్యలకు 2 ఎన్‌డిఆర్ఎఫ్, 3 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉంచామన్నారు. ఈ క్రమంలో కృష్ణా, గోదావరి నదిపరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇంకా వరదలు, వర్షాలు ఉన్న కారణంగా... నీటి సమర్థ వినియోగానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. చెరువులు నింపడంతో పాటు భూగర్భ జలాల పెంపునకు అవసరమైన అన్ని ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. మరోవైపు వరదల కారణంగా ముంపు ఉండే ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు సమాచారంతో అప్రమత్తం చేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఆన్‌లైన్ విధానంలో జరిగిన ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ఆర్టీజీఎస్ అధికారులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్‌లో మైక్రో బ్రూవరీ

- మంత్రివర్గ ఉపసంఘం భేటీలో చర్చ
- డిజిటల్ పేమెంట్లకు ప్రోత్సాహం
- ప్రీమియం స్టోర్స్ ఏర్పాటుపై సమాలోచన




**విజయవాడ, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** విభిన్న ఎక్సైజ్ అంశాలపై సోమవారం మంగళగిరి ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఖనిజ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షత వహించారు. ఆహార, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్‌పీ, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సమావేశంలో బార్ ఏఆర్ఈటీ సమస్యపై చర్చ జరిగింది. మైక్రో బ్రూవరీ విధానం, డిజిటల్ పేమెంట్ల ప్రోత్సాహం, ప్రీమియం స్టోర్స్ ఏర్పాటు అంశాలు కూడా పరిశీలించారు. ప్రభుత్వం ఎక్సైజ్ రంగంలో పారదర్శకత, ఆధునికత, బాధ్యతాయుత వినియోగం కోసం ముందడుగు వేస్తోందని ఈ చర్చలు సూచించాయి. నియంత్రణతో పాటు వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త విధానాలు రూపొందించాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (ఎక్సైజ్, మైన్స్, సాధారణ పరిపాలన శాఖ -పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు. అధికారులు సంబంధిత నివేదికలు సమర్పించి, అమలు విధానాలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో వివరించారు.

# 12న విజయవాడలో ఒబిసిల సదస్సు

### చట్టసభల్లో రిజర్వేషన్‌లు సాధిస్తాం: ఎంపి ఆర్.కృష్ణయ్య ధీమా



**హైదరాబాద్(సైఫాబాద్), సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం రిజర్వే షన్‌లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్టోబరు 12న విజయవాడలో ఒబిసిల జాతీయస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని రా జ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలి పారు. ఈ మేరకు సోమ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దక్షిణ భారత బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదస్సుకు సంబం ధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళకు చెందిన వేలాది మంది ఒబిసిలు పాల్గొంటారని చెప్పారు. ముఖ్య అతిధులుగా నలుగురు కేంద్ర మంత్రులు, మేధావులు, ప్రొఫెసర్లు, 20 మంది వివిధ పార్టీలకు చెందిన ఎంపిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సు తరువాత హైదరాబాద్, బెంగళూరు, తమిళనాడు, ఢిల్లీలోనూ ఒబిసిల జాతీయ సదస్సులు నిర్వహించి ఒబిసిల సత్తా తెలియజేస్తామన్నారు. కుల గణన తరువాత అన్ని రంగాల్లో ముఖ్యంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్యా, ఉద్యోగరంగాల్లో జనాభా ప్రాతిపదిక వాటా లభిస్తుందని, అన్ని కోణా ల్లో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మార్పు వస్తుందన్నారు.



# లింగాలలో ఉచిత వైద్య శిబిరం

**మండవల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని లింగాల గ్రామం సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసర్పంచ్ బోయిడి ధానలక్ష్మి శ్రీ సురేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సేవ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కూటమి నేత చాపరాల దుర్గాప్రసాద్ రక్తదాన శిబిరం ప్రారంభించారు. అనంతరం యువకులు 20 మంది రక్తదానం చేసారు. గ్రామంలోని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ వైద్య ఆరోగ్య శాఖల ద్వారా రెండు వారాల పాటు సేవ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి డాక్టర్ ఎన్ పవిత్ర, జిల్లా వైస్ ప్రెసిడెంట్ సమయం ఏసుబాబు, కాశగాని కొండ, కాశగాని వెంకటేశ్వరావు, అనిశెట్టి రామకృష్ణ, బి.వెంకటశాస్త్రులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా పోలీసులపై

# హైకోర్టు మండిపాటు

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** సున్నిత అంశాలపై వచ్చిన ఫిర్యాదులపై నమోదైన కేసులపై శ్రద్ధపెట్టరా?, కనీస విచారణపైనా చేయరా! అంటూ పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులపై ఏపీ హైకోర్టు మండిపడింది. పెళ్లి జరిగాక అత్తింట భర్త, అత్తమామల వేధింపులను భరించలేక కూతురు పుట్టింటికి చేరింది. కొద్ది రోజుల తర్వాత మళ్లీ అత్తింటికి వెళ్లిన తర్వాత కనబడకుండా పోయింది. తమ అల్లుడు, అతని తల్లిదండ్రులే కారణమంటూ ఫిర్యాదు చేస్తే పోలీసులు 13 ఏళ్లుగా కేసు కట్టకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ వద్ద గోడు చెప్పుకున్నారు. సాక్షాత్తు ఎస్పికి ఫిర్యాదు చేశారు. న్యాయ సేవాధికార సంస్థ తలుపు తట్టారు. ఆ తర్వాత మానవ హక్కుల కమిషన్‌కు వెళ్లారు. ఫలితం లేకపోవడంతో అలిసిపోయిన తండ్రి హైకోర్టు మెట్లు ఎక్కారు. 2017 నుంచి హైకోర్టులో చేస్తున్న పోరాటంలో ఆ తర్వాత ఏడాది ఎస్పి కౌంటర్ వేశారు. పిటిషన్ తాజాగా విచారణకు రావడంతో పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహించింది. ఈ కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించడం సబబుగా ఉంటుందని, ఇందుకు తగిన ప్రాథమిక ఆధారాలు కూడా ఉన్నాయని జస్టిస్ బి దేవానంద్ అభిప్రాయపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా, జీలుగుమిల్లి మండలం, కామయ్యపాలెం గ్రామానికి చెందిన చిన్న రైతు బండారు ప్రకాశరావు తన కూతురు మంగాదేవిని మోహన బ్రహ్మాజీకి ఇచ్చి కొన్నేళ్ల క్రితం పెళ్లి చేశారు. కట్నకానుకల కోసం భర్త, అత్తమామలు వేధిస్తున్నారని చెప్పి మంగాదేవి 2012లో పుట్టింటికి వచ్చేసింది. తల్లిదండ్రులు కానుకలను కూడా సర్దుబాటు చేసి అత్తింటికి పంపారు. 2012 అక్టోబరు 18న అల్లుడు బ్రహ్మాజీ ఫోన్ చేసి తన భార్య ఎక్కడికో వెళ్లిపోయిందని, కనబడటం లేదని చెప్పాడు. దీనిపై ప్రకాశరావు ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసుగా రిజిస్టర్ చేశారు. అల్లుడు, వారి తల్లిదండ్రులపై అనుమానంతో చేసిన ఫిర్యాదులో 13 ఏళ్లుగా ఎలాంటి పురోగతి లేకపోవడంపై హైకోర్టు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిని వివరించాలని ఎస్పిని ఆదేశించింది. విచారణను అక్టోబరు 19కి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## సజ్జల శ్రీధర్‌రెడ్డి, వెంకటేష్ నాయుడు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

# బెయిల్ పిటిషన్‌లపై తీర్పు రిజర్వు

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** లిక్కర్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టులో నిందితులు సజ్జల శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై వాదనలు ముగిసాయి. అనంతరం ఈ బెయిల్ మంజూరు అంశంలో తీర్పు రిజర్వు చేసినట్లు ఏసీబీ కోర్టు ప్రకటించింది. సజ్జల శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏపీలో భారీ స్కామ్‌గా ప్రచారంలో ఉన్న మద్యం కుంభకోణంలో కీలక నిందితులుగా ఉన్నారు. వీరు తమకు బెయిల్ ఇవ్వాలను కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌లను కోర్టు కొట్టివేసింది. ఈ క్రమంలో మరోసారి బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు రిజర్వు చేసింది.

# విధి నిర్వహణలో ఎస్ఐ మృతి

**విజయవాడ, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** విధి నిర్వహణలో విజయనగరం జిల్లా పూసపాటిరేగా పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావు గుండెపోటుతో మృతి చెందారు. దసరా ఉత్సవాల సందర్భంగా ఇంద్రకీలాద్రి ప్రత్యేక విధులకు హాజరైన ఎస్ఐ శ్రీనివాసరావు గుండెపోటుతో బాత్రూంలో పడి మృతి చెందారు. అది గమనించి సహచర పోలీసులు ఆయనను హుటాహుటిన ఆస్పత్రికి తరలించినప్పటికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం, ఎస్ఐ శ్రీనివాసరావు మృతదేహాన్ని విజయనగరంకు పంపడానికి పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14